ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శనివారం, ఆగష్టు 2, 2025 | సంపుటి - 21 | సంచిక 318 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


యూనివర్సిటీలోని వసతి గృహంలో

## ఫుడ్ పాయిజన్

- ఆసుపత్రిలో చేరిన 150 విద్యార్థులు
- పలువురి పరిస్థితి ఆందోళనకరం



2



## ఏపీ మెగా డీఎస్సీ ఫైనల్ కీ విడుదల

**అమరావతి (నినాదం):** ఏపీ మెగా డీఎస్సీ ఫైనల్ కీ విడుదలైంది. ఈ మేరకు డీఎస్సీ కన్వీనర్ ఎం.వి. కృష్ణారెడ్డి వెల్లడించారు. అధికారిక వెబ్‌సైట్‌లో కీని అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు 2లో..

తెలుగువారు బాధపడేలా

## మాట్లాడకండి

మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



2

**నెల్లూరు, (నినాదం):** మిగులు జలాల్లో ఆంధ్రప్రదేశ్ కు హక్కు ఉందని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహ న్‌రెడ్డి ఉద్ఘాటించారు. తెలంగాణ మాజీ మంత్రి హరీష్‌రావు ఏపీని ఎందుకంత ద్వేషిస్తున్నారని ప్రశ్నించారు సోమిరెడ్డి. కలిసి పెరిగాం, ఎందుకు పాకిస్థాన్



తప్పు చేస్తే ఖండించకుండా...

# వెనకేసుకొస్తారా

### మహిళా ఎమ్మెల్యేను అవమానించిన వ్యక్తికి పరామర్శలా

**జగన్ అండ్ కో రాష్ట్రానికి అవసరమా - జమ్మలమడుగు పర్యటనలో బాబు**

**చేనేత మరమగ్గాలకు ఉచిత విద్యుత్ - ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు ఆమోదం**

**హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు**

- రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టాం
- త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు
- 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పూర్తి
- దేశంలో అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్నది మన రాష్ట్రమే
- గూడెం చెరువులో పెన్షన్లు అందచేసిన సిఎం



**కడప, (నినాదం):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.కడప జిల్లా జమ్మలమడుగులో సీఎం చంద్రబాబు శుక్రవారం పర్యటించారు. గూడెంచెరువులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాటలని జగన్ సమర్థిస్తున్నారా? ▸▸వివరాలు 2లో

జగన్‌ను ఆపటం

## మీ తరం కాదు

**హోంమంత్రి శాంతిభద్రతలు చూసుకోవాలి**

**విమర్శలుచేస్తూ కూర్చుంటే ఎలా**

**మాజీమంత్రి, వైకాపా నేత అంబటి విమర్శలు**

**అమరావతి (నినాదం):** ఇచ్చిన హామీల ప్రక్రియ సంగతి మర్చిపోయి జగన్ కట్టడి కోసం పనిచేస్తున్నారని, 164 సీట్లు తెచ్చుకుని మంచి పాలన చేయాల్సిన మీరు జగన్ నామ జపం చేస్తున్నారని వైసీపీనేత, మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శించారు.. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. .. చిట్టి నాయుడు దెబ్బకు చంద్రబాబు బుర్ర కూడా పోయిందన్నారు.. జగన్‌ను ఆపటం మీ తరం కాదు.. జగన్ వస్తే విపరీతంగా జనం వస్తున్నారని మీరే ప్రచారం చేస్తున్నారు.. లా అండ్ ఆర్డర్ చూసుకోవాల్సిన హోం మంత్రి ఆ పని చేయటం లేదు.. హోం మంత్రి జగన్ విషయాలు మాట్లాడటం, తిట్టే కార్యక్రమాలు మాత్రమే చేస్తుందని రాంబాబు ఫైర్ అయ్యారు.. తల్లి, చెల్లి వాటాల గురించి చెప్తుంది..



2

## సైబర్ మోసం

ఇండియన్స్ నుంచి 22 వేల కోట్లు దోచేసిన నేరగాళ్లు

సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు మరింత తెలివి మీరి పోతున్నారు. కొత్త కొత్త టెక్నాలజీలతో నేరాలకు పాల్పడుతున్నారు. ఇలా దేశంలో సైబర్ నేరాలు పెరగడానికి ఒకే ఒక్క కారణం.. జనం పెద్ద ఎత్తున డిజిటల్ పేమెంట్స్ వైపు మొగ్గుచూపటమే. ▸▸వివరాలు 2లో



రాహుల్‌ది భారత్

## వ్యతిరేక భాష

**ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు**

**రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**



2


**న్యూఢిల్లీ, (నినాదం):** రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ ఆర్థిక స్థితిని 'డెడ్ ఎకానమీ'గా

బీహార్‌లో ముసాయిదా

## ఓటర్ల జాబితా

**వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఇసి**

**సబంధిత అధికారల వద్ద అభ్యంతరాల పరిశీలన**




2

ఉపరాష్ట్రపతి ఎన్నికకు

## షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ

సెప్టెంబర్ 9న ఎన్నిక... అదేరోజు ఫలితం ప్రకటన

**న్యూఢిల్లీ, (నినాదం):** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడిరచింది.జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ పక్రియ అనివార్యమైంది. పార్లమెంటు– వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది.



2

జగన్ అండ్ కో విచ్చలవిడిగా

## దోపిడీ, లూటీ చేశారు

- బెయిల్ తిరస్కరించిన తర్వాతే మిథున్ రెడ్డి అరెస్ట్ : మంత్రి నిమ్మల రామానాయుడు
- కాల్ మనీ విషయంలో ఎవర్నీ ఉపేక్షించేది లేదు : మంత్రి సత్యకుమార్ ఎద్దేవా

**అమరావతి (నినాదం):** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. కూటమి నేతలు ఎవరూ, కక్షగట్టి ఎవరినీ అరెస్టులు చేయించడం లేదని, దీనికి వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డే ఉదాహరణ అని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే అర్ధరాత్రి వెళ్లి ఎవ్వరినీ అరెస్ట్ చేయలేదని స్పష్టం చేశారు. సిట్ ఏడాది పాటు ఇన్వెస్టిగేషన్ చేసి, పూర్తి ఆధారాలతోనే అరెస్టులు చేస్తుందని చెప్పుకొచ్చారు. మిథున్ రెడ్డి అరెస్ట్ అనగానే వెంటనే వచ్చి లొంగిపోలేదని గుర్తుచేశారు. శుక్రవారం అమరావతిలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఆధారాలు పక్కాగా ఉండటంతో కోర్టులను ఆశ్రయించినా, న్యాయ స్థానాలు కూడా బెయిల్ తిరస్కరించిన తర్వాతే మిథున్ రెడ్డి అరెస్ట్ అయ్యారని మంత్రి నిమ్మల రామానాయుడు క్లారిటీ ఇచ్చారు. ప్రైవేట్ చేతుల్లో ఉన్న లిక్కర్ వ్యాపారాన్ని జగన్ తన చేతుల్లోకి తీసుకున్నారని మండిపడ్డారు. మద్యం తయారీ దగ్గర నుంచి అమ్మకం దాకా అంతా జగనే పర్యవేక్షించారని ఆరోపించారు. ▸▸వివరాలు 2లో





పోలీసు కానిస్టేబుళ్ల తుది

## ఫలితాలు విడుదల



**అమరావతి (నినాదం):** ఏపీలో 6,100 పోలీసు కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించి తుది ఫలితాలు శుక్ర వారం విడుదలయ్యాయి. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో హోంమంత్రి అనిత వీటిని విడుదల చేశారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ ఆర్.కె.మీనా పలు వురు ఉన్నతాధికారులు కార్యక్ర మంలో పాల్గొన్నారు. గండి నానా జి 168 మార్కులతో ప్రథమ స్థానం లో, జి.రమ్య మాధురి (159) రెండో స్థానంలో, మెరుగు అచ్యుతారావు(144.5) మూడో స్థానంలో నిలిచారు.

రిజిస్ట్రేషన్ సేవలు

## మరింత పారదర్శకం

**ఆటో మ్యుటేషన్ పక్రియకు శ్రీకారం - ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**



**విజయవాడ. (నినాదం):** ఆటో మ్యుటేషన్ పక్రియకు శ్రీకారంచుట్టడం ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకమయ్యాయని.. ఇదో విప్లవాత్మకమైన మార్పు అని, కొత్త విధానంలో ఒకేరోజు ఒకే చోట చాలా తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్‌తో పాటే తక్షణ మ్యుటేషన్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. రాష్ట్రంలోని 17 మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలో శుక్రవారం ఆటో మ్యుటేషన్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో కలిసి నగరంలోని గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ అవుతున్న పక్రియను పరిశీలించారు. నగరంలోని చిట్టినగర్‌కు చెందిన నంబూరు సామ్రాజ్య లక్ష్మి కొనుగోలు చేసిన రెసిడెన్షియల్ ఆస్తి రిజిస్ట్రేషన్, ఆటో మ్యుటేషన్ పక్రియను స్టెప్ 1 మొదలు స్టెప్ 7 వరకు చివరగా మ్యుటేషన్ సర్టిఫికేట్ జనరేట్ అయినంత వరకు పక్రియను పరిశీలించారు. ఇదంతా అరగంటలోనే పూర్తికావడంతో ఇరు పార్టీలు ప్రభుత్వ సేవల్లో వేగంపై ఆనందం వ్యక్తం చేశాయి. కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్రలు లబ్ధిదారుకు మ్యుటేషన్ సర్టిఫికేట్ అందజేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ఆస్తి రిజిస్ట్రేషన్ తర్వాత మునిసిపల్ రికార్డుల్లో యజమాని పేరు మారాలంటే రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత డాక్యుమెంట్లతో మునిసిపల్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవడం, అక్కడ ఆ పక్రియ పూర్తికి కూడా కొంత సమయం పట్టడం జరుగుతుండేదని.. ఇప్పుడు ప్రభుత్వం తెచ్చిన ▸▸వివరాలు 2లో

## నేను ఏ తప్పు చేయలేదు

**పోలీసుల విచారణలో నమ్రత**

**సృష్టి కేసులో డాక్టర్ నమ్రత కస్టడీ విచారణ**

**హైదరాబాద్, (నినాదం):** తెలుగు రాష్ట్రాల్లోసంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శుక్రవారం డాక్టర్ నమ్రతను పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ▸▸వివరాలు 2లో




## గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం



**సిఎం శర్మతో టిటిడి ఛైర్మన్ భేటీ**

**తిరుమల, (నినాదం):** అస్సాం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానంచర్యలు చేపట్టింది. ఈ మేరకు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మతో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు శుక్రవారం భేటీ అయ్యారు. ▸▸వివరాలు 2లో

## యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం



**మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం**

**800 మెగవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం**

వివరాలు 2లో..

**నల్లగొండ, (నినాదం):** నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అంకితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా



సిఎంకు కాళేశ్వరం కమిషన్

## నివేదిక అందచేత

**హైదరాబాద్, (నినాదం):** కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధికారులు అందచేశారు. నీటిపారుదల శాఖ సెక్రెటరీ ప్రశాంత్ పాటిల్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు కమిషన్ నివేదికను ▸▸వివరాలు 2లో

### బీహార్‌లో ముసాయిదా

# ఓటర్ల జాబితా

**న్యూఢిల్లీ, (నినాదం):** బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలై ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు– 'క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడిరచారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పించారు. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులుగా భావించినవారి పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయొచ్చని అధికారులు స్పష్టంచేశారు. ముసాయిదా జాబితాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.. గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు రాష్ట్రంలో 7.93 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా.. కీలక విషయాలు బయటపడిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజక వర్గాలకు మారినట్లు– ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండుచోట్ల ఓటు– నమోదు చేసుకున్నట్లు– అధికారుల పరిశీలనలో తేలింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండిరగ్‌లో ఉంది.

## రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకం

ఆటో మ్యుటేషన్ వల్ల ఆస్తి రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ కూడా పూర్తవుతుందని.. మునిసిపల్ డేటా బేస్‌లో ఆటోమేటిక్‌గా యజమాని పేరు మారిపోతుందని వివరించారు. ఆటో మ్యుటేషన్ వల్ల ప్రజలకు సమయం, డబ్బు ఆదా అవుతుందని, రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే మ్యుటేషన్ జరిగిపోతుందన్నారు. డాక్యుమెంటేషన్ వర్క్ తగ్గడమే కాకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలందుతాయన్నారు. రిజిస్ట్రేషన్, మునిసిపల్ డిపార్టుమెంట్ల డేటాబేస్ అనుసంధానంతో సరళీకృత సేవలు లభిస్తాయన్నారు. సేవలపై ప్రజలకు విశ్వాసాన్ని, సంతృప్తి స్థాయిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఆటోమ్యుటేషన్ మంచి ఉదాహరణ అని.. ఈ విధానాన్ని అందుబాటు–లో ఉంచిన గౌరవ ముఖ్యమంత్రికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు– కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఆటో మ్యుటేషన్ అనేది పట్టణ డిజిటల్ పాలనలో కీలక మైలురాయి అని.. మ్యుటేషన్ కోసం మునిసిపల్ కార్యాలయానికిగానీ వార్డు సచివాలయానికిగానీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే రిజిస్ట్రార్ కార్యాలయంలోనే మ్యుటేషన్ పూర్తవుతుందని మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. దీనివల్ల రిజిస్ట్రార్ కార్యాలయంలోనే మునిసిపల్ డేటా బేస్‌లో పేరు నమోద వుతుందని పేర్కొన్నారు. విజయవాడ అర్బన్ పరిధిలోని నాలుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ ఈ పక్రియ ప్రారంభమైందని తెలిపారు. 64 డివిజన్ల ప్రజలు అవగాహన పెంచుకొని, సద్వినియోగం చేసుకోవాలని ధ్యానచంద్ర కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిప్యూటీ– ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎ.రవీంద్రనాథ్, జిల్లా రిజిస్ట్రార్ పీవీవీ దుర్గాప్రసాద్, సబ్ రిజిస్ట్రార్లు ఎండీ ఆరిఫ్, కె.వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తెలుగువారు బాధపడేలా మాట్లాడకండి

**నెల్లూరు, (నినాదం):** మిగులు జలాల్లో ఆంధ్రప్రదేశ్ కు హక్కు ఉందని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. తెలంగాణ మాజీ మంత్రి హరీశ్‌రావు ఏపీని ఎందుకంత ద్వేషిస్తున్నారని ప్రశ్నించారు సోమిరెడ్డి. కలిసి పెరిగాం, ఎందుకు పాకిస్థాన్ ఉగ్రవాదుల్ని చూసినట్లుగా ఏపీని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. తమ అన్న దమ్ములు, అక్కచెల్లెళ్లు మీరని చెప్పుకొచ్చారు. మంత్రి నారా లోకేశ్ తప్పేం మాట్లాడారని... ఎందుకు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ప్రశ్నించారు. పహల్గాం ఉగ్రవాదుల్లా తమను ఎందుకు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం కట్టుకుంటే తాము ఏమైనా మాట్లాడామా? అని నిలదీశారు. తెలంగాణలో నీరు ఆపితే.. కింద బాధపడేది ఏపీ ప్రజలని చెప్పుకొచ్చారు. శుక్రవారం నెల్లూరులో మీడియాతో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో ఎన్నో ప్రాజెక్టులు కట్టారని, తామేమైనా అభ్యంతరం చెప్పామా? అని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ బాగుంటే తాము ఆనందిస్తామని వ్యాఖ్యానించారు. సముద్రతీరం, ఓడరేవులు తెలంగాణకు లేవని తెలిపారు. ఏపీలో పరిశ్రమలు వస్తే మీరు సంతోషించాలని కోరారు. ఇప్పటికీ తాము హైదరాబాద్‌లో రెండు, మూడు రోజులు అద్దె ఇళ్లల్లో ఉండివచ్చినా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మనమంతా మిత్రులుగా కలిసి పెరిగామని.. ఒకే కేబినెట్‌లో పనిచేశామని గుర్తుచేశారు. కృష్ణానదిలో జలాల పరిస్థితి చూశామని.. కరవు వచ్చినా, వరద వచ్చినా తీవ్రంగా నష్టపోయేది తామేనని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరానికి మూడువేల టీఎంసీల నీరు వృథాగా పోతోందని.. 200 టీఎంసీల ప్రాజెక్ట్ కట్టుకుంటామని, మిగులు జలాలు వాడుకుంటామని అడిగితే వద్దంటే ఎలా? అని ప్రశ్నల వర్షం కురిపించారు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.

### జగన్ అండ్ కో విచ్చలవిడిగా

## దోపిడీ, లూటీ చేశారు

చిరు వ్యాపారుల దగ్గర కూడా ఆన్‌లైన్ సేవలు ఉంటాయని... కానీ వేల కోట్ల వ్యాపారం చేసే లిక్కర్ షాపుల్లో మాత్రం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు మంత్రి నిమ్మల రామానాయుడు. మద్యం కుంభకోణంలో దారులు వేరైనా.. వేరు ఒక్కటేనని మంత్రి సత్యకుమార్ విమర్శించారు. ఎక్కడ తీగ పట్టుకున్నా.. అసలైన వేరు వద్దకే వస్తోందని ఆరోపించారు. శుక్రవారంసత్యసాయి జిల్లాలో మంత్రి సత్యకుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నిన్న సిట్ అధికారులు రూ. 11కోట్లు పట్టుకున్నారని.. ఇది రూ.3500కోట్ల లిక్కర్ స్కామ్ అని ఆరోపించారు. నాసిరకం మద్యం తాగి చనిపోయిన వారి ఆత్మలు గోషిస్తున్నాయని చెప్పుకొచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లాలో వేలాదిమంది మంచాన పడి నిర్జీవంగా ఉన్నారని తెలిపారు మంత్రి సత్యకుమార్. నేరస్థులను, కుంభకోణాలు చేసిన నిందితులని పరామర్శించేందుకు జగన్ వస్తున్నారని మంత్రి సత్యకుమార్ ఎద్దేవా చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిస్తే అరెస్టు చేయకూడదనేలా జగన్ వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో చంద్రబాబు, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రను ఎలా అరెస్ట్ చేశారని ప్రశ్నించారు. జగన్ కూడా అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లారని గుర్తుచేశారు. కాల్ మనీ విషయంలో ఎవర్నీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ నాయకుడు ఉన్నా వదలమని వార్నింగ్ ఇచ్చారు. పోలీసుల పాత్ర ఉంటే ఉద్యోగాల నుంచి టెర్మినేట్ చేస్తామని స్పష్టం చేశారు. కాల్ మనీ బాధితులు ఎవరైనా సరే ధైర్యంగా ముందుకు రావాలని మంత్రి సత్యకుమార్ సూచించారు.

# తప్పు చేస్తే ఖండిరచకుండా... వెనకేసుకొస్తారా

అని ప్రశ్నించారు. ప్రసన్నని జగన్ పరామర్శించడం ఏంటనీ ధ్వజమెత్తారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండిరచాలని హితవు పలికారు. నల్లపురెడ్డిని మందలించాల్సింది పోయి.. జగన్ ప్రోత్సహిస్తు న్నారని దుయ్యబట్టారు. మహిళలపై ఇంకా విరుచుకుపడాలనే ధోరణిలోనే జగన్ వైఖరి ఉందని మండిపడ్డారు. నాయకుడే రెచ్చగొడితే కిందిస్థాయి నేతలు ఇష్టానుసారం మాట్లాడరా? అని చంద్రబాబు నిలదీశారు. జగన్ అండ్ కో లాంటి వ్యక్తులు రాజకీయాలకు అవసరమా? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్ చేస్తానని హెచ్చరించారు. ఇటీవల బంగారుపాళ్యంలో జగన్ పర్యటన దృశ్యాలను.. నెల్లూరులో ఆయన పర్యటనకు వచ్చినట్లు–గా చూపించారని విమర్శించారు. వితండవాదం చేయడంలో వైసీపీ నేతలు ఎప్పుడూ ముందుంటారని ఆరోపించారు. ప్రతి చోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నా యని.. తస్మాత్ జాగ్రత్త అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గూడెంచెరువు గ్రామం నుంచి ప్రజావేదిక వద్దకు ఆటోలో వెళ్లారు సీఎం చంద్రబాబు. ఈ క్రమంలో ఆటో కార్మికుడికి బాడుగ ఇవ్వగా.. చంద్రబాబుకు ఆటోవాలా పాదాభివందనం చేశారు. అనంతరం గూడెంచెరువులో సీఎం చంద్రబాబు పేదల సేవలో ప్రజావేదిక బహిరంగసభలో ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన చేసినట్లు– సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టామని చెప్పుకొచ్చారు. త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తిచేసి చెరువులన్నీ నింపుతామని స్పష్టం చేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరవు అనేదే ఉండదని వివరించారు. రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. త్వరలోనే కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని వెల్లడిరచారు. రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇవ్వబోతున్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశానికి కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత, టీడీపీ ఎమ్మెల్యేలు, 4 బంగారు కుటుంబాల మార్గదర్శకులు, చేనేతలు, ప్రజలు హాజరయ్యారు. చేనేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. శుక్రవారం ఆగస్టు1 నుంచే ఉచిత విద్యుత్ అమలుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం ఇచ్చారు. మగ్గాలకు 200 యూనిట్లు–, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రకటించారు. నేతన్నల ఉచిత విద్యుత్‌కు రూ.125 కోట్ల వ్యయాన్ని ఏపీ ప్రభుత్వం ఖర్చు చేయనుంది. అయితే, 50 వేల మగ్గాలు, 15 వేల మర మగ్గాలు కలిగిన కుటుంబాలకు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి చేకూరనుంది. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు దృష్టికిమంత్రి సవిత తీసుకెళ్లారు. జాతీయ చేనేత దినోత్సవానికి వారం ముందుగానే ఉచిత విద్యుత్ పథకం అమలుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చడంపై సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. కడప జిల్లాలోని జమ్మలమడుగులో శుక్రవారం సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా చేనేతల ఉచిత విద్యుత్ అమలుపై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు, వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన రాజధాని రైతు కూలీ పెన్షన్లను కూటమి ప్రభుత్వం తిరిగి మంజూరు చేసింది. ఈ సందర్భంగా కృష్ణయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు రాజధాని రైతులు పాలాభిషేకం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని రైతు కూలీ పెన్షన్లను నిలిపివేసింది. రాజధాని ప్రాంత రైతు కూలీలకు పెన్షన్లు మంజూరైన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు కూలీలు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను యథావిధిగా కొనసాగిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు చంద్రబాబు కట్టుబడి పెన్షన్లను మంజూరు చేయటం పట్ల రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

### హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు

హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టామని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ ఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం లోని గూడెం చెరువులో చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు సీఎం పింఛను అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో వెళ్లారు. అక్కడ నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టామని, త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తి చేసి చెరువులన్నీ నింపుతాం అని తెలియజేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరువు అనేదే ఉండదని, రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి కోసం యువత వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రాకూడదని, త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని, రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఎపి రూ. 14 వేలు, కేంద్రం రూ. 6 వేలు మొత్తంగా రైతులకు రూ. 20 వేలు ఇవ్వబోతున్నాం అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. ఈ సందర్భంగా జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు దిగుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురించి ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొట్టేలా వ్యవహరించిన వ్యక్తి జగన్. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి..

ఖండిరచాలి. నాయకుడే రెచ్చగొడితే ఇక కిందిస్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు. సాక్షి పత్రికలో వచ్చిందని నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని అన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2028 డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చా. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం . దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు– చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశా. హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టాం. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు– గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా

## సైబర్ మోసం

**న్యూఢిల్లీ, (నినాదం):** గత కొన్నేళ్ల నుంచి ప్రపంచ వ్యాప్తంగా సైబర్ నేరాలు బాగా పెరిగిపోయాయి. ఏటా లక్షల కోట్ల డబ్బు సైబర్ నేరగాళ్ల పాలవుతోంది. ఇక్కడ దారుణమైన విషయం ఏంటం టే.. సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో ఇండియన్స్ ముందు వరుసలో ఉన్నారు. ఢిల్లీకి చెందిన మీడియా, టెక్ కంపెనీ నివేదిక ప్రకారం.. సైబర్ నేరాల కారణంగా 2024 సంవత్సరంలో ఇండియన్స్ ఏకంగా 22,842 కోట్ల రూపాయలు పోగొట్టుకున్నారు. దేశంలో రోజు రోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి.. 2022 సంవత్సరంలో సైబర్ నేరాల కారణంగా ఇండియన్స్ 2,306 కోట్ల రూపాయలు పోగొట్టుకున్నారు. మరుసటి సంవత్సరానికి ఆ మొత్తం పెరిగింది. 2023లో ట్రిబుల్ అయింది. ఆ ఏడాది 7,465 కోట్ల రూపాయలు సైబర్ నేరగాళ్ల పాలయ్యాయి. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ అంచనా ప్రకారం.. మన ఇండియన్స్ ఈ ఏడాది ఏకంగా 1.2 లక్షల కోట్ల రూపాయలు పోగొట్టుకునే అవకాశం ఉంది. ఇక, 2019లో వేలల్లో మాత్రమే సైబర్ కంప్లెంట్స్ నమోదు అయ్యేవి. కానీ, ఈ ఐదారేళ్లలో పరిస్థితి దారుణంగా తయారైంది. 2023లో 15.6 లక్షల సైబర్ క్రైమ్ కంప్లైంట్లు నమోదు అయ్యాయి. మరుసటి సంవత్సరం .. 2024 నాటికి ఆ సంఖ్య 20 లక్షలకు చేరింది. సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు మరింత తెలివి మీరిపోతున్నారు. కొత్త కొత్త టెక్నాలజీలతో నేరాలకు పాల్పడుతున్నారు. ఇలా దేశంలో సైబర్ నేరాలు పెరగడానికి ఒకే ఒక్క కారణం.. జనం పెద్ద ఎత్తున డిజిటల్ పేమెంట్స్ వైపు మొగ్గుచూపటమే. స్మార్ట్ ఫోన్ ఉన్న 90 శాతం మంది డిజిటల్ పేమెంట్ యాప్స్ వాడుతున్నారు. ఫెడరల్ డేటా ప్రకారం.. 2025 జూన్ నెలలో ఆన్లైన్ ద్వారా 1,90,000 యూపీఐ లావాదేవీలు జరిగాయి. ఆ లావాదేవీల విలువ అక్షరాలా 24.03 లక్షల కోట్లుగా తెలుస్తోంది. 2013లో డిజిటల్ పేమెంట్స్ లావాదేవీల విలువ 162 కోట్ల రూపాయలుగా ఉంది. 2025 జనవరి నెలలో ఏకంగా 18 వేల కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయి.

# జగన్‌ను ఆపటం మీ తరం కాదు

మీ కుటుంబం గురించి మాకు తెలియదా అని రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు ఇష్టానుసారం పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు.. రాజధాని, పోలవరం నిర్మాణం సంగతి మర్చి పోయారని మండిపడ్డారు.. తమ మంత్రి వర్గంలో ఉన్నవాళ్ళు జైళ్లకు పంపుతున్నారు.. అయితే ఏమవుతుంది.. రేపు మావాళ్ళు అధికారంలోకి వచ్చాక మా వాళ్ళు ఇదే చేయమంటారు కదా..? అన్నారు.. కొంతమంది ఐపీఎస్ అధికారులపై టీ–డీపీ అధికారంలోకి అక్రమ కేసులు పెట్టిందని.. మీరేమీ అతీతులు కాదన్నారు. రాజకీయంగా మమ్మల్ని అణగదొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని.. నిబంధనల ప్రకారం పనిచేయాలని సూచించారు.. లోకేష్ ఇప్పుడు హై క్యాష్.. అధికారం మూన్నాళ్ళ ముచ్చట అని తెలుసుకోవాలన్నారు.. ప్రసన్న కుమార్ రెడ్డి ఒక మహిళను ఇష్టానుసారం మాట్లాడారని మీ అభియోగం.. ఆయన మీద కేసులు పెట్టారు కదా.. ఎందుకు దాడి చేశారు.. మా నాయకుడ్ని మేం పరమర్శకు తప్పేంటి. వాళ్ళు నేరారోపణ చేయబడిన వ్యక్తులు తప్ప నేరస్తులు కాదు.. ఆ లెక్కకు వస్తే చంద్రబాబు కూడా జైల్లో ఉన్నారు.. చిట్టి నాయుడు పిట్ట కథలు గతంలో పర్యటనల సందర్భంగా చాలా విన్నాం.. ఈశ్వర్ కు వీళ్లకు జరిగిన లావాదేవీలపై సెటిల్మెంట్ కోసం సింగపూర్ వెళ్ళారు.. డౌట్ ఉంటే కనుక్కోవాలి.. డిస్టిల్లరి కంపెనీ లు ఏమి కొనుక్కుంటే ఎవరికి సంబంధం.. కట్టు–కదలతో వైసీపీ వాళ్లను వేధిస్తున్నారు.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జైలులో ఉన్న సమయంలో ప్రజాధారణకు ఇప్పుడు ఉన్న ప్రజాదరణకు చాలా తేడా ఉంది.. జగన్ పర్యటనల సమయంలో జనం వచ్చిన విజువల్స్ చూపించాల్సిన అవసరం లేదు.. విజువల్స్ మార్ఫింగ్ చేయాల్సిన దుస్తితి మాకు లేదు.. జనం రాకపోతే అసలు లాఠీఛార్జ్ ఎందుకు చేశారు.. హోం మంత్రి గారు సమాధానం చెప్పాలి.. వాళ్ళు ఎంత కట్టడి చేస్తే అంత జనం వస్తున్నారు.. చంద్రబాబు మా తోకలు కట్ చేయటం కాదు.. మా తోకలు జనం కట్ చేశారు.. మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి.. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్ మీద ఎన్ని మాటలు చెప్పినా నమ్మరు.. గతంలో వైఎస్ మీద ఇప్పుడు జగన్ మీద వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తున్నారు.. టీ–డీపీ హయాంలో మామీద పెట్టిన కేసులు ఒక్కటి నిలబడ్డా నన్ను అడగండి.. ఒక్క కేసు కూడా నిలబడదు.. అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

## తెలుగువారు బాధపడేలా మాట్లాడకండి

ఉగ్రవాదుల్ని చూసినట్లుగా ఏపీని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. తమ అన్న దమ్ములు, అక్కచెల్లెళ్లు మీరని చెప్పుకొచ్చారు. మంత్రి నారా లోకేశ్ తప్పేం మాట్లాడారని... ఎందుకు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ప్రశ్నించారు. పహల్గాం ఉగ్రవాదుల్లా తమను ఎందుకు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం కట్టుకుంటే తాము ఏమైనా మాట్లాడామా? అని నిలదీశారు. తెలంగాణలో నీరు ఆపితే.. కింద బాధపడేది ఏపీ ప్రజలని చెప్పుకొచ్చారు. శుక్రవారం నెల్లూరులో మీడియాతో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో ఎన్నో ప్రాజెక్టులు కట్టారని, తామేమైనా అభ్యంతరం చెప్పామా? అని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ బాగుంటే తాము ఆనందిస్తామని వ్యాఖ్యానించారు. సముద్రతీరం, ఓడరేవులు తెలంగాణకు లేవని తెలిపారు. ఏపీలో పరిశ్రమలు వస్తే మీరు సంతోషించాలని కోరారు. ఇప్పటికీ తాము హైదరాబాద్‌లో రెండు, మూడు రోజులు అద్దె ఇళ్లల్లో ఉండివచ్చినా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మనమంతా మిత్రులుగా కలిసి పెరిగామని..

ఒకే కేబినెట్‌లో పనిచేశామని గుర్తుచేశారు. కృష్ణానదిలో జలాల పరిస్థితి చూశామని.. కరవు వచ్చినా, వరద వచ్చినా తీవ్రంగా నష్టపోయేది తామేనని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరానికి మూడువేల టీఎంసీల నీరు వృథాగా పోతోందని.. 200 టీఎంసీల ప్రాజెక్ట్ కట్టుకుంటామని, మిగులు జలాలు వాడుకుంటామని అడిగితే వద్దంటే ఎలా? అని ప్రశ్నల వర్షం కురిపించారు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.

## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

వికారాబాద్: బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు– రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు–పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్. ఇవా(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పాదయాత్రను ప్రారంభించాం. ఇది కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ప్రజల జీవితాల్లో ఎదుర వుతున్న వాస్తవాలను నేరుగా తెలుసుకోవడానికి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఇదొక సాధనంలా వుంది,' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు– రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీ కాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం

గువాహటిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సంబంధించి పలు కీలక అంశాలపై సీఎంతో తితిదే ఛైర్మన్ చర్చించారు. ఆలయ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. దీనికి స్పందించిన సీఎం హిమంత.. ఐదు ఎకరాల స్థలంతోపాటు– ప్రభుత్వం నుంచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడిరచారు. తమ రాష్ట్ర రాజధానిలో తిరుమల శ్రీవారి అద్భుతమైన ఆలయం నిర్మించాలని తితిదే నిర్ణయం తీసుకోవడం ఎంతో గొప్పగా భావిస్తున్నట్లు సీఎం అన్నారు. తితిదే ఆధ్వర్యంలో నిర్మించబోయే శ్రీవారి ఆలయం ద్వారా హిందూధర్మ పరిరక్షణ, సంప్రదాయాలు, హిందుత్వ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేసేందుకు దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిరది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారంభించారు. ఇప్పుడు ఒకటో యూనిట్‌ను జాతికి అంకితం చేసి పవర్‌గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. 3, 4వ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. 5వ యూనిట్ 2026 మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్లాంటుకు మూడు కిలోమీటర్ల సమీపంలో దుబ్బతండా వద్ద ఉద్యోగుల నివాస సముదాయాల కోసం సుమారు 60 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్ నిర్మించనున్నారు.

## సిఎంకు కాళేశ్వరం కమిషన్ నివేదిక అందచేత

ముఖ్యమంత్రికి అందజేశారు. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వం కమిటీ–ని నియమించింది. నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా నియమిస్తూ ఏర్పాటు– చేసిన ఈ కమిటీ– ఈ నెల 4న నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని రాష్ట్ర కేబినెట్ కు సమర్పించనుంది.

# నేను ఏ తప్పు చేయలేదు

సృష్టి కేసు వ్యవహారంలో తొలిరోజు కస్టడీలో భాగంగా డాక్టర్ నమ్రతను పోలీసులు విచారించారు. సుమారు ఐదు గంటలుగా నమ్రతకు గోపాలపురం పోలీసులు ప్రశ్నలు సంధించారు. నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది. అయితే.. చైల్డ్ ట్రాఫికింగ్‌పై అడిగిన ప్రశ్నలకు నమ్రత నోరు మెదపడం లేదని సమాచారం. ఎటువంటి తప్పు చేయలేదంటూ సమాధానం చెబుతున్నట్లు తెలుస్తోంది. తాను ఎవరినీ బెదిరించలేదని, మోసం చేయలేదని పేర్కొంది. నిజానిజాలు త్వరలోనే బయటపడుతాయని పోలీసులతో నమ్రత చెప్పినట్లు– తెలుస్తోంది. నమ్రత ఏజెంట్లు, ఆశా వర్కర్ల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక్కొక్క దంపతుల వద్ద ఎంత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ప్రశ్నిస్తున్నారు. విజయవాడ, వైజాగ్, హైదరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ– బ్రాంచీలపై వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటివరకూ ఎంతమంది తల్లిదండ్రులకు పిల్లలను సరోగసి పేరుతో విక్రయాలు జరిపారు..? న్యాయవాది వృత్తి పేరుతో కొడుకు జయంత్ కృష్ణ బాధితులను బెదిరించడంపై పోలీసులు ప్రశ్నిస్తున్నారు. నమ్రతపై హ్యూమన్ ట్రాఫికింగ్‌తో పాటు– పలు కేసులు నమోదు అయ్యాయి. పిల్లలు లేని దంపతులను టార్గెట్‌గా చేసుకుని భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. సృష్టి ఫెర్టిలిటీ–సెంటర్లో సరోగసి మాటు–న శిశువుల విక్రయాలు, అలాగే ఇతరుల స్పర్మ్ తో పిల్లలు పుట్టేలా చేశారనే ఆరోపణలపై డాక్టర్ నమ్రతను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

అభివర్ణించడాన్ని ప్రతిపక్ష సభ్యులే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆయన ఎవరి మెప్పు కోసం ఇలాంటి విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారో తెలియదని అన్నారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని.. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షంలోని నాయకులే రాహుల్ ఉపయోగించిన భాషను వ్యతిరేకిస్తున్నారు. దేశ ఆర్థిక స్థితిని డెడ్ ఎకానమీగా మీరెలా చెప్పగలరని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ చిన్న పిల్లాడు కాదని, ప్రతిపక్షనాయకుడి హోదాకు తగ్గట్టుగా వ్యవహరించాలని రిజిజు సూచించారు. అధికారులను బెదిరించడం, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం వల్ల అంతిమంగా ఓడిపోయేది ప్రతిపక్ష ఎంపీలే అని రిజిజు వ్యాఖ్యానించారు. 'ప్రతిపక్షం సభను పనిచేయనివ్వడం లేదు. ప్రజల సమస్యలను లేవనెత్తలేని ఎంపీలకు అధిక నష్టం జరుగు తుందని అన్నారు. చర్చలు పార్లమెంటరీ నియమాల ప్రకారం జరగాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ– ఛైర్మన్ ఇద్దరూ స్పష్టం చేశారని రిజిజు అన్నారు.ప్రతిపక్ష నేత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారని మండిపడ్డారు.

## యూనివర్సిటీలోని వసతి గృహంలో ఫుడ్ పాయిజన్

**బుక్కరాయ సముద్రం, (నినాదం):** అనంతపురంలోని సెంట్రల్ యూనివర్సిటీలో 150 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం యూనివర్సిటీలో యూజీ, పీజీ, పీహెచ్‌డీ కోర్సులకు కొత్తగా ప్రవేశాలు జరుగుతున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులకు వర్సిటీలో ప్రవేశాలు కల్పిస్తుంటారు. ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల విద్యార్థులు అడ్మిషన్లు తీసుకుని వసతి గృహాల్లో ఉంటున్నారు. అయితే ఇక్కడి వాతావరణం విద్యార్థులకు పడకపోవడంతో గత మూడు రోజులుగా దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరంతో బాధపడుతున్నారు. తీవ్రత ఎక్కువగా ఉన్న వారిని వర్సిటీ యాజమాన్యం అనంతపురం తీసుకెళ్లి ప్రత్యేకంగా చికిత్స అందిస్తోంది. వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న విద్యార్థులను ప్రత్యేక గదుల్లో ఉంచి వారికి ప్రభుత్వ వైద్య సిబ్బందితో రక్త పరీక్షలు చేయించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థులు ఇక్కడి వాతావరణానికి అలవాటు పడ్డాక వారి ఆరోగ్యం కుదుటపడే అవకాశం ఉంటుందని డాక్టర్ తెహర్నిశ తెలిపారు.

## ఏపీ మెగా డీఎస్సీ ఫైనల్ కీ విడుదల

తమ వివరాలను నమోదు చేసి లాగిన్ అవ్వాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 16,347 పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మొత్తంగా 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు పరీక్షలు నిర్వహించారు. ఏపీతో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి రెండు సెషన్లలో ఈ పరీక్షలను విజయవంతంగా ముగించారు. మెగా డీఎస్సీ పరీక్షలకు 92.90 శాతం మంది హాజరయ్యారు. త్వరలోనే డీఎస్సీ ఫలితాలను వెల్లడించే అవకాశముంది.

## మంత్రి తుమ్మల పామాయిల్ సాగును
# సందర్శించిన ఆర్టీఐ కమిషనర్ అయోధ్య రెడ్డి



**దమ్మపేట, ఆగష్టు 1(నినాదం):** మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పామాయిల్ తోటను ఆర్టిఐ ప్రధాన కమిషనర్ అయోధ్య రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ క్రమంలో పామాయిల్ సాగులో అంతర పంటల అయినా కోకో, పసుపు, అల్లం వంటి ఇతర లాభసాటి పంటలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంపై తనకు ఎంతో మక్కువ ఉందని అందుకే వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించడానికి వచ్చానని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలను అందరం ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర రైతుల సంక్షేమం కోసం అయన ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి ఆయనకు పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాసాని నాగ ప్రసాద్, కొయ్యల అచ్యుతరావు, మంగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


बैंक ऑफ़ इंडिया
బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI

**ఖైరతాబాద్ బ్రాంచ్**
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500004, ఫోన్: 040-23323923, 23323924.

**రెఫరెన్స్ నెం. KHB/NPA/2025-26 తేది: 22.07.2025**
**తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా**
**విమోచన ప్రకటన**

**దిగువ వారికి: తనఖాదారు పేరు మరియు చిరునామా:** 1) శ్రీ ఒర్సు వెంకన్న, 8-3-169/60/1278, టి అంజయ్య నగర్, ఎస్.పి.ఆర్ హిల్స్, యూసఫ్‌గూడ, హైదరాబాద్-500045 ఇంకా ఇక్కడ కూడా 2) ఇం.నెం. 9-82/1, తిరుమలగిరి గ్రా॥, నల్గొండ జిల్లా.
సర్/మేడమ్,
**విషయం: SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద నోటీసు (30 రోజుల విమోచన ప్రకటన)**
SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన నోటీసు.
1. బ్యాంకు ద్వారా మంజూరు చేసిన వివిధ రుణ సదుపాయములకు సంబంధించి రావలసిన బకాయి మొత్తం **రూ. 27,02,604.23 + 22.01.2019** నుండి నెలసరి వాయిదాలపై సాలుకు **11.85% చొప్పున వడ్డీ**, వ్యయములు, చార్జీలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **05.03.2019**తో అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసి రుణగ్రహీత(లు)లను 60 రోజులలోగా పైన తెలిపిన మొత్తమును చెల్లించమని కోరడమైనది. పలుమార్లు డిమాండ్ నోటీసు జారీచేసిననూ చెల్లించుటలో మీరు విఫలమైనారు.
పర్యవసనముగా సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 మరియు SARFAESI యాక్ట్‌లోని నిబంధనలను అనుసరించి **తేది: 18.02.2020**న ఈ క్రింద షెడ్యూల్‌లో మరింత వివరముగా తెలిపినట్లు సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనము చేసుకోవడమైనది. సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనము చేసుకున్న తరువాత కూడా మీరు 05.03.2019 నాటి డిమాండ్ నోటీసు ప్రకారం బకాయిలు **రూ. 26,44,310.79** చెల్లించుటలో మీరు విఫలమైనారు.
2. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లోని నిబంధనలను అనుసరించి ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులలోగా డిమాండ్ చేసిన/రావలసిన బకాయిలు + లెక్కించని వడ్డీ, ధరలు, వ్యయములు మొ॥గు॥ వాటితో కలుపుకొని చెల్లించుట ద్వారా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసిందిగా ఈ 30 రోజుల నోటీసులో తెలుపడమైనది. విఫలమైనచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) క్రింద తనఖాపెట్టిన షెడ్యూల్ ఆస్తి యొక్క అమ్మకము/వేలం కొరకు జారీ చేయుటకు బ్యాంకు వారు ముందుకు సాగెదరు. సదరు అమ్మకపు నోటీసును రూల్స్ ప్రకారం 2 దినపత్రికలలో (ఒకటి ఇంగ్లీషులో మరియు రెండవది స్థానిక భాషలో) ప్రచురించబడును.
3. SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద నిబంధనలను ఉల్లంఘించినచో క్రింద తెలిపిన తనఖాపెట్టిన షెడ్యూల్ ఆస్తికి సంబంధించి విడిపించే హక్కును కోల్పోయి అమ్మకపు నోటీసును ప్రచురించెదరని గమనించగలరు.
4. బ్యాంకు వారి హక్కులకు మరియు ఇతర పరిష్కార మార్గములకు అనుసరించి ఎటువంటి రద్దు లేదా ఎటువంటి స్వీకరణతో సంబంధం లేకుండా సెక్యూర్డ్ కెడిటార్ ఈ నోటీసు జారీ చేయడమైనదని గమనించవలెను.
**ఆస్తి యొక్క పూర్తి వివరణ (సరిహద్దులతో పాటు): శ్రీ ఒర్సు వెంకన్న తండ్రి లేట్ అంజయ్య** పేరున ఉండి తెలంగాణ, నల్గొండ జిల్లా, తిరుమలగిరి రెవెన్యూ మం॥, ఏటూర్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 584/1 మరియు 584/5 లలో 3327.5 చ॥గ॥లు (0-27 1/2 గుంటలు) లేదా 2782.22 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఉన్న భూమి, దానిపై నిర్మించబడిన అన్ని నిర్మాణాలు, సౌకర్యాలు మరియు సదుపాయాలతో సహా సమానమైన తనఖా యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం: ఒర్సు ఐలయ్య యొక్క భూమి, తర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, దక్షిణం: చంద్రయ్య మరియు ఇతరుల యొక్క భూమి.**

తేది: 22.07.2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా



**COSYN LIMITED**

CIN:L72200TG1994PLC017415
ఫ్లాట్ నం. 15, టిపి హౌస్, 3వ అంతస్తు, జైహింద్ ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081, ఇండియా
ఫోన్ నం. +91 7330666517-20, ఫ్యాక్స్: +91 (40) 40009888,
ఇ-మెయిల్: comsec@cosyn.in. వెబ్‌సైట్: www.cosyn.in

**30 జూన్, 2025 నాటి త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల (స్వతంత్ర మరియు ఏకీకృత) నమూనా** (రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర | | | | ఏకీకృత | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సరపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సరపు ముగింపు |
| | | 30.06.2025 | 30.06.2024 | 31.03.2025 | 31.03.2025 | 30.06.2025 | 30.06.2024 | 31.03.2025 | 31.03.2025 |
| | | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌అయినవి | ఆడిట్‌అయినవి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌అయినవి | ఆడిట్‌అయినవి |
| 1. | ఆపరేషన్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 74.87 | 345.09 | 691.02 | 1,698.21 | 74.87 | 345.09 | 691.02 | 1,698.21 |
| 2. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) (పన్ను మరియు మినహాయించిన ఐటములకు ముందు) | 4.45 | 4.75 | 28.46 | 41.28 | 4.45 | 4.75 | 28.43 | 41.21 |
| 3. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్నుకు పూర్వము, (మినహాయించిన ఐటములకు తరువాత) | 4.45 | 4.75 | 28.46 | 41.28 | 4.45 | 4.75 | 28.43 | 41.21 |
| 4. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్ను తరువాత, (మినహాయించిన ఐటములకు తరువాత) | 3.73 | 3.57 | 7.32 | 16.02 | 3.73 | 3.57 | 7.29 | 15.95 |
| 5. | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (లాభము/(నష్టం) కలిగియున్నది ప్రస్తుత కాలమునకు (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తరువాత)) | 3.73 | 3.57 | 7.32 | 16.02 | 3.73 | 3.57 | 7.29 | 15.95 |
| 6. | ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక్కొక్కటి రూ. 10/- ముఖ విలువ) | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 |
| 7. | ఒక వాటాకు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/-) (కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన ఆపరేషన్స్ కొరకు) బేసిక్ & డైల్యూటెడ్: | 0.05 | 0.05 | 0.10 | 0.21 | 0.05 | 0.05 | 0.10 | 0.21 |

**గమనిక:**
**1.** సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద పైన తెలిపిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశం స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలు చేయడమైనది. ఈ ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్, **www.bseindia.com**లో మరియు కంపెనీ వెబ్‌సైట్ **www.cosyn.in**లో లభించును.

డైరెక్టర్ల బోర్డు తరపున మరియు కొరకు
సం/-
రవి విష్ణు,
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01144902

తేది: 31.07.2025
ప్రదేశం: హైదరాబాద్

ఫలితాలు చూడదానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి



HINDUJA HOUSING FINANCE
**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**ఇ-వేలం కమ్ అమ్మకం కోసం బహిరంగ ప్రకటన అనుబంధము-IV-ఎ (రూల్ 8(6) అనుబంధము-IV-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") క్రింద **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) దాని **కార్పొరేట్ ఆఫీస్ 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015** మరియు ప్రాంతీయ కార్యాలయము: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్-డోర్ నెం. 8-4-238/6, 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001 వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఏఓ") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయి మొత్తాన్ని రాబట్టుకోవడానికి క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే & అక్కడ ఏముందో అది" ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్ www.bankeauctions.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకం నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం: | స్వాధీనతా తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ పొదరి రంజిత్ గౌడ్ ...రుణగ్రహీత, 2. శ్రీ పూదరి లక్ష్మి ...సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి పూదరి లాస్య ....సహ-రుణగ్రహీత, ఇం.నెం. 1-3-36, చైతన్య నగర్, మెట్‌పల్లి, కరీంనగర్, చైతన్య నగర్, హనుమాన్ టెంపుల్ దగ్గర, అర్బన్, కోరుట్ల, తెలంగాణ, ఇండియా - 505325 మరియు ఇంకా ఇక్కడ కూడా శ్రీ పొదరి రంజిత్ గౌడ్, శ్రీమతి పూదరి లక్ష్మి, శ్రీమతి పూదరి లాస్య, ఇం.నెం. 1-1-1/250/7ఎ, ఫ్లాట్ నెం: 403, మూడవ అంతస్తు, సాయి ప్రణయ్ రెసిడెన్సీ, వినాయకనగర్, నిజామాబాద్, వినాయకనగర్, ఐపిఎస్ స్కూల్ సమీపంలో, అర్బన్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా -503001. రుణ ఖాతా నెం. AP/WGL/KRNR/A000000072 & AP/KRM/JGTL/A000000100 & CO/CPC/CPOF/A000001230 | 30-07-2024 మరియు రూ. 15,48,969/- (రూపాయలు పదిహేను లక్షల నలభై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై తొమ్మిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 06-11-2024<br>24-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 15,20,868/- (రూపాయలు పదిహేను లక్షల ఇరవై వేల ఎనిమిది వందల అరవై ఎనిమిది మాత్రమే) | రూ. 22,67,200/-<br>బయానా (ఇఎండి) రూ. 2,26,720/- | 18-08-2025<br>బయానా చివరి తేది: 04-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 06-సెప్టెంబర్-2025న 11.00 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, నిజామాబాద్, వినాయకనగర్ వద్ద బ్లాక్ నెం. 1, వార్డు నెం. 1 వద్ద ఎల్.పి. నెం. 17/2005/హెచ్ఆర్ఓ/హెచ్1 ప్రకారం, నిజామాబాద్ శివారులోని సర్వే నెం. 413లో ఉన్న భూమిలో భాగంగా, (1642) చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెంలు. (1 & 2) లో నిర్మించబడిన కె.వి.ఎస్. సాయి ప్రణయ్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ భవనములో (45.00) చ॥గ॥లు లేదా (37.62) చ॥మీ॥ల విస్తీర్ణంలోని భూమి అవిభాజ్యవాటా కలిగి (బాల్కనీలు మరియు కామన్ ఏరియాలతో కలుపుకొని) (1155.00) చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ ఏరియాతో పాటు 3వ అంతస్తులో ఉన్న ఎంపిఎల్ నెం. (1-1-1/250/6/403) కలిగిన ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. (403) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం & ఫ్లాట్ నెం. (42), పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: మెట్లు & 6'-9" కారిడార్ & ఫ్లాట్ నెం. (406). | | | | |
| 2 | 1. శ్రీ పెద్ది భారతి ...రుణగ్రహీత, 2. శ్రీ పెద్ది శ్రవణ్ ....సహ-రుణగ్రహీత, ఇం.నెం. 20-48/3 రుద్రంగి కరీంనగర్ తెలంగాణ 505307, రుద్రంగి, సెమిఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505307 ఇంకా ఇక్కడ కూడా శ్రీ పెద్ది భారతి, శ్రీ పెద్ది శ్రవణ్, ఇం.నెం. 20-58/1/సి, రుద్రంగి గ్రామం & మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా, రుద్రంగి, సెమిఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505307. రుణ ఖాతా నెం. AP/KRM/VMLD/A000000197. | 03-10-2024 మరియు రూ. 21,43,750/- (రూపాయలు ఇరవై ఒక్క లక్ష నలభై మూడు వేల ఏడు వందల యాభై మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 21-01-2025<br>24-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 23,29,501/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ఇరవై తొమ్మిది వేల ఐదు వందల ఒక్కటి మాత్రమే) | రూ. 37,70,600/-<br>బయానా (ఇఎండి) రూ. 3,77,060/- | 18-08-2025<br>బయానా చివరి తేది: 04-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 06-సెప్టెంబర్-2025న 11.00 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా, జి.పి. రుద్రంగి మరియు వేములవాడ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో, రుద్రంగి గ్రా॥ మరియు మం॥ వద్ద 138 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో గల ఆర్‌సిసి భవనము ఇం.నెం. 2-58/1/సి యావదాస్తి. సరిహద్దులు:తూర్పు: రోడ్డు, పడమర: లింగంపల్లి కొండయ్య, ఉత్తరం: బతనానె శ్రీనివాస్ యొక్క ఇల్లు, దక్షిణం: సాలిగంటి రెడ్డి బహిరంగ స్థలంలోని ఇంటి నెం. 20-58/1/బి. | | | | |
| 3 | 1. శ్రీ గందే సంతోష్ కుమార్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి గంగాధర జ్యోతి ....సహ-రుణగ్రహీత, ఇం.నెం. 7-5-19, విద్యా నగర్, జగిత్యాల, తెలంగాణ రాష్ట్రం-505327, విద్యా నగర్, జగిత్యాల, తెలంగాణ రాష్ట్రం-505327, రూరల్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా-505327. రుణ ఖాతా నెం. AP-KRM-VMLD-A000000017 & AP/KRM/JGTL/A000000225 | 31-12-2024 మరియు రూ. 11,24,013/- (రూపాయలు పదకొండు లక్షల ఇరవై నాలుగు వేల పదమూడు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 12-05-2025<br>24-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 10,53,487/- (రూపాయలు పది లక్షల యాభై మూడు వేల నాలుగు వందల ఎనభై ఏడు మాత్రమే) | రూ. 28,29,600/-<br>బయానా (ఇఎండి) రూ. 2,82,960/- | 18-08-2025<br>బయానా చివరి తేది: 04-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 06-సెప్టెంబర్-2025న 11.00 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఆర్‌సిసి రూఫ్ గృహము ఆస్తి ఇం.నెం. 7-5-19 దాని వైశాల్యాన్ని ఈ క్రింది విధంగా కలిగి ఉంది: వైశాల్యం: ఫ్లింత్ ఏరియా (ఆర్‌సిసి) ఫ్లింత్ ఏరియా టైల్డ్ ఓపెన్ ఏరియా మొత్తం వైశాల్యం - చ॥అ॥లు: 1299, 67.5 చ॥గ॥లు: 144.33, 7.5, 90.17, 242 - చ॥మీ॥లు: 120.67, 6.27, 75.39, 202.33. సరిహద్దులు: తూర్పు: బి. రాజేశ్వరి యొక్క ఇల్లు, (ఇం.నెం. 7-5-18/ఎ), పడమర: ప్రతాప్ రెడ్డి యొక్క ఇల్లు, (ఇం.నెం. 7-5-20/1/బి), ఉత్తరం: రోడ్డు, దక్షిణం: డాక్టర్ గోపాల్ యొక్క స్థలం. | | | | |
| 4 | 1. శ్రీ మైదారి నిరంజన్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి మైదారి రేణుక ....సహ-రుణగ్రహీత, సర్వే నెం. 109/బి/1/2, జోగాపూర్, చందుర్తి, జోగాపూర్, రూరల్, సిరిసిల్లా, తెలంగాణ, ఇండియా - 505307. రుణ ఖాతా నెం. AP/KRM/VMLD/A000000121. | 09-07-2024 మరియు రూ. 9,57,202/- (రూపాయలు తొమ్మిది లక్షల యాభై ఏడు వేల రెండు వందల రెండు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 21-10-2024<br>24-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 9,06,344/- (రూపాయలు తొమ్మిది లక్షల ఆరు వేల మూడు వందల నలభై నాలుగు మాత్రమే) | రూ. 14,10,000/-<br>బయానా (ఇఎండి) రూ. 1,41,1000/- | 18-08-2025<br>బయానా చివరి తేది: 04-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 06-సెప్టెంబర్-2025న 11.00 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రాజన్న సిరిసిల్ల జిల్లా-505307, చందుర్తి మం॥, జోగాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 109/బి/అలో 242.66 చ॥గ॥లు లేదా 202.89 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో గల గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 605.46 చ॥అ॥లలో కొత్తగా నిర్మిస్తున్న ఆర్‌సిసి గృహము (ఇం.నెం. కేటాయించలేదు) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 10'-00" వెడల్పు రోడ్డు, పడమర: కె రాజయ్య యొక్క ఖాళీ ప్రదేశం, ఉత్తరం: అందాసు మల్లయ్య యొక్క ఇల్లు, దక్షిణం: మైదారి బాలయ్య యొక్క ఖాళీ ప్రదేశం. | | | | |
| 5 | 1. శ్రీ మంగ చిలుక ...రుణగ్రహీత, 2. కుమారి చిలుక రాం రెడ్డి ....సహ-రుణగ్రహీత, ఇం.నెం. 1-90, కొత్తపల్లి, రాణిపురం రోడ్, పి.హెచ్.సి. కొత్తపల్లి దగ్గర, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505451 ఇంకా ఇక్కడ కూడా శ్రీ మంగ చిలుక, కుమారి చిలుక రాం రెడ్డి, సర్వే నెం. 117/ఇ, ఇం.నెం. 1-89/1, కొత్తపల్లి, కరీంనగర్, సెమీఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505451. రుణ ఖాతా నెం. AP/WGL/KRNR/A000000611. | 27-11-2024 మరియు రూ. 9,74,642 /- (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై నాలుగు వేల ఆరు వందల నలభై రెండు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 15-03-2025<br>24-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 10,70,158/- (రూపాయలు పది లక్షల డెబ్బై వేల నూట యాభై ఎనిమిది మాత్రమే) | రూ. 37,01,700/-<br>బయానా (ఇఎండి) రూ. 3,70,170/- | 18-08-2025<br>బయానా చివరి తేది: 04-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 06-సెప్టెంబర్-2025న 11.00 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్, సబ్ రిజిస్ట్రేషన్ గంగాధర అధికార పరిధిలో, కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మం॥, కొత్తపల్లి (హెచ్) గ్రా॥ వద్ద సర్వే నెం. 117/ఇలో 318.25 చ॥గ॥ల విస్తీర్ణములోని (ఫ్లింత్ ఏరియాతో కలుపుకొని) గల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు ఇం.నెం. 1-89/1 కలిగిన ఇంటి ఆస్తి యావదాస్తి. ఆస్తి యొక్క సరిహద్దులు: తూర్పు: అనంత రెడ్డి యొక్క భూమి, పడమర: సిహెచ్. లక్ష్మా రెడ్డి యొక్క భూమి, ఉత్తరం: చంద్రా రెడ్డి మరియు వెంకట్ రెడ్డిల యొక్క భూమి, దక్షిణం: రోడ్డు రాణిపురంకి దారితీస్తుంది (రాణిపురం రోడ్డు). | | | | |
| 6 | 1. శ్రీ సురేష్ గజవాడ ...రుణగ్రహీత, 2. శ్రీ సురేష్ గజవాడ ....సహ-రుణగ్రహీత, ఇం.నెం. 8-5-44 & 8-5-45/1బి, సాయి నగర్, వేములవాడ, వేములవాడ, కోరుట్ల దగ్గర, బస్టాండ్ రోడ్, వేములవాడ, సెమీ అర్బన్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505302. రుణ ఖాతా నెం. AP/KRM/VMLD/A000000088. | 06-03-2025 మరియు రూ. 8,64,579/-(రూపాయలు ఎనిమిది లక్షల అరవై నాలుగు వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 24-06-2024<br>24-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 8,27,949/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల నలభై తొమ్మిది మాత్రమే) | రూ. 20,61,000/-<br>బయానా (ఇఎండి) రూ. 2,06,100/- | 18-08-2025<br>బయానా చివరి తేది: 04-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 06-సెప్టెంబర్-2025న 11.00 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్-1:** రిజిస్ట్రేషన్ జిల్లా: కరీంనగర్ (ఎ.పి), రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా: వేములవాడ జెడ్.పి., వేములవాడ (గ్రామ పంచాయితీ పరిధి మరియు వేములవాడ టౌన్ & మం॥, కోరుట్ల రోడ్డు వద్ద 18.90 చ॥గ॥లు దానికి సమానమైన 15.80 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఆర్‌సిసి రూఫ్ షాప్ ఫ్లింత్ ఏరియా 170 చ॥అ॥లు గల ఆర్‌సిసి రూఫ్ షాప్ (గ్రామపంచాయితీ నెం. 8-5-44 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఉమ్మడి మార్గం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గజవాడ హరీష్ యొక్క ఇంటి భాగము మరియు షాప్. **ఆస్తి యొక్క షెడ్యూల్-2:** రిజిస్ట్రేషన్ జిల్లా: కరీంనగర్ (ఎ.పి), రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా: వేములవాడ జెడ్.పి., వేములవాడ (గ్రామ పంచాయితీ పరిధి మరియు వేములవాడ టౌన్ & మం॥, కోరుట్ల రోడ్డు వద్ద 43.67 చ॥గ॥లు దానికి సమానమైన 52.31 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఆర్‌సిసి రూఫ్ గది ఫ్లింత్ ఏరియా 235 చ॥అ॥లు గల ఖాళీ స్థలంలోని ఆర్‌సిసి రూఫ్ గృహము (గ్రామపంచాయితీ నెం. 8-5-45 భాగము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి మార్గం, పడమర: ఇతరుల యొక్క ఖాళీ ప్రదేశము, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గజవాడ హరీష్ యొక్క ఇంటి భాగము మరియు షాప్. | | | | |
| 7 | 1. శ్రీ రాజేసు శ్రీనివాస్, ఇం.నెం. 5-35, తోగుట మం॥, కిష్టాపూర్, మెదక్, సిద్దిపేట, పిన్-502301, తోగుట, సిద్దిపేట, హనుమాన్ టెంపుల్, సెమీ అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502301 ...రుణగ్రహీత, 2. శ్రీ రాజేసు కనకవ్వ, ఇం.నెం. 5-34, తోగుట, కిష్టాపూర్, సెమీఅర్బన్, మెదక్, తెలంగాణ, ఇండియా-503501 ....సహ-రుణగ్రహీత. రుణ ఖాతా నెం. AP-WGL-KRNR-A000000222. | 31-12-2024 మరియు రూ. 6,99,503/- (రూపాయలు ఆరు లక్షల తొంబై తొమ్మిది వేల ఐదు వందల మూడు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 16-04-2025<br>24-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 6,85,431/- (రూపాయలు ఆరు లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల ముప్పై ఒక్కటి మాత్రమే) | రూ. 17,91,400/-<br>బయానా (ఇఎండి) రూ. 1,79,140/- | 18-08-2025<br>బయానా చివరి తేది: 04-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 06-సెప్టెంబర్-2025న 11.00 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** సిద్దిపేట జిల్లా, తోగుట ఎం/ఓ, తోగుట జి.పి. వద్ద సర్వే నెంలు. 286, 287, 290లలో 245-50 చ॥గ॥లు 205-26 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఫ్లాట్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 23 & 24, దక్షిణం: 50 అడుగుల రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం. 21, పడమర: ఇతరుల ఖాళీ ప్రదేశం. | | | | |
| 8 | 1. శ్రీ ఐలేని సంతోష్ రెడ్డి ...రుణగ్రహీత, 2. శ్రీ రామచంద్రా రెడ్డి ఇలనాని, ....సహ-రుణగ్రహీత, ఇం.నెం. 8-15/డి, మల్యాపూర్, కరీంనగర్, మల్యాపూర్, మెట్రో, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505451 ఇంకా ఇక్కడ కూడా శ్రీ ఐలేని సంతోష్ రెడ్డి, శ్రీ రామచంద్రా రెడ్డి ఇలనాని, సర్వే నెం. 55, ఫ్లాట్ నెం. 3, మల్యాపూర్, కరీంనగర్-505451, మల్యాపూర్, కరీంనగర్-505451, మెట్రో, కరీంనగర్, తెలంగాణ, ఇండియా-505451. రుణ ఖాతా నెం. AP/WGL/KRNR/A000000041. | 05-06-2024 మరియు రూ. 22,55,552/- (రూపాయలు ఇరవై రెండు లక్షల యాభై ఐదు వేల ఐదు వందల యాభై రెండు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 14-09-2024<br>24-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 24,62,981/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల ఎనభై ఒక్కటి మాత్రమే) | రూ. 45,39,000/-<br>బయానా (ఇఎండి) రూ. 4,53,900/- | 18-08-2025<br>బయానా చివరి తేది: 04-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 06-సెప్టెంబర్-2025న 11.00 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్:** జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ మరియు సబ్ జిల్లా గంగాధర అధికార పరిధి మరియు కరీంనగర్ జిల్లాప్త, కొత్తపల్లి (హెచ్) మం॥, మల్యాపూర్ జి.పి వద్ద సర్వే నెం. 155లో ఫ్లాట్ నెం. 3 భాగములోని మొత్తం ఏరియా 121.00 చ॥గ॥లు లేదా 101.64 చ॥మీ॥లు గల 992.18 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా కలిగి ఆర్‌సిసి సగం పూర్తైన గృహము (ప్రస్తుతం ఇం.నెం. కేటాయించలేదు) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 50 అడుగుల రోడ్డు, పడమర: ఇ. ప్రవీణ్‌కు అమ్మబడిన అమ్మకందారు యొక్క ఫ్లాట్ నెం. 3 భాగములో కొత్తగా నిర్మించిన సగం పూర్తైన ఇల్లు (నంబరు కేటాయించలేదు), ఉత్తరం: ఫ్లాట్ నెం. 2, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు. | | | | |
| 9 | 1. శ్రీ బురుజికింది హన్మాండ్లు గౌడ్ (మరణించినారు) ...రుణగ్రహీత, 2. శ్రీమతి బురుజికింది శ్రీలత ....సహ-రుణగ్రహీత, ఇం.నెం. 21-1-72/3/1, శారదా నగర్, గోదావరిఖని, శారదానగర్, గోదావరిఖని, అర్బన్, రామగుండం, తెలంగాణ, ఇండియా-505209. రుణ ఖాతా నెం. AP/WGL/KRNR/A000000003 & AP/WGL/KRNR/A000000448 | 17-09-2024 మరియు రూ. 20,79,751/- (రూపాయలు ఇరవై లక్షల డెబ్బై తొమ్మిది వేల ఏడు వందల యాభై ఒక్క మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 21-12-2024<br>24-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 47,64,921/- (రూపాయలు నలభై ఏడు లక్షల అరవై నాలుగు వేల తొమ్మిది వందల ఇరవై ఒక్కటి మాత్రమే) | రూ. 57,30,400/-<br>బయానా (ఇఎండి) రూ. 5,73,040/- | 18-08-2025<br>బయానా చివరి తేది: 04-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 06-సెప్టెంబర్-2025న 11.00 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్:** సర్వే నెం. 104 లో 212.00 చ॥గ॥లు దానికి సమానమైన 177.44 చ॥మీ॥ల విస్తీర్ణములో గల 1200.00 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా గల ఆర్.సి.సి. రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు 12000.00 చ॥అ॥ల ఆర్.సి.సి. రూఫ్ మొదటి అంతస్తులలో గల ఆర్.సి.సి. రూఫ్ గృహము మున్సిపల్ ఇం.నెం. 21-1-72/3/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రాజయ్య యొక్క ఇంటి నెం. 21-1-72/3, దక్షిణం: సత్యనారాయణ యొక్క ఖాళీ ప్రదేశము, తూర్పు: శ్రీనివాస్ యొక్క ఖాళీ ప్రదేశం, పడమర-40'-0" వెడల్పు రోడ్డు. | | | | |
| 10 | 1. శ్రీ గీకురు స్వామి ...రుణగ్రహీత, 2. శ్రీమతి గీకురు పద్మ ....సహ-రుణగ్రహీత, 3. శ్రీ గీకురు సాగర్ ....సహ-రుణగ్రహీత, ఇం.నెం. 2-45/2,కుచనపల్లి, హుస్నాబాద్, కరీంనగర్, హుస్నాబాద్, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా-505467. రుణ ఖాతా నెం. AP/WGL/KRNR/A000000309 | 21-11-2024 మరియు రూ. 7,46,925/- (రూపాయలు ఏడు లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల ఇరవై ఐదు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 17-02-2025<br>24-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 7,68,549/- (రూపాయలు ఏడు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల నలభై తొమ్మిది మాత్రమే) | రూ. 19,34,000/-<br>బయానా (ఇఎండి) రూ. 1,93,400/- | 18-08-2025<br>బయానా చివరి తేది: 04-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 06-సెప్టెంబర్-2025న 11.00 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్:** రిజిస్ట్రేషన్ జిల్లా సిద్దిపేట మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హుస్నాబాద్ అధికారపరిధిలో, కుచ్చనపల్లి జిపి పరిధిలో, హుస్నాబాద్ మం॥ మరియు జిల్లా, కుచ్చనపల్లి గ్రా॥ వద్ద 330 చ॥గ॥లు లేదా 275.88 చ॥మీ॥ల (ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా 48.33 చ॥గ॥లు లేదా 435 చ॥మీ॥లు) విస్తీర్ణములో గల ఇం.నెం. 2-45/1 యావదాస్తి. ఆస్తి యొక్క సరిహద్దులు: తూర్పు: రేగొండ రోడ్డు, పడమర: మడప ప్రేమల యొక్క ఖాళీ భూమి, ఉత్తరం: చెడమకి వెంకటయ్య యొక్క ఇల్లు, దక్షిణం: తెల్లపల్లి సుబాష్ యొక్క ఇల్లు. | | | | |
| 11 | 1. శ్రీ దాసరి శ్రీకాంత్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి దాసరి బాలామణి ....సహ-రుణగ్రహీత, ఇం.నెం. 4-30, గొల్లపల్లి, సిరిస్లి, గొల్లపల్లి, అర్బన్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా-505305. రుణ ఖాతా నెం. AP/KRM/VMLD/A000000141 & CO/CPC/CPCO/A000000245 | 27-11-2024 మరియు రూ. 11,05,419/- (రూపాయలు పదకొండు లక్షల ఐదు వేల నాలుగు వందల పంతొమ్మిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 12-03-2025<br>24-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 11,65,239/- (రూపాయలు పదకొండు లక్షల అరవై ఐదు వేల రెండు వందల ముప్పై తొమ్మిది మాత్రమే) | రూ. 17,09,300/-<br>బయానా (ఇఎండి) రూ. 1,70,930/- | 18-08-2025<br>బయానా చివరి తేది: 04-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 06-సెప్టెంబర్-2025న 11.00 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్:** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మం॥, గొల్లపలిల వి/ఓ. వద్ద భూమి విస్తీర్ణము 68.37 చ॥గ॥లు (ప్రభావిత ఏరియా 9.33 చ॥గ॥లు) మొత్తం భూమి విస్తీర్ణము 77.70 చ॥గ॥లు లేదా 64.96 చ॥మీ॥ల విస్తీర్ణములో గల గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 394.42 చ॥అ॥లలో కొత్తగా నిర్మిస్తున్న ఆర్‌సిసి ఇం.నెం. 4-30 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: జి.పి రోడ్డు, గొల్లపల్లి నుండి రాజన్నపేట గ్రా॥, పడమర: దాసరి ఎల్లయ్య యొక్క ఇల్లు, ఉత్తరం: దాసరి శ్రీనివాస్ యొక్క ఖాళీ ప్రదేశం, దక్షిణం: దాసరి ఎల్లయ్య యొక్క ఖాళీ ప్రదేశం. | | | | |
| 12 | 1. శ్రీ తోడేటి అనిల్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి గాలి పద్మ ....సహ-రుణగ్రహీత, 3. శ్రీ తోడేటి పోచయ్య ....సహ-రుణగ్రహీత, ఇం.నెం. 2-92/7, కమాన్‌పూర్, కరీంనగర్ రూరల్, కరీంనగర్, తెలంగాణ-505001. రుణ ఖాతా నెం. AP/WGL/KRNR/A000000502 & CO/COF/CPOF/A000003179 | 22-11-2024 మరియు రూ. 9,59,149/- (రూపాయలు తొమ్మిది లక్షల యాభై తొమ్మిది వేల నూట నలభై తొమ్మిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 18-02-2025<br>24-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 9,93,389/- (రూపాయలు తొమ్మిది లక్షల తొంబై మూడు వేల మూడు వందల ఎనభై తొమ్మిది మాత్రమే) | రూ. 17,55,400/-<br>బయానా (ఇఎండి) రూ. 1,75,540/- | 18-08-2025<br>బయానా చివరి తేది: 04-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 06-సెప్టెంబర్-2025న 11.00 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్:** జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా గంగాధర అధికార పరిధిలో, కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మం॥, కామనూర్ వి/ఓ వద్ద మొత్తం భూమి 217.00 చ॥గ॥లు లేదా 181.43 చ॥మీ॥ల విస్తీర్ణములో గల 657.94 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా కలిగి భూమి మరియు ఆర్‌సిసి భవనము ఇం.ఎం. 2-92/7 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: తోడేటి అంజయ్య యొక్క ఇల్లు, ఇం.నెం. 2-92/8, పడమర: తోడేటి మల్లయ్య యొక్క ఇల్లు, ఇం.నెం. 2-92/6, ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: కాంపెల్లి రాజయ్య యొక్క వ్యవసాయ భూమి. | | | | |
| 13 | 1. శ్రీ వెలిశాల తిరుపతి ...రుణగ్రహీత, 2. శ్రీమతి వెలిశాల శ్రీలత ....సహ-రుణగ్రహీత, ఇం.నెం. 3-3-26, పాత బస్టాండ్, సిరిసిల్ల, సిరిసిల్ల, అర్బన్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా-505301. రుణ ఖాతా నెం. AP-KRM-VMLD-A000000128 | 24-12-2024 మరియు రూ. 7,21,719/- (రూపాయలు ఏడు లక్షల ఇరవై ఒక్క వేల ఏడు వందల పంతొమ్మిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 11-04-2025<br>24-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 7,58,175/- (రూపాయలు ఏడు లక్షల యాభై ఎనిమిది వేల నూట డెబ్బై ఐదు మాత్రమే) | రూ. 19,54,300/-<br>బయానా (ఇఎండి) రూ. 1,95,430/- | 18-08-2025<br>బయానా చివరి తేది: 04-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 06-సెప్టెంబర్-2025న 11.00 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల మున్సిపాలిటీ, సంజీవయ్య నగర్ ప్రాంతం వద్ద సర్వే నెం. 1484లో మొత్తం భూమి 88.34 చ॥గ॥లు లేదా 73.90 చ॥మీ॥ల విస్తీర్ణములో గల గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 357.25 చ॥అ॥లు & మొదటి అంతస్తు ఫ్లింత్ ఏరియా 357.25 చ॥అ॥లలో కొత్త నిర్మిస్తున్న ఆర్.సి.సి. గృహము (ఇం.నెం. కేటాయించలేదు) యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: సంజీవయ్య యువజన సంఘం, పడమర: 25"-0' వెడల్పు రోడ్డు, ఉత్తరం: మల్యాల సునీతయొక్క ఇం.నెం. 2-6-11/బి/1, దక్షిణం: మాలోతు సుజాత యొక్క ఖాళీ ప్రదేశం. | | | | |
| 14 | 1. శ్రీ విద్యాసాగర్ చిందం ...రుణగ్రహీత, 2. శ్రీమతి ప్రణీత చిందం ....సహ-రుణగ్రహీత, ఇం.నెం. 2-184/1, గర్షకుర్తి, గంగాధర, కరీంనగర్, గర్షకుర్తి, వెంకటేశ్వర టెంపుల్ రోడ్డు దగ్గర, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా-505445. రుణ ఖాతా నెం. AP-KRM-VMLD-A000000090 & AP/KRM/VMLD/A000000144 | 31-12-2024 మరియు రూ. 9,24,048/- (రూపాయలు తొమ్మిది లక్షల ఇరవై నాలుగు వేల నలభై ఎనిమిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 11-04-2025<br>24-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 9,02,141/- (రూపాయలు తొమ్మిది లక్షల రెండు వేల నూట నలభై ఒక్కటి మాత్రమే) | రూ. 17,97,700/-<br>బయానా (ఇఎండి) రూ. 1,79,770/- | 18-08-2025<br>బయానా చివరి తేది: 04-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 06-సెప్టెంబర్-2025న 11.00 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** యుఎల్‌బి పేరు: గ్రామ పంచాయితీ ఎస్ఆర్ఓ: గంగాధర వార్డ్: జిల్లా: కరీంనగర్ ప్రాంతం: 2-184/1, బ్లాక్: డోర్ నెం. 2-184/1, విస్తీర్ణం: 179.90 చ॥గ॥లు, బిల్టప్ ఏరియా: 1006.50 చ॥అ॥లు. సరిహద్దులు: తూర్పు: రోడ్డు - రోడ్డు, పడమర: అంకలపు నారాయణ యొక్క ఇల్లు, ఉత్తరం: ఎండి నజీర్ యొక్క ఇల్లు, దక్షిణం: చిందం శ్రీనివాస తూర్పు ఇల్లు . | | | | |

**ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు: 1.** ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రికోర్స్ లేని ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. **2.** ఆస్తి/ఆస్తుల వివరాలు ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా వదిలివేయుటకు బాధ్యత వహించరు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. **3.** సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు అది సెక్యూర్డ్ క్రెడిటార్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిలు గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. **4.** వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఇ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. **5.** బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. **6.** వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం. 68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గురుగావ్, హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)ను సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి కృష్ణ, మొబైల్: 9948182222. ఇమెయిల్: andhra@c1india.com, **7.** ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. **8.** ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తి గల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో 04-సెప్టెంబర్-2025 లేదా అంతకు ముందు చెల్లించాలి. **9.** ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారం (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, అధీకృత అధికారి హెచ్‌హెచ్‌ఎఫ్, ప్రాంతీయ కార్యాలయం: నెం. హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001 అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో 04-సెప్టెంబర్-2025న మ. 03.00 గం॥లోగా సమర్పించాలి. సీల్డ్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ -లోన్ ఖాతా నెం. (పైన పేర్కొన్న విధంగా) కోసం" అని వ్రాయాలి. **10.** బయానాతో బిడ్డను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్డను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్డను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటార్‌తో పేర్కొన్న ఇఎండిని చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఇ ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. **11.** అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం ఆటోమేటిక్‌గా ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడుతుంది. **12.** ఒకసారి వేసిన బిడ్డను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. **13.** ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, కె శంకర్, హిందూజ హౌసింగ్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం నెం. 8-4-238/6, 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-5 05001 మరియు సర్వీసు ప్రొవైడర్ ఇద్దరికీ ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. **14.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/ RTGS/చెక్ ద్వారా హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున చెల్లించాలి. **15.** విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్దిష్ట సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్ళీ అమ్మకానికి ఉంచబడుతుంది. **16.** విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. **17.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయం నుంచి) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికెట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. **18.** అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/పంచాయితీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు చేయాలి. **19.** మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. **20.** రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. **21.** అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లలో ప్రదర్శించబడుతుంది. **22.** అధీకృత అధికారి నిర్ణయం తుదిగా ఉంటుంది, దానికి కట్టుబడి ఉండాలి మరియు ప్రశ్నించు వీలులేనిది. **23.** బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లు అందరు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. **24.** మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారి శ్రీ కె. శంకర్, మొబైల్ నెం. 9676399441 & 9704128567ను సంప్రదించవలెను. **25.** ఈ ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.


ప్రదేశం: కరీంనగర్, తేది: 02.08.2025 — (అధీకృత అధికారి), శ్రీ కె. శంకర్-హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**ప్రత్యేక సూచనలు/హెచ్చరిక:** చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైన లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటికి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించబడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.


# చెట్లతోనే మనుగడ సాధ్యం

### గాలి స్వచ్ఛంగా ఉంటేనే ఆరోగ్యకరం
### రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** నేటి బాలలే రేపటి భావితరాల పౌరుల తరహాలోనే ఈనాటి మొక్కలే రేపటి భారీ వృక్షాలని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో ఏకో పార్కులో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఆర్ పి ఎఫ్ 39 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ కుమార్, టి జి ఎస్ పి 5 వ బెటాలియన్ కమాండెంట్ సుబ్రమణ్యం, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ఆమె వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 25 వేల మొక్కలు నాటాలని లక్ష్యంతో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ములుగు జిల్లా పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని పర్యటక ప్రాంతంతో పాటు దట్టమైన అడవులు ఉండటం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. స్వచ్ఛమైన గాలి ద్వారా వారి ఆయుష్ పెరుగుతుందని,




అడవులను కాపాడే విషయంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ములుగు జిల్లాను అడవి జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఏ పి డి వెంకటనారాయణ, ఎఫ్ ఆర్ ఓ లు, ఎఫ్ డి ఓ లు, రేంజర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**రెండు పంటలకు సాగునీరు అందిస్తాం....మంత్రి సీతక్క**

రాష్ట్రంలోని రైతుల కోసం సాగునీటి వనరుల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సులోని నీటిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ఆమె పంట కాలువలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రామప్ప నుండి లక్నవరం వరకు నీటి కాలువను ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా రైతులకు ఏడాదిలో రెండు పంటలకు నీరు అందించే అవకాశం ఏర్పడుతుందని వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రంగాల్లో కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా మంజుల యాదవ్

**నిజామాబాద్ (ప్రతినిధి, ఆగష్టు 1 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షురాలిగా మంజుల యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా యాదవ సంఘం సర్వసభ్య సమావేశం నగరంలోని ఇంద్రపురిలో గలజిల్లా యాదవ సంఘంలో 11 తర్పల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ సంఘాల అధ్యక్షులు. మండలాల కార్యవర్గ సభ్యు లు అధిక సంఖ్యలో హాజరై నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు.జిల్లా యాదవ సంఘం అధ్యక్షురాలుగా దండమోని మంజుల యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బండారి కిషోర్ యాదవ్, నాగుల రవి యాదవ్, నాగుల



రవి యాదవ్, ఉప్పల దేవేందర్ యాదవ్, మేక చంద్రయ్య యాదవ్, రవీందర్ యాదవ్, అశోక్ యాదవ్, లక్ష్మీయాదవ్. రాధా జగన్ యాదవ్,గంగాధర్ శ్రీనివాస్ యాదవ్, మల్లయ్య యాదవ్, సంజు యాదవ్ వివిధ మండల అధ్యక్షులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నికైన మంజుల యాదవ్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంజుల యాదవ్ మాట్లాడుతూ, జిల్లాలో యాదవుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని ఆమె వెల్లడించారు. తనపై ఎంతో నమ్మకంతో అధ్యక్ష పదవిని ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. యాదవ కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు పాటుపడతానన్నారు.

## లక్ష్యంతో చదివితే విజయం మీ సొంతం

### అకాడమీ ఎక్సెన్స్ అవార్డు కార్యక్రమంలో ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 1 (నినాదం):** తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు రమావత్ లాల్ సింగ్ ఆధ్వర్యంలో పదవ తరగతి , ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 2024-25 అకాడమీ ఎక్సెన్స్ అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా ఎసిపి రాజా వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్యంతో చదివితే విజయం మీ స్వంతం అవుతుందని, ఉద్యోగం రాకపోతే నిరాశ చెందకుండా స్వయం ఉపాధి కల్పించేలా కంపెనీలు పెట్టాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. యువత డ్రగ్స్ దూరంగా ఉండాలని సూచించారు. అతిథులు డిఐఈఓ రవి కుమార్, డి.ఇ.ఓ అశోక్, బిసిడబ్ల్యూ నర్సయ్య , జిజి కళాశాల ప్రిన్సిపాల్ రాం మోహన్ రెడ్డి, అడ్వకేట్ ఆశ నారయణ, మాట్లాడుతూ సాధారణ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక విద్యార్థి సంఘ సభ్యులను అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి టీవియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్ మాట్లాడుతూ అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఈ అకాడమీ ఎక్సెన్స్ అవార్డు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీవియువి జిల్లా కన్వీనర్ అజయ్, , సుభాష్, పవన్, సాయి సోను, సాయి తేజ, సతీష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల కృషి ఫలితంగానే ఇంజనీరింగ్ కళాశాల

### జనహిత పాదయాత్రను జయప్రదం చేయండి

### పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, నుడా చైర్మన్ కేశ వేణు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 1( నినాదం) :** జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరులో జిల్లా నేతల విశేష కృషి,పార్టీ అనుబంధ సంఘాలైన యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ విద్యార్థి సంఘాల పోరాటం అమోఘమని పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, నుడా చైర్మన్ కేశ వేణు, పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు రామకృష్ణ లు అన్నారు.శుక్రవారం జిల్లా కాంగ్రెస్ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాకు సాంకేతిక కళాశాల మంజూరు చేయడం ప్రశంసనీయమని, దీని ద్వారా జిల్లా విద్యార్థులకు ఎంతో లబ్ది చేకూతుందన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరి కి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, సుదర్శన్ రెడ్డి,భూపతిరెడ్డి లు ముఖ్యమంత్రి దగ్గర పట్టుబట్టి సాధించారని అన్నారు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు..జిల్లాలో విద్య రంగాన్ని అభివృద్ధి పరచడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందన్నారు. రానున్న రోజులలో అగ్రికల్చర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జిల్లాలో రెండు రోజులపాటు జనహిత పాదయాత్ర చేపడుతున్న రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ల నేతృత్వంలో అర్మూర్‌లో జరిగే పాదయాత్రకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బట్టు వేణు రాజ్, సాయిలు, ఉల్లెంగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలుచేయాలి

### సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది

### ప్రజా సమాచార అధికారి ఆర్టిఐపై సంపూర్ణ అవగాహన కలిగిఉండాలి

### సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ అనుదీప్



**ఖమ్మం, ఆగస్టు01(నినాదం):** జిల్లాలో ఆర్టిఐ చట్టాన్ని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సమాచార హక్కు చట్టం కమీషనర్ లు పీ.వీ. శ్రీనివాసరావు, భూపాల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి నేడు సమాచార హక్కు చట్టం కమిషనర్ లు ఖమ్మం జిల్లాలో పర్యటించి పెండింగ్ ఆర్టిఐ దరఖాస్తులపై సమీక్షించి, చట్టంపై అవగాహన కల్పించారని కలెక్టర్ తెలిపారు.ఆర్టిఐచట్టంపై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని ఆర్టిఐ కమీషన్ లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు, బాధ్యతలు చట్ట పరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఆర్టిఐ కమీషనర్లు అందించిన సూచనలు, సలహాలను ఖమ్మం జిల్లాలోని ప్రజా సమాచార అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, చిన్న చిన్న కారణాల వల్ల సమాచారం ఇవ్వని కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూలి రెండు సంవత్సరాలకు పైగా ఆర్టిఐ కమీషన్ లేని కారణంగా 15 వేలకు పైగా కేసులు పెండింగ్ పడ్డాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమీషన్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోజ్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారత దేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు. మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానానికి చేరుకోవాలని మన దేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రధమంగా సమాచార హక్కు చట్టం అమలు చేసే దిశగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ భూపాల్ మాట్లాడుతూలి ఆర్టిఐ చట్టం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళేందుకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 2005లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో తీసుకొని వచ్చిందని అన్నారు. ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా, ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం ప్రకారం ఆర్టిఐ కమీషన్ వారిపై చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు.అనంతరం ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసారు. అనంతరం ఆర్టిఐ కమిషనర్లు వివిధ శాఖలలో ఉన్న పెండింగ్ కేసులపై శాఖ అధికారుల నుండి అప్పీలను స్వీకరించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో విస్తృతంగా పర్యటించిన ట్రైనీ కలెక్టర్



**మణుగూరు, ఆగస్టు 1(నినాదం):** మణుగూరు మండలంలో శిక్షణలో ఉన్న ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ శుక్రవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. శిక్షణలో భాగంగా ప్రతినిత్యం తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్నారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో పలు అభివృద్ధి పనులపై రికార్డులను తనిఖీ చేస్తున్నారు. అలాగే మణుగూరు మండలం కట్టుమల్లారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పెంచుతున్న మొక్కలను పరిశీలించి వాటి పోషణ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు సమక్షంలో రికార్డులను పరిశీలించి పెండింగ్లో ఉన్న పనులను త్వర త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పేద ప్రజలకు అందే బియ్యం పథకాన్ని స్థానిక తహసిల్దార్ అద్దంకి నరేష్ సమక్షంలో రికార్డులను పరిశీలించి, మండలంలో పలు రేషన్ షాపులను రికార్డులను పరిశీలించి బియ్యం నిల్వలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మండలంలో అనేక మారుమూల ప్రాంతాల్లో నిర్మిస్తున్న సిసి రోడ్లు నిర్మాణం వాటి పనితీరుపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలో ముత్యాలమ్మ నగర్ ని గ్రామపంచాయతీలో నివసిస్తున్న మదీనా నగరం గ్రామానికి మంజూరైనటువంటి సిసి రోడ్లను త్వరగా వేయించాలని ట్రైని కలెక్టర్ సౌరబ్ శర్మ మండల పరిషత్ అధికారి శ్రీనివాస్ కి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గతంలో మంజూరైన రోడ్లను ఇతర ప్రాంతాలకు తరలించి మాకు రోడ్డు సౌకర్యం లేకుండా చేసినట్లు ట్రైనింగ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

## 'తెయూ'ను ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చడమే కాంగ్రెస్ లక్ష్యం

### తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పంచరెడ్డి చరణ్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 1 (నినాదం) :** ఉమ్మడి జిల్లాల ఎడ్యుకేషనల్ హబ్ గా విశ్వవిద్యాలయాన్ని మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పంచరెడ్డి చరణ్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంచరెడ్డి చరణ్ మాట్లాడుతూ దశాబ్ద కల ఉమ్మడి నిజామాబాద్ ప్రజల వాంఛ అయినటువంటి విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు పట్ల సీఎం రేవంత్ రెడ్డికి అలాగే విశ్వవిద్యారానికి ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేపించడంలో కీలక పాత్ర పోషించిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మొదటి నుండి జిల్లాలో ఉన్నత విద్య అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను స్థాపించిందని అందులో భాగంగా జిల్లాకు మెడికల్ కాలేజ్ తో పాటు జిల్లాలో తెలంగాణ విశ్వవిద్యాలయం స్థాపించిందని ఆయన అన్నారు. 2006లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటైన తెలంగాణ విశ్వవిద్యాలయం 2014 వరకు అభివృద్ధిలో పరుగులు పెట్టిందని కానీ 2014 నుండి దాదాపు పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోకుండా పోయిందని, మళ్లీ ఇప్పుడు వచ్చిన ప్రజా ప్రభుత్వంలో విశ్వవిద్యాలయం లో అభివృద్ధి కి అడుగులు పడుతున్నాయని అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాలలో మంజూరు చేసిందని ఆయన అన్నారు. తాము ఎన్ఎస్ యు ఐ విద్యార్థి విభాగంలో పని చేసినప్పటి నుండి విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు విశ్వవిద్యాలయానికి కావాల్సిన మౌలిక సదుపాయాల పట్ల నూతన కోర్సుల ఏర్పాటు బడ్జెట్ లో కేటాయింపులు నూతన భవనాల నిర్మాణం వంటి వాటిని ఎప్పటికప్పుడు ఎన్ ఎస్ యు ఐ విభాగం పక్షాన ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,కి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి , షబ్బీర్ అలీకి తెలియజేస్తుండే వారమని దాంతో వారు స్పందించి విశ్వవిద్యాలయం అభివృద్ధికి తోడ్పడ్డారని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా విశ్వవిద్యాలయానికి బడ్జెట్ కేటాయింపులలో నిధులు పెంచడంతోపాటు విశ్వవిద్యాలయం సర్వతోముఖాభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ.వీ.యు.వి కార్యనిర్వహక అధ్యక్షుడు లాల్ సింగ్, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు జైత్ రామ్, టి ఎస్ ఎఫ్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నగర అధ్యక్షుడు అష్రఫ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, మీరాన్ అలీ, అజయ్ ,సుభాష్ ,కౌశిక్ సాయి ,తేజ ,పవన్, సాయి ,సోను ,అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు సాధనకై 72 గంటల దీక్షను విజయవంతం చేయాలి

### యూపీఎఫ్ జాగృతి నేతలు



**నిజామాబాద్ ప్రతినిధి,అగస్టు 1 (నినాదం) :** బీసీ బిల్లు సాధనకై జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్వహించ తలపెట్టిన 72 గంటల దీక్షను విజయవంతం చేయాలని యూపీఎఫ్ జాగృతి నిజామాబాద్ నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో దీక్షకు సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 4, 5, 6, 7 తేదీలలో హైదరాబాద్ లో ఇందిరా పార్కు వద్ద ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని దీక్ష తలపెట్టారని,దీక్షను విజయవంతం చేయలని, యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు ,జాగృతి అధ్యక్షులు సాల్వా చారి,అవంతి కుమార్, డా.శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల బోనమెత్తుకున్న బహుజన బతుకమ్మ కవితమ్మ అని, సామాజిక ఉద్యమాల్లో సామాజిక అంశాల పట్ల తెలంగాణ జాగృతి ఆవిర్భావం నాటి నుండే కవిత అగ్ర భాగాన నిలబడ్డారని, గతంలో అనేక అంశాలపై జాగృతి ఆధ్వర్యంలో పోరాడారని, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న అంశంపై నోరు మెదపడం లేదని, తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కవిత అన్ని జిల్లాల్లో బీసీ కులాలతో రౌండ్ టేబుల్ సమావేశాలు, అనేక ధర్నాలు,బిసి మేధావులతో సమావేశాలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేషన్ కమిటీకి సమగ్ర నివేదికను సైతం అందజేయడం వల్లనే ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అంశంపై చలనం వచ్చిందన్నారు. ఒకవైపు పార్లమెంటుకు బిల్లును పంపి మరొకవైపు ఆర్డినెన్సు ద్వారా రిజర్వేషన్లు అమలు చేస్తామనడలంలో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, రెండు జాతీయ పార్టీలు కలిసి బీసీల పట్ల ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నాయని అన్నారు. తక్షణమే బీసీలకు 42 శాతం రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ తో కవిత ఆధ్వర్యంలో 72 గంటల నిరాహార దీక్షను చేయనున్నారని, ఈ దీక్షను విజయవంతం చేయడానికి నిజామాబాద్ జిల్లా నుండి పెద్ద ఎత్తున బిసి కులాలకు సంబంధించిన నాయకులు, పూలే ఫ్రెంట్ నాయకులు, తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు దర్శనం దేవేందర్, తెలంగాణ శంకర్, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి భరద్వాజ్, నాయకులు పంచ రెడ్డి మురళి, హరీష్ యాదవ్, ఆకాష్, శోభ, సరిత, రేఖ, రాణి,సంతోష్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అజయ్, నాయకులు చంద్రకాంత్, మీసాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవాసి ప్రజావాణిలో వినతిపత్రాలు ఇవ్వొచ్చు

### 150 గల్ఫ్ బాధితులకు 5 లక్షలు చొప్పున ఇచ్చాం

### గల్ఫ్, ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యులు, రూరల్ ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్ట్ 1 (నినాదం) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గల్ఫ్ కార్మికులకు, ఎన్నారైలకు ఎటువంటి సమస్య వచ్చినా, కష్టాలు ఏర్పడ్డ హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రవాసి ప్రజావాణిలో చెప్పుకోవచ్చని గల్ఫ్, ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యులు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొన్ని రోజులలోనే గల్ఫ్ బాధితులను ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవాసి ప్రజావాణి ఏర్పాటు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రవాసి ప్రజావాణి ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ప్రవాసి ప్రజావాణి అడ్వైజరి కమిటీ సభ్యులు రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. హైదరాబాద్ బేగంపేటలోని ప్రజా భవన్ లో శుక్రవారం జరిగిన ప్రవాసి ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని గల్ఫ్ యూకే, ఆస్ట్రేలియా ప్రవాసి కుటుంబాలను కలుసుకొని వారి సమస్యలను అడిగి డాక్టర్ భూపతి రెడ్డి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ ఎంబాసిలతో మాట్లాడి ఇప్పటివరకు 150 మంది మృతదేహాలను తెప్పించి వారి కుటుంబాలకు ఐదు లక్షల చొప్పున ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందని అన్నారు. అలాగే గల్ఫ్ నుంచి వచ్చిన మృతదేహాలకు శంషాబాద్ విమానాశ్రయం నుండి వారి స్వగ్రామం వరకు ఉచిత అంబులెన్స్ రవాణా ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే నిజామాబాద్ జిల్లాలో ఆరు ప్రాంతంలో జరుగుతున్న పాదయాత్రలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు 150 మంది గల్ఫ్ బాధితులను స్వయంగా కల్పిస్తామని అన్నారు. గల్ఫ్ ఎన్నారై ప్రవాస ప్రజావాని చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి తో గల్ఫ్ బాధితుల గురించి సమావేశమై పలు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వజరీ కమిటీ వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి, సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి, సిస్టర్ లిజీ జోసఫ్,ఎన్నారైలు రంగుల సుధాకర్ గౌడ్, గుండెటి గణేష్, అమరేందర్ బొజ్జ, లక్ష్మణ్ యాదవ్, వలస కార్మికుల హక్కుల నాయకులు బిఎల్ రవీంద్రనాథ్, భార్గవి, ప్రజావాణి నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతో గోవుల సంరక్షణ



**చింతపల్లి, ఆగస్టు1( నినాదం):** గోవులలో నులి పురుగులను నివారించడం ప్రధానమని గోమిత్ర నియోజకవర్గ సూపర్వైజర్ నడ్డి బాలరాజ్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో ఉన్న గోశాలను శుక్రవారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులు వాటి దూడలను నులిపురుగుల బారి నుంచి రక్షించినట్లయితే ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. నులిపురుగుల నివారణతో గోశాలలో ఆరోగ్యవంతమైన గోవులు అభివృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. అనంతరం సాయిబాబా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుర్మపల్లి క్లస్టర్ మైత్రి ఆరెకంటి మురళి, వింజమూరు గ్రామం క్లస్టర్ జర్పుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ ప్రత్యేక అధికారి సందర్శన



**మహాదేవపూర్ ఆగస్టు 1 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎస్టి బాలికల వసతిగృహం, పాఠశాల కాంప్లెక్స్, ఆసుపత్రులను క్లస్టర్ ప్రత్యేక అధికారి డి ఎఫ్ ఓ నవీన్ రెడ్డి సందర్శించారు. వసతి గృహంలో బాలికలకు కావలసిన వసతులు, పాఠశాల ఆవరణను, ఆస్పత్రి మీ సందర్శించి కావలసిన వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం డ్రై డే సందర్భంగా పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు . ఆయన వెంట మండల క్లస్టర్ ప్రత్యేక అధికారి కిరణ్, ఎం పి ఓ ప్రసాద్, గ్రామ కార్యదర్శి కల్పన, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖిల్లా రోప్ వేతో పర్యాటక అభివృద్ధి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం, ఆగస్టు 01(నినాదం):** ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మించడంతో పర్యాటకంగా జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు భూ నిర్వాసితులకు శుక్రవారం పట్టాలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఖమ్మం ఖిల్లా కు రోప్ వే ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బల్లెపల్లి వద్ద మంచి విలువైన భూమి పట్టాలను పరిహారంగా అందిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు ఉన్నారు.

## జర్నలిస్టు రఘు కుటుంబానికి ఆర్థికసాయం

### రూ.50వేలు ఆర్థిక సహాయం అందించిన జిల్లా మాదిగ జర్నలిస్టులు

### మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా కుటుంబసభ్యులకు అందజేత



**కోదాడ,ఆగస్టు 1 (నినాదం):** కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా మాజీ అధ్యక్షుడు, మాదిగ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. రఘు మృతి అత్యంత బాధాకరమన్నారు.సూర్యాపేట జిల్లా మాదిగ జర్నలిస్టులు 50వేల రూపాయలను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా రఘు భార్య పడిశాల మౌనికాకు శుక్రవారం అందజేశారు.ఎంజెఎఫ్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంద క్రిష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఏ బి సి డి వర్గీకరణ కోసం పోరాడిన పడిశాల రఘును ఎమ్మార్పీఎస్ ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుందని రఘు కుటుంబానికి ఎమ్మార్పీఎస్ అండదండలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. రఘు భార్య మౌనికను ఆదుకునేందుకు ప్రభుత్వంతో మాట్లాడతా అంటూ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో.. ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు బంక వెంకటరత్నం, జిల్లా నాయకులు తోటపల్లి నాగరాజు, హుజూర్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోదాడ నియోజకవర్గ ఎం జె ఎఫ్ ఉపాధ్యక్షులు చీమ చంద్రశేఖర్, ఏపూరి సునీల్, బయ్యారపు రవీంద్ర, రాకేష్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం, ఆగస్టు01(నినాదం):** సంస్థాగత నియామకాల్లో భాగంగా నేడు జరుగు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నిర్వహించనున్న సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అన్నారు. జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులకు,బ్లాక్,మండల, పట్టణ, జిల్లా కాంగ్రెస్ నాయకులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశానుసారం జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులకు, జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ ఎంపిపిలు,మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రస్తుత, మాజీ కార్పొరేటర్లు,బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులకు మొదలైన వారి న్యాయమైన మరియు సమగ్ర ప్రాతిధ్యాన్ని నిర్ధారించడం కోసం శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో మీ మండలం లేదా నియోజకవర్గం నుండి బావ సారూప్యత కలిగిన నాయకులను సమీకరించడం, మీ ప్రాంతంలో ప్రజాస్వామ్య విలువలు మరియు సంగీత స్థానిక పాలనకు మార్గదర్శకుడిగా చేయగలిగిన నాయకులకు మీ ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్ నాయకత్వాన్ని ఈ చేతుల ద్వారా వినుకోవాల్సిన ఈ చారిత్రాత్మక సమావేశానికి ప్రతి ఒక్కరు తప్పక హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ కార్యనిర్వాహకులు గంటా వినయ్, రాష్ట్ర సమన్వయకర్త మహ్మద్ జావేద్ హాజరుకానున్నట్లు తెలిపారు.

# హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు

**రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టాం**

**త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు**

**గూడెం చెరువులో పెన్షన్లు అందచేసిన సిఎం చంద్రబాబు**



**కడప,ఆగస్ట్1(నినాదం):** హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం లోని గూడెం చెరువులో చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు సీఎం పింఛను అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో వెళ్లారు. అక్కడ నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టామని, త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తి చేసి చెరువులన్నీ నింపుతాం అని తెలియజేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరువు అనేదే ఉండదని, రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి కోసం యువత వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రాకూడదని, త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని, రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఎపి రూ. 14 వేలు, కేంద్రం రూ. 6 వేలు మొత్తంగా రైతులకు రూ. 20 వేలు ఇవ్వబోతున్నాం అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. ఈ సందర్భంగా జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు దిగుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురించి ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొట్టేలా వ్యవహరించిన వ్యక్తి జగన్. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలి. నాయకుడే రెచ్చగొడితే ఇక కిందిస్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు. సాక్షి పత్రికలో వచ్చిందని నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని అన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2028 డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చా. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం. వైకాపా హయాంలో ఐదేళ్ల పాటు- విధ్వంసం చేశారు.. కేంద్ర పథకాలను నిలిపివేశారు. తల్లికి వందనం హామీని నిలబెట్టుకున్నాం.. ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. అమెరికాకు గ్రాండ్ క్యానియన్‌లా మనకు గండికోట ఉంది. దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు- చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశా. హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టాం. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు- గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు అన్నారు. మంత్రి సవిత, ఎమ్మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

చేనేత మరమగ్గాలకు

# ఉచిత విద్యుత్

**ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు**

**కడప,ఆగస్ట్1(ఆర్ఎన్ఎ):** చేనేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. శుక్రవారం ఆగస్టు1 నుంచే ఉచిత విద్యుత్ అమలుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం ఇచ్చారు. మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రకటించారు. నేతన్నల ఉచిత విద్యుత్‌కు రూ.125 కోట్ల వ్యయాన్ని ఏపీ ప్రభుత్వం ఖర్చు చేయనుంది. అయితే, 50 వేల మగ్గాలు, 15 వేల మర మగ్గాలు కలిగిన కుటుంబాలకు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి చేకూరనుంది. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు దృష్టికిమంత్రి సవిత తీసుకెళ్లారు. జాతీయ చేనేత దినోత్సవానికి వారం ముందుగానే ఉచిత విద్యుత్ పథకం అమలుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చడంపై సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. కడప జిల్లాలోని జమ్మల మడుగులో శుక్రవారం సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా చేనేతల ఉచిత విద్యుత్ అమలుపై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు, వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన రాజధాని రైతు కూలీ పెన్షన్లను కూటమి ప్రభుత్వం తిరిగి మంజూరు చేసింది. ఈ సందర్భంగా కృష్ణయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు రాజధాని రైతులు పాలాభిషేకం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని రైతు కూలీ పెన్షన్లను నిలిపివేసింది. రాజధాని ప్రాంత రైతు కూలీలకు పెన్షన్లు మంజూరైన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు కూలీలు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను యథావిధిగా కొన సాగిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు చంద్రబాబు కట్టుబడి పెన్షన్లను మంజూరు చేయటం పట్ల రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై - 600 015, తమిళనాడు, భారతదేశం.
సవరణ
ఈ వార్తాపత్రికలో 31-07-2025న ప్రచురించబడిన అనుబంధం-4 స్వాధీన ప్రకటనను రెఫర్ చేస్తూ, రుణగ్రహీతల పేర్లు 1. శ్రీ నరసింహా రావు మన్నవ, (రుణగ్రహీత), శ్రీమతి యమునాంజని మన్నవ (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా సం. AP/VWD/VJDA/A000000853 కి సంబంధించి ఈ ప్రకటనలో మేము స్వాధీనత తేదీ: 30-07-2025 అని పేర్కొన్నాము, దీనిని స్వాధీనత తేదీ: 29-07-2025 అని చదువుకోవలెను మరియు 2. శ్రీ ఎస్ ఎస్ ప్రదీప్ బొమ్మకంటి, (రుణగ్రహీత), శ్రీమతి హేమరత్నం విస్సాకోటి, రుణగ్రహీత) రుణ ఖాతా సం. AP/RAJ/THRD/A000000778కి సంబంధించి ప్రకటనలో మేము స్వాధీనత తేదీ: 30-07-2025 అని పేర్కొన్నాము, దానిని స్వాధీనత తేదీ: 29-07-2025 అని చదువుకోవలెను మరియు 3. శ్రీమతి జయ లక్ష్మి అనుమోలు (రుణగ్రహీత), శ్రీ రాజా అనుమోలు, (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా సం. AP/VWD/VJDA/A000000673 కి సంబంధించి ప్రకటనలో మేము స్వాధీనత తేదీ: 27-07-2025 అని పేర్కొన్నాము, దానిని స్వాధీనత తేదీ: 29-07-2025 అని చదువుకోవలెను. సదరు నోటీసులో ప్రచురించబడిన అన్ని నిబంధనలు మరియు షరతులు యధాతథం. ఎట్టిమార్పులేదు.
సం/- అధీకృత అధికారి

## జగన్ లిక్కర్ డెన్‌ల డాన్: ఆదినారాయణ

**కడప, ఆగస్ట్ 1(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని పీ5గా భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అభివర్ణించారు. ఐదో 'పి'ని 'పవర్‌ఫుల్' అని ఆయన పేర్కొన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం గూడెం చెరువులో సీఎం చంద్రబాబు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదికలో సీఎం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ.. మంత్రి లోకేశ్‌ను తండ్రికి మించిన తనయుడంటూ సీఎం చంద్రబాబు ఎదుటే ప్రశంసించారు. ఈ క్రమంలో జగన్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. జగన్ లిక్కర్ డెన్‌ల డాన్. సూపర్ సిక్స్ పథకాలతో కడప జిల్లాలో జగన్‌కు సూపర్ చెక్ పెడతాంఅని ఆదినారాయణరెడ్డి అన్నారు. అబద్ధాలు, అసత్య ప్రచారాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు.

## కానిస్టేబుళ్ల ఫలితాలు విడుదల

**అమరావతి,ఆగస్ట్1(నినాదం):** ఏపీలో 6,100 పోలీసు కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించి తుది ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో హోంమంత్రి అనిత వీటిని విడుదల చేశారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ ఆర్.కె.మీనా పలువురు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. గండి నానాజి 168 మార్కులతో ప్రథమ స్థానంలో, జి.రమ్య మాధురి (159) రెండో స్థానంలో, మెరుగు అచ్యుతారావు(144.5) మూడో స్థానంలో నిలిచారు.

## గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం

### సిఎం శర్మతో టిటిడి ఛైర్మన్ భేటీ

**తిరుమల, ఆగస్ట్1(నినాదం):** అస్సాం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానంచర్యలు చేపట్టింది. ఈ మేరకు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మతో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు శుక్రవారం భేటీ-అయ్యారు. గువాహటిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సంబంధించి పలు కీలక అంశాలపై సీఎంతో తితిదే ఛైర్మన్ చర్చించారు. ఆలయ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. దీనికి స్పందించిన సీఎం హిమంత.. ఐదు ఎకరాల స్థలంతోపాటు- ప్రభుత్వం నుంచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. తమ రాష్ట్ర రాజధానిలో తిరుమల శ్రీవారి అద్భుతమైన ఆలయం నిర్మించాలని తితిదే నిర్ణయం తీసుకోవడం ఎంతో గొప్పగా భావిస్తున్నట్లు సీఎం అన్నారు. తితిదే ఆధ్వర్యంలో నిర్మించబోయే శ్రీవారి ఆలయం ద్వారా హిందూధర్మ పరిరక్షణ, సంప్రదాయాలు, హిందుత్వ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేసేందుకు దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## పరామర్శల పేరుతో ఉద్రిక్తతలు పెంచుతున్న జగన్: జివి

**గుంటూరు,ఆగస్ట్1(నినాదం):** పరామర్శ పేరుతో యాత్రలు, ర్యాలీలు చేపట్టి జగన్ ఉద్రిక్తతలను పెంచుతున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బందిపోటు దొంగల కంటే జగన్ ప్రమాదకరమైన వ్యక్తి అని జీవీ ఆంజనేయులు విమర్శించారు. రూ.3,700 కోట్ల అక్రమార్జన కోసం జే బ్రాండ్లు తాగించి ప్రజల ప్రాణాలు బలిగొన్నారన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో వితంతు పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడారు. అబద్ధాలు, అసత్య ప్రచారాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైకాపా మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించకుండా జైలుకెళ్లి మొసలి కన్నీళ్లా?మహిళలను కించపరిచేవాళ్లు, దూషించేవాళ్లను ప్రోత్సహించడమే జగన్ పని. ఆయన అవినీతి ఆకలి, అరాచకాల కారణంగానే ఎంపీ మిథున్‌రెడ్డి జైలు పాలయ్యారు.

## అసలు దొంగ చంద్రబాబు

**అమరావతి,ఆగస్ట్1(నినాదం):** లిక్కర్ స్కామ్ పేరుతో కూటమి ప్రభుత్వం కేసులు పెట్టి వైసీపీ నాయకులను వేధిస్తోందని ఆ పార్టీ సీనియర్ నేత సజ్జల ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు కూడా ప్రభుత్వానికే వంతపాడుతు న్నారని, లిక్కర్ కేసులో రోజుకో పిట్ట కథ చెబుతు న్నారని సజ్జల రామకృష్ణా రెడ్డి విమర్శించారు. హామీల అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజల దృష్టిని మరల్చేందుకు లిక్కర్ స్కామ్‌ను తెర మీదకు తెచ్చారని ఆరోపించారు. అసలు లిక్కర్ స్కాం ఎక్కడ జరి గిందో ఇప్పటికీ తెలియడం లేదని, లిక్కర్ స్కామ్ డబ్బులు గల్ఫ్‌లో ఉన్నాయని.. ఒకసారి ఆఫ్రి కాలో ఉన్నాయని.. మరోసారి ఎన్నికల్లో ఖర్చు పెట్టారని అంటున్నారని విమర్శిం చారు. కుంభ కోణం ఎక్కడ జరిగిందో చెప్పకుండా అరెస్టులు ఎందుకు చేస్తున్నారని సజ్జల ప్రశ్నించారు. లిక్కర్ స్కాంలో అసలు దొంగ చంద్రబాబే అని ఆరోపించారు. 2019-24 మధ్య స్కాం జరగలేదని, 2014-19 మధ్య అసలైన లిక్కర్ స్కాం జరిగిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో తెచ్చిన లిక్కర్ పాలసీతో ప్రభుత్వ ఆదాయం పెరిగిందని సజ్జల తెలిపారు.

# మహిళా ఎమ్మెల్యేను అవమానించిన వ్యక్తికి పరామర్శలా

**తప్పు చేస్తే ఖండించకుండా...**

**వెనకేసుకొస్తాం**

**జగన్ అండ్ కో రాష్ట్రానికి అవసరమా**

**జమ్మలమడుగు పర్యటనలో చంద్రబాబు**



**కడప,ఆగస్ట్1(నినాదం):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ట్రాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు.కడప జిల్లా జమ్మలమడుగులో సీఎం చంద్రబాబు శుక్రవారం పర్యటించారు. గూడెంచెరువులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాటలని జగన్ సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రసన్నని జగన్ పరామర్శించడం ఏంటనీ ధ్వజమెత్తారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలని హితవు పలికారు. నల్లపురెడ్డిని మందలించాల్సింది పోయి.. జగన్ ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. మహిళలపై ఇంకా విరుచుకుపడాలనే ధోరణిలోనే జగన్ వైఖరి ఉందని మండిపడ్డారు. నాయకుడే రెచ్చగొడితే కిందిస్థాయి నేతలు ఇష్టానుసారం మాట్లాడరా? అని చంద్రబాబు నిలదీశారు. జగన్ అండ్ కో లాంటి వ్యక్తులు రాజకీయాలకు అవసరమా? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్ చేస్తానని హెచ్చరించారు. ఇటీవల బంగారు పాళ్యంలో జగన్ పర్యటన దృశ్యాలను.. నెల్లూరులో ఆయన పర్యటనకు వచ్చినట్లు-గా చూపించారని విమర్శించారు. వితండవాదం చేయడంలో వైసీపీ నేతలు ఎప్పుడూ ముందుంటారని ఆరోపించారు. ప్రతి చోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నా యని.. తస్మాత్ జాగ్రత్త అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గూడెంచెరువు గ్రామం నుంచి ప్రజావేదిక వద్దకు ఆటోలో వెళ్లారు సీఎం చంద్రబాబు. ఈ క్రమంలో ఆటో కార్మికుడికి బాడుగ ఇవ్వగా.. చంద్రబాబుకు ఆటోవాలా పాదాభివందనం చేశారు. అనంతరం గూడెంచెరువులో సీఎం చంద్రబాబు పేదల సేవలో ప్రజావేదిక బహిరంగసభలో ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన చేసినట్లు- సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టామని చెప్పుకొచ్చారు. త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తిచేసి చెరువులన్నీ నింపుతామని స్పష్టం చేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరవు అనేదే ఉండదని వివరించారు. రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. త్వరలోనే కడప స్టీల్‌ఎ÷-లాంట్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్‌ఎ÷-లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇవ్వబోతున్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశానికి కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత, టీడీపీ ఎమ్మెల్యేలు, 4 బంగారు కుటుంబాల మార్గదర్శకులు, చేనేతలు, ప్రజలు హాజరయ్యారు.

# రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకం

**ఆటో మ్యుటేషన్ పక్రియకు శ్రీకారం**

**ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**



**విజయవాడ,ఆగస్ట్1(నినాదం):** ఆటో మ్యుటేషన్ పక్రియకు శ్రీకారంచుట్టడం ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకమయ్యా యని.. ఇదో విప్లవాత్మకమైన మార్పు అని, కొత్త విధానంలో ఒకేరోజు ఒకే చోట చాలా తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్‌తో పాటే తక్షణ మ్యుటేషన్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. రాష్ట్రంలోని 17 మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలో శుక్రవారం ఆటో మ్యుటేషన్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో కలిసి నగరం లోని గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ అవుతున్న పక్రియను పరిశీలించారు. నగరంలోని చిట్టినగర్‌కు చెందిన నంబూరు సామ్రాజ్యలక్ష్మి కొనుగోలు చేసిన రెసిడెన్షియల్ ఆస్తి రిజిస్ట్రేషన్, ఆటో మ్యుటేషన్ పక్రియను స్టెప్ 1 మొదలు స్టెప్ 7 వరకు చివరగా మ్యుటేషన్ సర్టిఫికేట్ జనరేట్ అయినంత వరకు పక్రియను పరిశీలించారు. ఇదంతా అరగంటలోనే పూర్తికావడంతో ఇరు పార్టీలు ప్రభుత్వ సేవల్లో వేగంపై ఆనందం వ్యక్తం చేశాయి. కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్రలు లబ్ధిదారుకు మ్యుటేషన్ సర్టిఫికేట్ అందజేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ఆస్తి రిజిస్ట్రేషన్ తర్వాత మునిసిపల్ రికార్డుల్లో యజమాని పేరు మారాలంటే రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత డాక్యుమెంట్లతో మునిసిపల్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవడం, అక్కడ ఆ పక్రియ పూర్తికి కూడా కొంత సమయం పట్టడం జరుగుతుండేదని.. ఇప్పుడు ప్రభుత్వం తెచ్చిన ఆటో మ్యుటేషన్ వల్ల ఆస్తి రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ కూడా పూర్తవుతుందని.. మునిసిపల్ డేటా బేస్‌లో ఆటోమేటిక్‌గా యజమాని పేరు మారిపోతుందని వివరించారు. ఆటో మ్యుటేషన్ వల్ల ప్రజలకు సమయం, డబ్బు ఆదా అవుతుందని, రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే మ్యుటేషన్ జరిగిపోతుందన్నారు. డాక్యుమెంటేషన్ వర్క్ తగ్గడమే కాకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలందుతా యన్నారు. రిజిస్ట్రేషన్, మునిసిపల్ డిపార్టుమెంట్ల డేటాబేస్ అనుసంధానంతో సరళీకృత సేవలు లభిస్తాయన్నారు. సేవలపై ప్రజలకు విశ్వాసాన్ని, సంతృప్తి స్థాయిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఆటోమ్యూటేషన్ మంచి ఉదాహరణ అని.. ఈ విధానాన్ని అందుబాటు-లో ఉంచిన గౌరవ ముఖ్యమంత్రికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఆటో మ్యుటేషన్ అనేది పట్టణ డిజిటల్ పాలనలో కీలక మైలురాయి అని.. మ్యుటేషన్ కోసం మునిసిపల్ కార్యాలయానికిగానీ వార్డు సచివాలయానికిగానీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే రిజిస్ట్రార్ కార్యాలయంలోనే మ్యుటేషన్ పూర్తవుతుందని మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. దీనివల్ల రిజిస్ట్రార్ కార్యాలయంలోనే మునిసిపల్ డేటా బేస్‌లో పేరు నమోదవుతుందని పేర్కొన్నారు. విజయవాడ అర్బన్ పరిధిలోని నాలుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ ఈ పక్రియ ప్రారంభమైందని తెలిపారు. 64 డివిజన్ల ప్రజలు అవగాహన పెంచుకొని, సద్వినియోగం చేసుకోవాలని ధ్యానచంద్ర కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిప్యూటీ- ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎ.రవీంద్రనాథ్, జిల్లా రిజిస్ట్రార్ పీవీవీ దుర్గాప్రసాద్, సబ్ రిజిస్ట్రార్లు ఎండీ ఆరిఫ్, కె.వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆర్థికస్థితి విషమంగా ఉన్నా సంక్షేమం ఆగడం లేదు

**ఏడాది పాలనలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమం**

**ఓటమి నుంచి పాఠం నేర్చుకోని జగన్**

**జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**




**కాకినాడ,ఆగస్ట్1(నినాదం):** రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి విషమంగా ఉన్న పెద్ద ఎత్తున సంక్షేమం అమలు చేస్తున్నామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏడాది పాలనలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమం చేస్తున్నామన్నారు. ఓటమి నుంచి పాటలు నేర్చుకోకుండా జగన్మోహన్ రెడ్డి అదే విధ్వంసం సృష్టిస్తున్నారన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి పర్యటనలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పై మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఒకటో తారీకు వస్తే పండగ వాతావరణం నెలకొంటుందని.. వైసీపీ పాలనలో వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచేందుకు ఐదేళ్లు పట్టిందన్నారు. జగన్ పింఛన్లు పెంచుతామని ప్రజలను మోసం దగా చేశారని..ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెట్టి 2047 కి రాష్ట్రాన్ని ప్రపంచంలోనే తెలుగుజాతిని అగ్రస్థానంలో ఉంచాలని కృషి చేస్తున్నారన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి ధ్వంసం చేయాలని ఆలోచించడం దురదృష్టకరమన్నారు. గంజాయి బ్యాచ్లకు బ్లేడ్ బ్యాచ్లకు బెట్టింగ్ బ్యాచ్లకు పరామర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. అవినీతిలో భాగస్వాములై, ప్రజలను లూటీ-చేసి జైల్లో ఉన్న వ్యక్తులను జగన్ పరామర్శిస్తున్నారు.. జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగం ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని, వాటి గురించి మాట్లాడే అర్హతయే జగన్ కు లేదని విమర్శించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బయటకు వచ్చేవారు కాదన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఒకవేళ బయటకు వస్తే ప్రతిపక్ష నాయకులను హౌస్ అరెస్టులు చేసేవారు. ఐదేళ్లపాటు-కక్షలు వేధింపులు పాలనను ఎవ్వరూ మర్చిపోలేదు. జగన్ కు ప్రజాస్వామ్యం గురించి రాజ్యాంగం గురించి మాట్లాడే అర్హత లేదు. ఐదేళ్లపాటు- ఒక హిట్లర్ ముషారఫ్ వంటి వ్యక్తులు కూడా అసూయపడేలా పాలన చేశారు. ఐదేళ్ల జగన్ పాలన నుంచి ప్రజలు విముక్తి పొందారు. 1947లో బ్రిటిష్ పాలన నుంచి స్వతంత్రం లభిస్తే 2024లో రాక్షస పాలన నుంచి విముక్తి పొంది ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారు. జగన్ దొంగ ఏడుపులను అబద్ధాలను నమ్మే పరిస్థితి రాష్ట్రంలో లేదు. అన్యాయం గా అరెస్టు చేస్తున్నారంటూ జగన్ మాట్లాడటం హాస్యాస్పదం. చట్టం తన పని తాను చేసుకోని వెళ్తుంది. తప్పు చేసిన వారే జైల్లో ఉన్నారని కక్ష సాధింపుగా ఎవరిని జైల్లో పెట్టలేదు. మిథున్ రెడ్డిని కూడా కూటమి అధికారంలోకి వచ్చాక జైల్లో పెట్టలేదని సంవత్సరం పాటు- విచారణ దర్యాప్తు చేసి ఆధారాలు అన్నిటిలతోనే అరెస్టు చేశాం. అరెస్టు అవకుండా మిథున్ రెడ్డి న్యాయస్థానానికి వెళితే అవి కూడా తిరస్కరించాయి. ప్రజల సొమ్ములను లూటీ- చేసారని ఆధారాలు ఉండబట్టే కోర్టులు బెయిల్ ఇవ్వడానికి తిరస్కరించాయి. ప్రైవేట్ చేతిలో ఉండే లెక్కల వ్యాపారాన్ని జగన్ తన చేతిలోకి తీసుకున్నారా లేదా చెప్పాలి. బ్రాందీ అమ్మకం సర్కార్ పేరు మీద జగన్ చేతిలో ఉందో లేదో చెప్పాలి. రోడ్డు పక్కన అమ్మే జామకాయలు బండి దగ్గర కూడా ఫోన్ పే ఉంటు-ందని, సర్కార్ నిర్వహించే బ్రాందీ షాపుల్లో ఎందుకు ఫోన్ పే పెట్టలేదు. ఐదేళ్లపాటు- సర్కార్ పేరు చెప్పి విచ్చలవిడిగా ప్రజల సొమ్ము లూటీ- చేశారు. వైసీపీ పాలనలో జగన్ వెనకేసిన కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వెనక్కి తీసుకురావాలని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి నిమ్మల వ్యాఖ్యానించారు.

# జగన్‌ను ఆపటం మీ తరం కాదు

**హోంమంత్రి శాంతిభద్రతలు చూసుకోవాలి**

**విమర్శలుచేస్తూ కూర్చుంటే ఎలా**

**మాజీమంత్రి, వైకాపా నేత అంబటి విమర్శలు**



**అమరావతి,ఆగస్ట్1(నినాదం):** ఇచ్చిన హామీల పక్రి య సంగతి మర్చిపోయి జగన్ కట్టడి కోసం పనిచేస్తున్నారని, 164 సీట్లు తెచ్చుకుని మంచి పాలన చేయాల్సిన మీరు జగన్ నామ జపం చేస్తున్నారని వైసీపీనేత, మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శిం చారు.. అమరావతిలో నిర్వహించిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడారు. .. చిట్టి నాయుడు దెబ్బకు చంద్రబాబు బుర్ర కూడా పోయిందన్నారు.. జగన్ ను ఆపటం మీ తరం కాదు.. జగన్ వస్తే విపరీతంగా జనం వస్తున్నారని మీరే ప్రచారం చేస్తున్నారు.. లా అండ్ ఆర్డర్ చూసుకోవాల్సిన హోం మంత్రి ఆ పని చేయటం లేదు.. హోం మంత్రి జగన్ విషయాలు మాట్లాడటం, తిట్టే కార్యక్రమాలు మాత్రమే చేస్తుందని రాంబాబు ఫైర్ అయ్యారు.. తల్లి, చెల్లి వాటాల గురించి చెప్తుంది.. మీ కుటుంబం గురించి మాకు తెలియదా అని రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు ఇష్టానుసారం పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు.. రాజధాని, పోలవరం నిర్మాణం సంగతి మర్చి పోయారని మండిపడ్డారు.. తమ మంత్రి వర్గంలో ఉన్నవాళ్ళు జైళ్లకు పంపుతున్నారు.. అయితే ఏమవుతుంది.. రేపు మావాళ్ళు అధికారంలోకి వచ్చాక మా వాళ్ళు ఇదే చేయమంటారు కదా..? అన్నారు.. కొంతమంది ఐపిఎస్ అధికారులపై టీ-డీపీ అధికారంలోకి అక్రమ కేసులు పెట్టిందని.. మీరేమీ అతీతులు కాదన్నారు. రాజకీయంగా మమ్మల్ని అణగదొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని.. నిబంధనల ప్రకారం పనిచేయాలని సూచించారు.. లోకేష్ ఇప్పుడు హై క్యాష్.. అధికారం మూన్నాళ్ళ ముచ్చట అని తెలుసుకోవాలన్నారు.. ప్రసన్న కుమార్ రెడ్డి ఒక మహిళను ఇష్టానుసారం మాట్లాడారని మీ అభియోగం.. ఆయన మీద కేసులు పెట్టారు కదా.. ఎందుకు దాడి చేశారు.. మా నాయకుడ్ని మేం పరమర్శకు తప్పేంటి. వాళ్ళు నేరారోపణ చేయబడిన వ్యక్తులు తప్ప నేరస్తులు కాదు.. ఆ లెక్కకు వస్తే చంద్రబాబు కూడా జైల్లో ఉన్నారు.. చిట్టినాయుడు పిట్ట కథలు గతంలో పర్యటనల సందర్భంగా చాలా విన్నాం.. ఈశ్వర్ కు వీళ్లకు జరిగిన లావాదేవీలపై సెటిల్మెంట్ కోసం సింగపూర్ వెళ్ళారు.. డౌట్ ఉంటే కనుక్కోవాలి.. డిస్టిలరి కంపెనీ లు ఏమి కొనుక్కుంటే ఎవరికి సంబంధం.. కట్టు-కదలతో వైసీపీ వాళ్లను వేధిస్తున్నారు.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జైలులో ఉన్న సమయంలో ప్రజాధారణకు ఇప్పుడు ఉన్న ప్రజాదరణకు చాలా తేడా ఉంది.. జగన్ పర్యటనల సమయంలో జనం వచ్చిన విజువల్స్ చూపించాల్సిన అవసరం లేదు.. విజువల్స్ మార్ఫింగ్ చేయాల్సిన దుస్థితి మాకు లేదు.. జనం రాకపోతే అసలు లాఠీఛార్జ్ ఎందుకు చేశారు.. హోం మంత్రి గారు సమాధానం చెప్పాలి.. వాళ్ళు ఎంత కట్టడి చేస్తే అంత జనం వస్తున్నారు.. చంద్రబాబు మా తోకలు కట్ చేయటం కాదు.. మా తోకలు జనం కట్ చేశారు.. మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి.. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్ మీద ఎన్ని మాటలు చెప్పినా నమ్మరు.. గతంలో వైఎస్ మీద ఇప్పుడు జగన్ మీద వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తున్నారు.. టీ-డీపీ హయాంలో మామీద పెట్టిన కేసులు ఒక్కటి నిలబడ్డా నన్ను అడగండి.. ఒక్క కేసు కూడా నిలబడదు.. అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

**ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..**

## సచివాలయంలో వాటి వాడకం నిషేదం?

**అమరావతి,ఆగస్ట్1(నినాదం):**ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్' దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సింపుల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించేందుకు మార్గదర్శ కాలను రూపొందించింది. మొదటగా ఆంధ్రప్రదేశ్ పరిపాలన కేంద్రం రాష్ట్ర సచివాలయం నుంచే దీనికి తొలి అడుగుపడాలని నిర్ణయించింది. ఆ దిశగా కార్యాచరణను ప్రకటించింది. ఈనెల 10 నుంచి సచివాలయానికి వాటర్ బాటిళ్ల ప్రవేశాన్ని నిషేధిస్తుంది. బయట నుంచి వచ్చే వాహనాలను కూడా పూర్తిస్థాయిలో స్క్రీన్ చేసి వాటర్ బాటిల్ ఉంటే సెక్యూరిటీ సిబ్బంది వాటిని తీసేసు కుం టారు. వాటి స్థానంలో సచివాలయంలో ప్రతి ఉద్యోగికి ఒక రీ యూజబుల్ స్టీల్ వాటర్ బాటిల్ ని ప్రభుత్వమే ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే క్యాంటీన్ తో పాటు అన్ని ప్రాంతాల్లో ఈ స్టీల్ బాటిల్ని ఉంచబోతున్నారు. ఆగస్టు 15 నుంచి పూర్తిస్థాయిలో సచివాలయంలో ప్లాస్టిక్ బాటిల్ నిషేధం అమలు కాబోతోంది.

**ప్లాస్టిక్‌కు అలవాటు.. కానీ ప్రత్యామాయం తప్పదు**

ప్రజలు ప్లాస్టిక్ వాడకానికి బాగా అలవాటు పడిపోయారు. చిన్న దుకాణాల నుంచీ, ఆఫీస్‌ల వరకూ ప్లాస్టిక్ లేనిదే పని జరగదన్న స్థితి. అయినా, దాని పర్యావరణ ప్రభావం దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు క్రమంగా నిషేధించాలనే నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. ఒక్కసారిగా ఆపేయడమే కాదు. ప్రతీసారీ ప్రత్యామాయం చూపిస్తూ అలవాట్లను మార్చే ప్రయత్నం మొదల వుతోంది. ఈ ప్రక్రియ రాష్ట్ర సచివాలయం నుంచే మొదలుకానుంది.

**సచివాలయం నుంచే మొదటి అడుగు**

ఈ ఆగస్టు 10 నుంచి ఏపీ సచివాలయంలో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లపై నిషేధం అమలులోకి రానుంది. ఆగస్టు 15 నుంచి సింపుల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించనున్నారు. వచ్చే ఏడాది జూన్ 5న పర్యావరణ దినోత్సవ సమయానికి ప్లాస్టిక్ లేని సచివాలయం, ప్లాస్టిక్ లేని రాష్ట్రం లక్ష్యంగా నిర్ణయం ఈ తీసుకున్నట్టు అధికారులు వివరించారు. ఉద్యోగులందరికీ స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేయనున్నారు. డిపార్ట్‌మెంట్స్ అంతటా రీయూజబుల్ బాటిళ్లు అందుబాటులో ఉంచుతారు. విజిటర్లు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో భద్రతా పరిశీలనలతోపాటు ప్లాంట్ల ఏర్పాటు మీద దృష్టి పెట్టనున్నారు. బయట నుంచి నీళ్ల బాటిళ్లు తీసుకురావడాన్ని పూర్తిగా నియంత్రిం చనున్నారు. కట్టుదిట్టమైన స్క్రీనింగ్ అమలవు తుంది.

**ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ఉద్యమం కావాలి**

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమాలు నడుస్తున్నాయి.

### విపత్తు సాయం కోసం

# ప్రత్యేక దళం !

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది.విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విపత్తులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్ధపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్థితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహాయక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

**7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ**

**నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ**

**సెప్టెంబర్ 9న ఎన్నిక... అదేరోజు ఫలితం ప్రకటన**

**న్యూఢిల్లీ(నినాదం):** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుం దని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.
జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీ నామా చేయడంతో ఈ ప్రక్రియ అనివార్యమైంది. పార్లమెంటు– వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది.



పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు– రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# మాలెగావ్ కేసులో కొత్త విషయాలు

**ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్ అరెస్టుకు అప్పట్లో కుట్ర.. మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ ప్రకటన**

**న్యూఢిల్లీ(నినాదం):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో నిందితులందరినీ ముంబయిలోని ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించిన క్రమంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నాటి యూపిఎ హయాంలో జరిగిన ఈ కేసులో సాధ్వి ప్రజ్ఞా ఠాకూర్‌పై నేరం మోపారు. తాజా తీర్పుతో ఆమెతో పాటు పలువురు నిర్దోషులుగా తీర్పువచ్చింది. ఈ క్రమంలో నాటి కేసు విచారణ బృందంలో ఉన్న మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ మాట్లాడుతూ కీలక ఆరోపణలు చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌ను అరెస్టు చేయాలని అప్పట్లో తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. దీంతో ఇప్పుడు ఈ విషయం సంచలనంగా మారింది. అంటే ఇదంతా కుట్రపూరితంగా సాగిందని తెలుస్తోంది. శుక్రవారం ముజావ్ ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు దర్యాప్తునకు సంబంధించి కొంతమంది వ్యక్తులను అరెస్టు చేయాలని తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. వారిలో రామ్ కల్సంగ్రా, సందీప్ దాంగే, దిలీప్ పాటిదార్‌తో పాటు– ఆర్ఎస్ఎస్



చీఫ్ మోహన్ భాగవత్ కూడా ఉన్నారన్నారు. అలాంటి ప్రభావం చూపే వ్యక్తిని అరెస్టు చేయడం అంటే అది తన శక్తికి మించిందన్నారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న పరమ్‌బీర్ సింగ్‌తో పాటు– మరికొంతమంది ఉన్నతాధికారులు ఈ ఆదేశాలను తనకు ఇచ్చినట్లు– ఆయన తెలిపారు. వారి సూచనల ప్రకారం.. తనకు సాయం చేసేందుకు రాష్ట్రం నుంచి దాదాపు పది మంది సిబ్బందిని సమకూర్చారన్నారు. నిధులు సమకూర్చడంతో పాటు– అధికారికంగా రివాల్వర్ కూడా జారీ చేశారని ముజావ్ తెలిపారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించేందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వాటన్నింటిలో తాను నిర్దోషిగా బయటకు వచ్చినట్లు– వెల్లడించారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. అప్పట్లో ఈ కేసు పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు– రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్‌కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణిలను ప్రధాన నిందితులుగా పేర్కొంటూ కేసు నమోదైంది. ఈ కేసుపై ముంబయిలోని ప్రత్యేక కోర్టులో గురువారం విచారణ జరగ్గా.. నిందితులందరి నీ నిర్దోషులుగా ప్రకటించింది. ఇదంతా ఒక ఎత్తయితే ముజావ్ చేసిన ప్రకటన ఇప్పుడు ప్రకంపనలు రేపనుంది.

# బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా

**వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఇసి**

**సబంధిత అధికారల్ల వద్ద అభ్యంతరాల పరిశీలన**

**న్యూఢిల్లీ(నినాదం):** బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలై ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు– 'క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయి దాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై



ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శు క్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పిం చారు. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులుగా భావించినవారి పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయొచ్చని అధికారులు స్పష్టంచేశారు. ముసాయిదా జాబితాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.. గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయను న్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు రాష్ట్రంలో 7.93 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా.. కీలక విషయాలు బయటపడిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజక వర్గాలకు మారినట్లు– ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండుచోట్ల ఓటు నమోదు చేసుకున్నట్లు– అధికారుల పరిశీలనలో తేలింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

# మల్లాది సుబ్బమ్మ..

## స్త్రీ స్వేచ్ఛ కోసం నిరంతర పోరాటం

**మల్లాది సుబ్బమ్మ (ఆగస్టు 2, 1924 – మే 15, 2014) ఒక విభిన్న భావజాలానికి ప్రాతినిధ్యం వహించిన హేతువాది, స్త్రీవాద రచయిత్రి, సంఘ సంస్కర్త. గుంటూరు జిల్లా రెపల్లె మండలం పోతార్లంకలో జన్మించిన ఆమె బాల్యం నుంచే సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను గమనించి, ఆత్మలో మలుచుకున్న చైతన్యాన్ని కాలంగా మార్చి వేశారు. సమానత్వం, స్వేచ్ఛ, విద్యా హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం ఆమె జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేసేందుకు దోహద పడింది.**



ఆమె స్త్రీల హక్కుల కోసం సంఘటిత ఉద్యమానికి ప్రణాళి కగానే నిలిచారు. "స్త్రీ స్వేచ్ఛ" అనే పత్రికను సంపాదకు రాలిగా నడిపిస్తూ, మహిళల గొంతును బలంగా ప్రతిధ్వ నించే వేదికగా మలిచారు. ఆమె రచనలు ధైర్యాన్ని, స్పష్టతను ప్రతి బింబించేవి. హేతువా దాన్ని బలంగా నమ్మిన ఆమె మూఢ నమ్మకాల్ని ప్రశ్నించారు. మహిళల నైతిక, సామాజిక స్వాతంత్ర్యానికి ఆమె లౌకిక విలువలతో నిలిచిన అర్ధవంతమైన ప్రతినిధిగా మారారు.


ఆంధ్రప్రదేశ్‌లో మద్యపాన వ్యతిరేక ఉద్యమానికి ఆమె అందించిన నాయకత్వం ప్రత్యేక గుర్తింపు పొందింది. 1990వ దశకంలో మహిళలు మద్యం ప్రభావంతో పడు తున్న బాధలను గమనించి, ఆందోళనలకు పూనుకొని రాష్ట్ర వ్యాప్తంగా చైతన్యాన్ని నింపారు. ఆమె ఉద్యమం ఫలితంగా 1994లో రాష్ట్ర ప్రభుత్వం మద్యపాన నిషేధాన్ని అమలు చేయడం ఆమె నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.మల్లాది సుబ్బమ్మ హైదరాబాదులో "ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ ఉమెన్" సంస్థను స్థాపించి, మహిళా అభ్యున్నతికి శాస్త్రీయ దృక్పథంతో కూడిన శిక్ష ణా శిబిరాలు నిర్వహించారు. దేశ వ్యాప్తంగా పర్యటిస్తూ మానవ హక్కులు, లౌకికవాదం, స్త్రీ సమానత్వం గురించి ప్రసంగించారు. మానవతా విలువలను ప్రజలలోకి తీసుకెళ్లే ప్రయత్నంలో ఆమె నిరంతరంగా చురుగ్గా ఉండటం ఒక ఉద్యమంగా మారింది. సాహిత్యంలోనూ ఆమె తనదైన ముద్ర వేసారు. ఆమె దాదాపు 110 పుస్తకాలు, 500కు పైగా వ్యాసాలు రచించారు. మహిళల సమస్యలు, ఉద్యమాలు, చట్టబద్ధ హక్కులు, సామాజిక సంక్షోభాలు ఆమె రచనలకు ప్రాణస్వరూపం. బానిస కాదు దేవత కాదు, ఓ మహిళా! ముందుకు సాగిపో, తరతరాల స్త్రీల పరాజయ గాథ, పతివ్రత్యం నుండి ఫెమినిజం దాకా వంటి రచనలు మహిళా చైతన్యానికి మేటి ఉదాహరణలుగా నిలిచాయి. Women and Social Reform, Status of Indian Womenµµ, Women in Changing Society వంటి ఆంగ్ల రచనలు దేశవ్యాప్తంగా పఠితులను ప్రభావితం చేశాయి.ఆమె రచనలు గర్భించిన సందేశం – స్త్రీ శక్తిని ఒడిసి పట్టుకోవాలన్న తపన, మానవీయత మీద నమ్మ కం, సమాజపు సంక్షోభాలపై బహిరంగంగా మేధోపం మైన పోరాటం. ఆమె ఆత్మకథ పాతివ్రత్యం నుండి ఫెమినిజం దాకా అంటేనే ఆమె వ్యక్తిత్వ ప్రయాణానికి నిక్షిప్త రూపం. 2012లో మల్లాది సుబ్బమ్మ తనకు ఉన్న ఆస్తులన్నింటిని విక్రయించి, హైదరాబాద్ విశ్వవిద్యాల యంలో మహిళా అధ్యయన కేంద్రం భవన నిర్మాణానికి విరాళంగా ఇవ్వడం ఆమె జీవిత ఆశయానికి శాశ్వత సాక్ష్యంగా నిలిచింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ ప్రకటన చేయడం ఆమె లోతైన సామాజిక చింతనకు నిదర్శనం.మల్లాది సుబ్బమ్మ ఒక రచయిత్రిగా, ఆలోచనాపరురాలిగా, ఉద్యమ కారిణిగా మరియు స్ఫూర్తిదాయకంగా మహిళల సాధికారత కోసం యావజ్జీవం అంకితమయ్యారు. ఆమె జీవితం, రచనలు, ఉద్యమం ఇప్పటికీ సమానత్వానికి ఆకాంక్షించే వారికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఆమె చేసిన కృషి తెలుగు మహిళా ఉద్యమ చరిత్రలో ఒక చిరస్మరణీయ అధ్యాయంగా నిలిచిపోతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494**

# నటనకు భాష్యం చెప్పిన బళ్ళారి రాఘవ

### బళ్ళారి రాఘవ జయంతి

**తెలుగు నాటక రంగ చరిత్రతో మహా నటుడు బళ్ళారి రాఘవ కు విడదీయరాని బంధం సంబంధం అనుబంధం ఉన్నాయి. తెలుగు నాటకరంగంలో తొలి నాటకకర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శనకారుడైన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినమైన తెలుగు నాటక రంగ దినోత్సవ దినమే బళ్ళారి రాఘవ వర్ధంతి దినం కావడం యాదృచ్ఛికం. రాఘవ 1880 ఆగస్టు 2న అనంతపురం జిల్లా, తాడిపత్రిలో శేషమ్మ, నరసింహాచార్యులు అనే పుణ్య దంపతకులకు శ్రీ వైష్ణవ కుటుంబంలో జన్మించారు. వీరి ఇంటి పేరు తాడిపత్రి, కానీ బళ్లారిలో స్థిరనివాసం ఏర్పరచుకోవటం వలన బళ్ళారి రాఘవగా ప్రసిద్ధులయ్యారు. రాఘవకు తల్లిదండ్రులు పెట్టిన పేరు బసప్ప. వైష్ణవ మతాచారం ప్రకారం పేరు చివర ఆచార్యులుంటుంది. ఆయనను అందరూ ప్రేమగా రాఘవ అని పిలిచేవారు. అలా ఆయన కాలక్రమేణా బళ్ళారి రాఘవాచార్యులుగా ప్రఖ్యాతి గాంచారు.**







బళ్ళారి లో ప్రాథమిక మాధ్యమిక విద్య ను పూర్తిచేసి, మద్రాసులోని క్రిష్టియన్ కళాశాల నుండి పట్టభద్రులయ్యారు. తర్వాత న్యాయశాస్త్రాన్ని కూడా అభ్యసించారు. మద్రాసులోనే న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. అచిరకాలంలో నేక్రిమినల్ లాయర్ గా పేరు ప్రఖ్యాతులు, విశేష ధనాన్ని కూడా ఆర్జించారు. ఆ రోజుల్లో ఉన్న ఆంగ్ల ప్రభుత్వం, వీరి ప్రజ్ఞా పాటవాలను గుర్తించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించటమే కాకుండా 'రావు బహదూర్' అనే బిరుదుతో సత్కరించారు.

చిన్నతనం నుండి నటన పట్ల అభిరుచి కలిగి, తన పన్నెండవ ఏటనుండే నటనను ప్రారంభించారు. చిన్నతనంలోనే, బళ్లారిలో వీరు షేక్స్పియర్ అనే సంస్థను స్థాపించి, ఆంగ్ల నాటక ప్రదర్శనలను జనరంజకంగా ప్రదర్శించారు. ఆ రోజుల్లో శ్రీ కోలాచలం శ్రీనివాసరావు గారికి బళ్లారిలో 'సుమనోం మ'అనే నాటక సంస్థ ఉండేది. మొదట్లో, శ్రీ రాఘవ ఆ సంస్థలోనే నాటక ప్రదర్శనలు ఇచ్చేవారు. ఆ సంస్థ తరపున రాఘవ నటించిన మొదటి నాటకం "సునందినీ పరిణయం" దానిలో రాఘవది 70 ఏళ్ల వృద్ధుని పాత్ర. అప్పటికి రాఘవ వయస్సు 27 ఏళ్లు మాత్రమే. ఆ ముదుసలి పాత్రలో చక్కగా నటించి ప్రేక్షకుల ప్రశంసలు పొందారు హరిశ్చంద్ర, బృహన్నల, పాదుకా పట్టాభిషేకం, సావిత్రి, రామరాజు చరిత్ర, రామదాసు, తప్పెవరిదీ?, సరిపడని సంగతులు మొదలైన వీరి నాటకాలను ప్రజలు ఇష్టపడి చూసేవారు. ప్రతినాయక పాత్రలైన హిరణ్యకశిప, దుర్యోధన, మాయలఫకీర్ మున్నగు పాత్రలను అత్యద్భుతంగా పోషించేవారు. నవరసాలనూ ఒకేసారి ముఖంలో చూపించగల దిట్టగా పేరొందారు.
ఒకసారి దర్శకుడు పి. పుల్లయ్య చదువుకుంటున్న రోజుల్లో మద్రాసులో ఓ లండన్ థియేటర్ వారితో కలసి రాఘవ గారు షేక్స్పియర్ డ్రామాలో నటించారట. అప్పటికి విద్యార్థిగా ఉన్న పుల్లయ్య ఆ నాటకాన్ని చూసారట. సగం నాటకం పూర్తికాగానే గ్రీన్ రూంలోకి వెళ్లి, తనను తాను పరిచయం చేసుకొని, ఈ నాటకం నిండా బ్రిటిష్ నటుల హవాయే కనిపిస్తోంది , మీ పాత్ర తేలిపోతోందేమిటి?' అని రాఘవ గారిని అడిగారట. అప్పుడు రాఘవ గారు ' ఆఖరి సీన్ చూసి అప్పుడు రా!' అన్నారట. చివరి సీన్ పూర్తయింది. తెరపడింది. పుల్లయ్య గారు నేరుగా పోయి రాఘవాచార్యుల వారి పాదాలకు నమస్కరించారట!
నాటకంకు వినోదమే ప్రధాన లక్ష్యం కాకూడదని, సంఘ దురాచారాలు, సంఘ సంస్కరణలను ప్రజలకు తెలియచేయటానికి, సామాజిక చైతన్యానికి ఉపయోగపడే ఒక గొప్ప ప్రక్రియగా నాటకాలను ప్రదర్శించాలని ఆయన చెపుతుండేవారు. శ్రీ లంక, ఇంగ్లాండ్, ఫ్రాన్సు, జర్మనీ, స్విట్జర్ లాండ్ లాంటి పలు విదేశాలను దర్శించి ఆయా దేశాల్లో భారతీయ రంగస్థల వైభవాన్ని గురించి పెక్కు ప్రసంగాలను చేసారు. 1928లో రాఘవ గారి ఇంగ్లాండ్ పర్యటనలో ఆయనకు జార్జిబెర్నార్డ్ షాతో పరిచయమైంది. రాఘవ ప్రతిభను కొనియాడుతూ బెర్నార్డ్ షా అన్న మాటలు, "మీరు భారత దేశంలో పుట్టారు, ఇంగ్లాండు లో పుట్టివుంటే షేక్స్ పియర్ అంత గొప్ప కీర్తిని పొందేవారు" అని ప్రశంసించారట.
1919లో బెంగుళూరులో రాఘవ నటించిన 'పఠాన్ రుస్తుం' నాటకాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ చూసి తన్మయత్వం చెంది, రాఘవ నటనా ప్రతిభను కొనియాడారు. 1927లో జ మహాత్మా గాంధీ... రాఘవ నటించిన నాటకాన్ని చూసి, ఆనందాన్ని పట్టలేక 'రాఘవ మహరాజ్ కి జై' అని పొగిరారట. బళ్ళారి రాఘవ నటుడిగా తెలుగులో ఎంత ఖ్యాతి గడించారో, కన్నడంలో కూడా అంత ప్రఖ్యాతిని గడించారు. రాఘవ నటించిన ఇంగ్లీషు నాటకాలను చూసినవారు ఆయన తెలుగు నటుడంటే ఎవరూ నమ్మలేరు. భాషలపై, భావ ప్రకటనలపై, హావభావాలలో ఆయనకున్న పట్టు అటువంటిది. ఆ రోజుల్లో స్త్రీలు రంగస్థల ప్రదర్శనలు ఇవ్వటానికి జంకేవారు. కారణాలు అనేకం ఉన్నాయి. వీరు స్త్రీలను రంగస్థలంపైన అభినయించటానికి ప్రోత్సహించారు. కొప్పరపు సరోజినీ, కొమ్మూరి పద్మావతి, కాకినాడ అన్నపూర్ణ లాంటి పలువురు స్త్రీ ప్రముఖులను రంగస్థలానికి పరిచయం చేసిన ఘనత బళ్లారికే దక్కింది. బళ్ళారి చేత పరిచయం చేయబడిన కే. యస్. వాసుదేవరావు, బసవరాజు అప్పారావు, బందా కనకలింగేశ్వర రావు లాంటి గొప్ప వారు ప్రఖ్యాత నటులుగా పేరు తెచ్చుకున్నారు. 1936 లో శ్రీ హెచ్. యమ్. రెడ్డి గారి దర్శకత్వంలో వచ్చిన 'ద్రౌపదీ మాన సంరక్షణం' అనే సినిమాలో దుర్యోధన పాత్రను పోషించారు. ఆ పాత్రను అద్భుతంగా పోషించి ప్రజా బాహుళ్యంలో ఖ్యాతి గడించు కున్నారు. రైతుబిడ్డ, చండిక మొదలైన కొన్ని సాంఘీక చిత్రాలలో కూడా నటించారు.
తరువాత కాలంలో మాస్టర్ తారానాథ్ అనే ఆధ్యాత్మిక గురువు ప్రభావం చేత, తుంగభద్రా నదీ తీరంలో తారానాథ్ గారు నిర్మించిన ఒక ఆశ్రమానికి భూరిగా విరాళం ఇవ్వటమే కాకుండా, ఆయన శిష్యరికంలో, ఆధ్యాత్మిక జీవనం సాగించారు. మహాకవి శ్రీశ్రీకి బళ్లారిలో సాన్నిహిత్యం ఉండేది. రాఘవ చివరి రోజుల్లో అనారోగ్యం చేత చిక్కి శల్యమై పోయారు. ఆయనను కలిసి, పరామర్శించ టానికి ప్రత్యేకంగా శ్రీశ్రీ బళ్ళారి వెళ్ళారు. ఆ సమయంలో, రాఘవ శ్రీశ్రీని, "ఇంత దూరం వచ్చారు కదా! హంపీ శిథిలాలు కూడా చూసిపోవచ్చు కదా!"అని అన్నారట. అందుకు శ్రీశ్రీ. మిమల్ని చూశాం కదా! ఇంక వాటిని ప్రత్యేకంగా చూడనవసరం లేదు అంటే వారు కడుపుబ్బ నవ్వు కున్నారట. రాఘవ సేవలకు గుర్తింపుగా ఆంధ్ర కళాప్రపూర్ణ బిరుదుతో ప్రజలు, సంస్థలు ఆయనను సత్క రించాయి. బళ్ళారి రాఘవ జీవిత చరమాంకం వరకూ నటించి, అనారోగ్య కారణాలతో 1946 ఏప్రిల్ 16న తెలుగు కళామతల్లి ఒడిలో శాశ్వత నిద్రలోకి జారు కున్నారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**

# "జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య"

### వెంకయ్య వర్ధంతి

భారతీయులు సగర్వంగా, సగౌరవంగా తలెత్తి వందనం చేసే, భారత సార్వభౌమా ధికారానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య. స్వాతంత్ర్య సమరయోధునిగా, వ్యవ సాయ,భూగర్భ ఖనిజశాస్త్రవేత్తగా, జపనీస్ భాషా బోధకునిగా, చిత్రకారునిగా, వివిధ దేశాల పర్యా టకునిగా, బహుముఖ ప్రజ్ఞ కలిగిన వెం కయ్య ను భారతీయులంతా గుర్తు చేసుకోవాల్సిన సంద ర్భం అనివార్యం. 1878 ఆగస్టు 2న కృష్ణా జిల్లా పెద్ద కళ్ళేపల్లెలో,జన్మించిన వెంకయ్య, భట్లపెను మర్రిలో విద్యాభ్యాసం ముగించుకొని, తన 19 వ ఏట ముంబై వెళ్లి సైన్యంలో చేరారు. మద్రాసులో ప్లేగు ఇనస్పెక్టరు శిక్షణ పూర్తి చేసి, కొంతకాలం బళ్లారిలో ప్లేగ్ ఇనస్పెక్టరుగా పనిచే సారు. అతని జ్ఞాన దాహం అంతులేనికి. శ్రీలంక వెళ్ళి కొలం బోలోని సిటీ కాలేజీలో పొలిటికల్ ఎకనమిక్స్ ప్రత్యేక విషయంగా చదివి కేంబ్రిడ్జ్ సీనియర్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు. కొంతకాలం రైల్వేలో గార్డుగా పనిచేసాడు. ఆఉద్యోగానికి రాజీ నామా చేసి లాహోర్‌లోని డి.ఎ.వి. కాలేజీలో చేరి, సం స్కృతం, ఉర్దూ, జపాన్ భాషల్లో మంచి పాండి త్యం సంపాదించారు. జపాన్ భాషలో అనర్ఘ ళంగా మాట్లాడే వెంకయ్యగారిని "జపాన్ వెంకయ్య" అని పిలిచేవారు.
1899 – 1902 మధ్య డచ్ సైన్యానికి వ్యతిరే కంగా,దక్షిణాఫ్రికాలో బోయర్ యుద్ధంలో పాల్గొ న్నారు. అక్కడే ఆయనకు స్వాతంత్రోద్యమ నిర్దేశ కులు, భావిభారత జాతిపిత మహాత్మా గాంధీతో పరిచయం ఏర్పడింది. దక్షిణాఫ్రికాలో ఉండగా మహాత్మా గాంధీని కలిశారు. గాంధీతో వెంక య్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దం పాటు నిలిచింది. భూగర్భ ఖనిజ శాస్త్ర వేత్తగా మైకా, వజ్రాలపై ఆయన విస్తృత పరిశోధనలు జరిపారు. స్వదేశం వస్తూ అరేబియా, ఆఫ్ఘని స్థాన్‌లు చూచి వచ్చారు. గాంధీజీ పరిచయం అయిన నాటి నుండి జాతీయ జెండా ఎలా ఉండాలనే సమస్యనే తన అభిమాన విషయంగా పెట్టుకొని, దాని గురించి దేశంలో ప్రచారం ప్రారంభించారు. 1913 నుండి ప్రతి కాంగ్రెస్ సమావేశానికి హాజరై, నాయకులందరితోనూ జాతీయ పతాక రూపకల్పన గురించి చర్చలు జరిపారి. 1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు. 1916 లో "నీడ్ ఫర్ నేషనల్ ఫ్లాగ్" పేరున 30 నమూనాలతోజాతీయ పుస్తకరచన గావిం చారు. ఈగ్రంథానికి అప్పటి వైస్రాయ్ కార్యని ర్వాహక సభ్యుడైన కేంద్రమంత్రి సర్‌బి.ఎన్. శర్మ ఉత్తేజక రమైన పీఠిక రాశారు.1916లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో వెంక య్య తయారు చేసిన జాతీయ జెండానే ఎగుర వేశారు. 1919లో జలంధర్ వాస్తవ్యులైన "లాలా హన్స్ రాజ్" మన జాతీయ పతాకంపై రాట్నం చిహ్నముంటే బాగుంటుందని సూచించగా గాంధీజీ దాన్ని అంగీకరించారు. 1921లో అఖిల భారత కాంగ్రెస్ సమా వేశాలు బెజవాడలో జరిగాయి. గాంధీజీ వెంక య్యను ఆ సమావేశానికి పిలిపించి కాషాయం, ఆకుపచ్చ రంగులు కలిగి, మధ్య రాట్నంగల ఒక జెండాను చిత్రించమని





కుమార్తె 100వ ఏట ..

కోరారు. మహా త్ముడు సూచించిన ప్రకారంగానే, ఒక జెండాను సమకూ ర్చాడు వెంకయ్య. అనంతరం వచ్చిన ఆలోచనల మేరకు, సత్యం, అహింసలకు ప్రత్య క్ష నిదర్శ నమైన, తెలుపు రంగు కూడా ఉండా లని గాంధీ జీ అభిప్రాయ పడగా, వెంకయ్య ఆ జెండాలో అదనంగా తెలుపు రంగును చేర్చి, నేటి త్రివర్ణ పతాకాన్ని దేశానికి ప్రసాదించారు. "మదత పెడితే పిడికెడే కానీ, కోటానుకోట్ల భారతీయుల ప్రియ వస్త్రం"గా "గాంధీజీ"చే, వెం కయ్య రూపకల్పన చేసిన జాతీయ పతాకం ప్రశంసా పాత్రమైంది.
1947, జూలై 22న భారత రాజ్యాంగ సభలో నెహ్రూ జాతీయ జెండా గురించి ఒక తీర్మానం చేస్తూ, మునుపటి త్రివర్ణ జెండాలోని రాట్నాన్ని తీసేసి, దానిస్థానంలో అశోకుని ధర్మ చక్రాన్ని చిహ్నంగా ఇమిడ్చారు. చిహ్నం మార్పు తప్పితే పింగళి వెంకయ్య రూపొందించిన జెండాకు నేటి జెండాకు తేడా ఏమీ లేదు. అశోకుని ధర్మచక్రం మన పూర్వ సంస్కృతికి సంకేతం.పింగళి వెంక య్య 1906 నుంచి 1922 వరకు భారత జాతీయోద్యమం లోని వివిధ ఘట్టాలలో పాల్గొన్నారు. వందేమాతరం, హోమ్‌రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమంలాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్రధారిగా ఉన్నారు. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఆయ న బెంగుళూరు, మద్రాసులలో "రైల్వే గార్డు"గా పనిచేశారు. ఆ తరువాత కొంత కాలము బళ్లారి లో "ప్లేగు అధికారి"గా ప్రభుత్వ ఉద్యోగము చేశారు. వెంకయ్యలో ఉన్న దేశభక్తి ఆయనను ఎంతో కాలము ఉద్యోగము చేయనివ్వలేదు.

1906 నుండి 1922 వరకు జాతీ యోద్య మాలతో పాటు మునగాల పరగణా నడిగూ డెంలో జమీందారు రాజా బహదూర్ నాయని రంగా రావు కోరిక మేరకు, నడిగూడెంలో నివాస ముండి, పత్తి మొక్కలలోని మేలు రకముల పరిశోధనలో వినియోగించారు. నడిగూడెంలో వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించాడు. ఈ పరిశోధనలలో "కంబోడియా పత్తి" అను ఒక ప్రత్యేక రకమైన పత్తి మీద విశేష కృషి చేశారు. ఆయన కృషిని ఆనాటి బ్రిటీషు ప్రభుత్వముకూడా గుర్తించడముతో ఆయనకు "పత్తి వెంకయ్య" అని పేరు వచ్చింది.తరువాత నెల్లూరు చేరి, 1924 నుండి 1944 వరకు అక్కడే ఉంటూ మైకా (అభ్రకం) గురించి పరిశోధన చేశారు. వజ్రకరూరు, హంపిలలో ఖనిజాలు, వజ్రాలు గురించి విశేషంగా పరిశో ధనలు జరిపి ప్రపంచానికి తెలియని వజ్రపు తల్లిరాయి అనే గ్రంథం రాసి 1955లో దాన్ని ప్రచురించారు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత ప్రభుత్వం వెంకయ్యను ఖనిజ పరిశోధక శాఖ సలహాదారుగా నియమించింది. ఆ పదవిలో ఆయన 1960 వరకు పనిచేసారు.
అయితే వెంకయ్య జీవిత చరమాంకం దయనీయస్థితిలో ముగిసింది.1960 లో భారత ప్రభుత్వం భూగర్భ ఖనిజాలు సంస్థ సలహాదారునిగా వెంకయ్యకు ఇచ్చే గౌరవ వేతనాన్ని సైతం నిలిపివేసింది. వృద్ధాప్యంలో ఆర్థిక బాధలు ఆయనను చుట్టు ముట్టాయి. మిలటరీలో పని చేసినందుకు విజయవాడ చిట్టినగరులో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో, ఆయన గుడిసె వేసుకొని దారిద్ర్య జీవితాన్ని గడపవలసి వచ్చింది. జీవితాంతం దేశం కొరకు, స్వాతంత్ర్యం కొరకు పోరాడిన వెంకయ్య చివరి రోజుల్లో తిండికి కూడా మొహం వాచి, నానా అగచాట్లు పడినట్లు 'త్రివేణి ' సంపాదకులు డా. భావరాజు నరసింహారావు పేర్కొన్నారు.అంతిమదశలో విజయవాడలో డా. కె.ఎల్.రావు, డా.టి.వి.ఎస్.చలపతిరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు మున్నగు పెద్దలు 1963 జనవరి 15న వెంకయ్యను సత్కరించి, కొంత నిధిని అందించారు. కన్నుమూసే ముందు ఆయన చివరి కోరికను వెల్లడిస్తూ " నా అంత్య దశ సమీపించింది. నేను చనిపోయిన తర్వాత త్రివర్ణ పతాకాన్ని నా భౌతిక కాయంపై కప్పండి. శ్మశానానికి చేరిన తర్వాత ఆ పతాకం తీసి అక్కడ ఉన్న రావి చెట్టుకు కట్టండి. ఇది నా తుది కోరిక " అన్నారు.ఆత్మాభిమానానికి మారుపేరైన వెంకయ్య, కడు పేదరికాన్ని అనుభవిస్తూ, 1963 జూలై 4న విజయవాడలో తుది శ్వాస వదిలారు. 1964లో జూలైలో నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, వెంకయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించినా, విజయవాడ గాంధీ హాల్ నందు విగ్రహావిష్కరణ జరిగినా, భారతీయులు ఆచంద్ర తారార్కం గుర్తుంచు కోవలసిన పింగళి వెంకయ్యకు... రావలసిన గౌరవం రాకపోవడం నిజంగా బాధాకరం. గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసి ఆయన దర్శన భాగ్యం ప్రజలకు లభింపజేసి, కొంతలో కొంతైనా ప్రజలకు గుర్తుండేలా చేసింది.

**రామ కిష్టయ్య సంగనభట్ల.
..9440595494**

# లైట్ తీసుకునేరు.. !



## వీటిని పాలలో నానబెట్టి తింటే ఆ సమస్యలన్నీ ఖతమే..



అంజీర్.. వీటిని అత్తిపండు అని కూడా పిలుస్తారు.. అంజీర్ పండ్లలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే వీటిని పోషకాల గని అంటారు.. వీటిని రెగ్యులర్ గా తింటే..ఎన్నో సమస్యలను సులభంగా ఎదుర్కొవచ్చు.. అంజీర్ పండ్లలో మెగ్నీషియం, రిబోఫ్లేవిన్, థియామిన్, బి6, విటమిన్ కె, పొటాషియం, రాగి, ఫైబర్ వంటి అనేక పోషకాలు మంచి మొత్తంలో ఉంటాయి. అంతేకాకుండా యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి.. అంజీర్ పండ్లను పచ్చిగా.. అలాగే ఎండినవి తినవచ్చు.. రెండింటిలోనూ పోషకాలు ఎక్కువగానే ఉంటాయి..

అంజీర్ పండ్లను డ్రై ఫ్రూట్ లాగా ప్రతి సీజన్‌లో సులభంగా తినవచ్చు. వేసవిలో నానబెట్టి తినాలి.. ఎందుకంటే దీని స్వభావం వేడిగా ఉంటుంది. వేసవిలోప్రజలు రాత్రిపూట నీటిలో నానబెట్టి అంజీర్ పండ్లు తింటారు. పాలలో కూడా నానబెట్టి తినవచ్చని దీంతో ప్రయోజనాలు మరింత పెరుగుతాయని డైటీషియన్లు చెబుతున్నారు. అంజీర్ పండ్లను పాలతో కలిపి తింటే ఏమి జరుగుతుందో తెలుసుకుందాం..

**పాలలో నానబెట్టిన అంజీర్ పండ్లను తినడం ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు..**

అంజీర్ పండ్లు మీ జీర్ణక్రియకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.. మీరు వాటిని పాలతో తీసుకుంటే, మీరు మల బద్ధకం నుండి ఉపశమనం పొందవచ్చు. అలాగే బరువు కూడా తగ్గవచ్చు.. పాలలో నానబెట్టిన అంజీర్ పండ్లను తినడం వల్ల మంచి మొత్తంలో పోషకాలు లభిస్తాయి, ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది..

**నిద్రను మెరుగుపరుస్తుంది.**

పాలలో నానబెట్టిన అంజీర్ పండ్లను తినడం వల్ల కండరాలు, ఎముకలు రెండూ బలపడతాయి. ఇది శరీరంలో శక్తిని నిలుపుకుంటుంది.. మీరు రోజంతా ఫిట్‌గా ఉంటారు.

వాత-పిత్త అసమతుల్యతతో బాధపడేవారు కూడా అంజీర్‌ను తీసుకోవచ్చు.. పాలు లేకపోతే.. నీటినిలో నానబెట్టి తీసుకోవచ్చు..

అంజీర్ పండ్ల వినియోగం రక్తాన్ని శుద్ధి చేయడమే కాకుండా శరీరాన్ని చల్లబరుస్తుంది. రక్తం నుండి పాత, దెబ్బతిన్న కణాలను తొలగించి ఆరోగ్యాన్ని మెరుపరుస్తుంది.అంజీర్ లో శోథ నిరోధక లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.. ఇది వాపు తగ్గించడంతోపాటు.. రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది.

**ఎలా తీసుకోవాలి..**

రెండు నుండి మూడు పొడి అంజీర్ ముక్కలను ఉడికించిన పాలలో నానబెట్టి, ఉదయం నిద్రలేచిన తర్వాత, మీరు ఈ పాలను కొద్దిగా వేడి చేసి త్రాగవచ్చు.

## బురదలో పుట్టిన తామర పువ్వుతో

# ఆరోగ్య సమస్యలు దూరం..!

తామర పువ్వు పువ్వుని చైనా సాంప్రదాయ వైద్యంలో రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, నాడీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. లోటస్ లీఫ్ టీ మంచి ప్రయోజనకరంగా ఉంటుంది. దీంతో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇవి నొప్పి నివారిణిగా పనిచేస్తాయి. శరీరంలో ఎక్కడైనా నొప్పి కలిగి ఉంటే.. తామర నూనెతో మసాజ్ చేయవచ్చు. ఎముకల నొప్పిని కూడా తగ్గిస్తుంది. దీనితో పాటు, ఇది పాత గాయం నొప్పిని కూడా తొలగిస్తుంది. తామరపువ్వులోని చల్లదనం మనసుకు ప్రశాంతతను కలిగిస్తుంది. దీనితో పాటు, ఇది శరీర ఉష్ణోగ్రత, రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. రోజూ తామరపువ్వుని ఉపయోగిస్తుంటే.. ఫీల్-గుడ్ హార్మోన్లు కూడా పెరుగుతాయి. ఇవి ఒత్తిడిని తగ్గిస్తాయి. మంచి నిద్ర పొందడానికి సహాయపడతాయి. డిప్రెషన్‌లో ఉన్నవారి తామరపువ్వు ప్రభావవంతమైన ఔషధం అని చెబుతున్నారు. ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా చాలా మంది జుట్టు తెల్లబడటం, ఊడిపోవడం, పొడిబారడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీరికి తామర పువ్వు మంచి ఔషధం. ఈ పువ్వుతో తయారుచేసిన నూనెను రోజూ తలకు మర్దన చేయండి. దీనివలన జుట్టు ఆరోగ్యంగా మెరుస్తూ, దృఢంగా పెరుగుతుంది.

లోటస్ ఫ్లవర్ టీ వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. దీన్ని రెగ్యులర్ తీసుకోవడం వలన ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. అనేక రకాల సమస్యలు దూరం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే వీటిని వైద్య సలహాలు సూచనలతోనే పాటించాల్సి ఉంటుంది.

ఈ టీ తయారీ కోసం ముందుగా తామర పువ్వును తీసుకోండి. అనంతరం ఒక పాత్రలో నీరు, యాలకులు మరిగించాలి. రుచి కోసం చక్కెర, టీ ఆకులను జోడించండి. అనంతరం కొన్ని తామర పువ్వు రేకులను వేసి.. ఈ మిశ్రమాన్ని మరిగించండి. ఈ మిశ్రమామ్ మరిగించిన అనంతరం అందులో పాలు వేయాలి. బాగా మరిగించిన



తామరపువ్వుని టీని వడకట్టి తాగండి.

## పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్..

# ఎటువంటి పత్రాలు అవసరం లేకుండానే..

నినాదం మార్కెట్

ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO) తన ఖాతాదారులకు ఒక గుడ్ న్యూస్ అందించింది.

ఇప్పుడు మీరు PF ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవ డానికి ఎటువంటి పత్రాన్ని సమర్పించాల్సిన అవసరం లేదు. ఈ రూల్ ఇప్పటికే అమలులో ఉందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో స్పష్టం చేసింది. ఎటువంటి పత్రాలు లేకుండా మీ EPF ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. పిల్లల చదువులు, వివాహం, ఇల్లు కొనడం, అనారోగ్యం లేదా ఏదైనా అత్యవసర పరిస్థితులకు ఉపయోగించాలనుకునే వారికి ఇది ప్రయోజనకరంగా ఉండనుంది.

EPFO సభ్యులు ఇప్పుడు సెల్ఫ్ డిక్లరేషన్ ఆధారంగా డబ్బును ఉపసంహరించుకోవడానికి అనుమతించినట్లు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ పార్లమెంటుకు తెలిపింది. మీకు డబ్బు ఎందుకు అవసరమో మీరు చెప్పాలి, దీని కోసం ఎటువంటి పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేదు. ఈ ప్రశ్నను లోక్‌సభ ఎంపీలు విజయ్‌కుమార్ విజయ్ వసంత్, మాణికం



ఠాగూర్ బి, సురేష్ కుమార్ షెట్కర్ లేవనెత్తారు. పాక్షిక ఉపసంహరణ కోసం ఖాతాదారుడి డిక్లరేషన్‌పై మాత్రమే %జూఖీ% ఎందుకు ఆధారపడటం ప్రారంభించిందని వారు అడిగారు? ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి, పారదర్శకంగా, నమ్మదగినదిగా చేయడానికి ఈ చర్య తీసుకున్నామని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.

అయితే ఇది కొత్త రూల్ కాదు.. 2017లో %EPFO% ఒక కాంపోజిట్ క్లెయిమ్ ఫారమ్‌ను ప్రవేశపెట్టింది. ఇది ఉపసంహరణ ప్రక్రియను సులభతరం చేసింది. ఈ ఫారమ్ పాక్షిక, తుది ఉపసంహరణలకు పత్రాల అవసరాన్ని తొలగించింది. ఇప్పుడు ఖాతాదారులు తమ డిక్లరేషన్ ఆధారంగానే డబ్బును ఉపసంహరించుకోగలరు. గతంలో చాలాసార్లు ప్రజలు బ్యాంక్ పాస్‌బుక్ లేదా చెక్కు నాణ్యత లేని ఫోటోలను అప్‌లోడ్ చేసేవారు, దీని కారణంగా వారి క్లెయిమ్‌లు తిరస్కరించబడేవి. ఇప్పుడు ఈ సమస్యను కూడా పరిష్కరించారు. చెక్ లేదా పాస్‌బుక్ చిత్రాన్ని అప్‌లోడ్ చేయవలసిన అవసరం 3 ఏప్రిల్ 2025 నుండి రద్దు అయింది. ఇది %ఖ్‌జ%, బ్యాంక్ ఖాతా ధృవీకరణలో సమస్యలను చాలా వరకు తగ్గించింది.

ఈ కొత్త ప్రక్రియ ద్వారా ఇప్పటివరకు 1.9 కోట్లకు పైగా %జూఖీ% ఖాతాదారులు ప్రయోజనం పొందారని ప్రభుత్వం తెలిపింది. %జూఖీ% క్లెయిమ్‌లను సులభతరం, నమ్మదగినదిగా చేయడంలో ఈ దశ ఒక పెద్ద అడుగు. ఇప్పుడు ప్రజలు ఎటువంటి పత్రాలు లేకుండా అవసరమైనప్పుడు డబ్బును ఉపసంహరించుకోవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డబ్బు అవసరమైన వారికి ఈ మార్పు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

## జులై జీఎస్టీ వసూళ్లు

# రూ.1.96 లక్షల కోట్లు



వస్తు, సేవల పన్ను (GST) వసూళ్లు మరోసారి భారీగా నమోదయ్యాయి. జులై నెలలో రూ.1.96 లక్షల కోట్లు వసూలయ్యాయి. గతేడాదితో పోలిస్తే ఈసారి 7.5 శాతం వృద్ధి నమోదైంది. ఈ మేరకు జులై నెలకు సంబంధించిన జీఎస్టీ గణాంకాలను కేంద్రం శుక్రవారం విడుదల చేసింది. గతేడాది జులైలో జీఎస్టీ రూపంలో రూ.1.82 లక్షల కోట్లు వసూలైంది. జీఎస్టీ వసూళ్లు గత కొన్ని నెలలుగా రూ.1.8 లక్షల కోట్లు పైన స్థిరంగా నమోదవుతూ వస్తున్నాయి. ఈ స్థాయిలో వసూళ్లు సాధించడం ఇది వరుసగా ఏడోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది ఏప్రిల్‌లో అత్యధికంగా రూ.2.37 లక్షల కోట్లు వసూళ్లు సాధించగా.. జూన్‌లో రూ.1.85 లక్షల కోట్లు వసూళ్లు నమోదయ్యాయి.

# 6 లక్షల కోట్లు ఆవిరి

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాంతాన్ని నష్టాలతో ముగించాయి. భారత్‌పై 25 శాతం సుంకం విధించడంతోపాటు ఇతర వాణిజ్య భాగస్వాములపైనా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌లు విధించడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. మరోవైపు విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతుండడం, బలహీన త్రైమాసికాలు వంటివి సూచీలపై ప్రభావం చూపాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలూ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్కరోజులోనే దాదాపు రూ.6 లక్షల కోట్లు ఆవిరై రూ.444 లక్షల కోట్లకు చేరింది.




సెన్సెక్స్ 81,074.41 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,185.58) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వెళ్లినప్పటికీ ఎంతోసేపు నిలవలేదు. ఆపై సూచీ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. చివరికి 585.67 పాయింట్ల నష్టంతో 80,599.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 203 పాయింట్ల నష్టంతో 24,565.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.53గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, టాటా స్టీల్, మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ట్రెంట్, ఏషియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.49 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3346 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## మార్కెట్లోకి హోండా సీబీ125 హార్నెట్..

### షైన్ 100 డీఎక్స్ ధరెంతంటే?

**హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇటీవల ఆవిష్కరించిన షైన్ 100 డీఎక్స్, సీబీ125 హార్నెట్ బైక్‌ల ధరలు వెల్లడయ్యాయి. షైన్ 100 డీఎక్స్ ధరను రూ.74,959 (ఎక్స్‌షోరూమ్)గా కంపెనీ నిర్ణయిం చింది. ఇక సీబీ125 హార్నెట్ ధర రూ.1.12 లక్షలుగా పేర్కొంది. నేటి నుంచి (ఆగస్టు 1) బుకింగ్‌లు మొదలయ్యాయి.**

షైన్ డిజైన్‌ను కొనసాగిస్తూ షైన్ 100 డీఎక్స్‌ను హోండా కొత్తగా తీసుకొచ్చింది. దీంట్లో 98.98 సీసీ ఫ్యుయెల్



ఇంజెక్టెడ్ ఇంజిన్‌ను అమర్చారు. ఇది 7500 ఆర్‌పీఎం వద్ద 7 బీహెచ్‌పీ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. అలాగే 5000 ఆర్‌పీఎం వద్ద 8.04 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది. ఇందులో మల్టీప్లేట్ వెట్ క్లచ్ ఇచ్చారు. సెల్ఫ్ స్టార్ట్, కిక్ స్టార్ట్ ఆప్షన్లతో వస్తోంది. ఈ బైక్ పెర్ల్ ఇగ్నియస్ బ్లాక్, ఇంపీరియల్ రెడ్ మెటాలిక్, అథ్లెటిక్ బ్లూ మెటాలిక్, జెనీ గ్రే మెటాలిక్ కలర్స్‌లో లభిస్తుంది.

సీబీ125 హార్నెట్‌లో స్పోర్టీ డిజైన్ ఇచ్చారు. యువతను ఆకర్షించే విధంగా దీన్ని ఎల్ఈడీ లైటింగ్‌తో తీసుకొచ్చారు. ఇందులో ట్విన్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, అధిక సామర్థ్యం గల 123.94సీసీ ఫ్యుయెల్- ఇంజెక్టెడ్ ఇంజిన్‌ను అమర్చారు. 5 స్పీడ్ గేర్‌బాక్స్ ఇచ్చారు. ఇది 7500 ఆర్‌పీఎం వద్ద 10.99 బీహెచ్‌పీ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. అలాగే 6000 ఆర్‌పీఎం వద్ద 11.2 ఎన్ఎం శక్తిని అందిస్తుంది. 4.2 అంగుళాల టీఎఫ్‌టీ డిస్‌ప్లే, బ్లూటూత్ కనెక్టివిటీ, హోండా రోడ్‌సింక్ యాప్ ఇంటిగ్రేషన్, ఏబీఎస్, ఇంజిన్ స్టాప్ స్విచ్‌ను ఇచ్చారు. ఇది 5.4 సెకన్లలోనే 60 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. హీరో ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్, టీవీఎస్ రైడర్ వంటి మోడళ్లతో ఈ బైక్ పోటీపడనుంది. లెమన్ ఐస్ ఎల్లో విత్ పర్ల్ సెరెన్ బ్లూ, పర్ల్ ఇగ్నియస్ బ్లాక్, అథ్లెటిక్ బ్లూ మెటాలిక్ విత్ పర్ల్ సెరెన్ బ్లూ, స్పోర్ట్స్ రెడ్ విత్ పర్ల్ సెరెన్ బ్లూ వంటి కాంబినేషన్స్‌లో లభిస్తుంది.

## మొలకెత్తిన బంగాళాదుంపలు

# తినడం మంచిదేనా..?

మనం సాధారణంగా బంగాళాదుంపలను ఇంటికి తెచ్చుకుంటాం. వాటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచినప్పుడు మొలకలు రావడం మనం గమనిస్తుంటాం. చాలామంది ఈ మొలకలను తీసేసి బంగాళాదుంపలను వంటకు ఉపయోగిస్తుంటారు.అయితే, మొలకెత్తిన బంగాళాదుంపలను తినడం వల్ల ప్రాణాపాయం కూడా సంభవించవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బంగాళాదుంపలలో 'సోలానిన్' అనే విషపూరిత టాక్సిన్ ఉంటుంది. ఈ టాక్సిన్ ప్రధానంగా బంగాళాదుంపలు మొలకెత్తినప్పుడు, లేదా సూర్యరశ్మికి ఎక్కువగా గురై ఆకుపచ్చ రంగులోకి మారినప్పుడు అధికంగా ఉత్పత్తి అవుతుంది. ఇది శరీరంలో విషాన్ని పెంచి, జీర్ణవ్యవస్థపై నేరుగా ప్రభావం చూపుతుంది. దీని వల్ల వాంతులు, విరోచనాలు, కడుపు నొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి.

ఇటీవల 25 ఏళ్ల వ్యక్తి మొలకెత్తిన బంగాళాదుంప కూర తిని వాంతులు, అపస్మా రక స్థితికి చేరుకోవడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చిం ది.మొలకెత్తిన బంగాళాదుం పలు తినడం వల్ల కేవలం జీర్ణ సమస్యలే కాకుండా, అలసట, కాళ్లు, చేతుల్లో నొప్పులు, తల తిరుగుడు, తిమ్మిరి వంటి నాడీ సంబంధిత సమస్యలు కూడా తలెత్తుతాయి. తీవ్రమైన సందర్భాల్లో శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా గర్భిణీలు, పిల్లలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అందుకే, ఇలాంటి ఆహార పదార్థాలకు వారిని దూరంగా ఉంచడం చాలా ముఖ్యం.

**పాడవ్వకూడదంటే..**

బంగాళాదుంపలను గది ఉష్ణోగ్రత వద్ద, పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి. మొలకలు వచ్చిన వెంటనే వాటిని పడేయాలి.




ఆకుప చ్చగా మారిన బంగాళాదుం పలను కూడా వాడకూడదు. బంగాళాదుం పలు ఎక్కువ రోజులు పాడవకుండా ఉం డాలంటే, వాటితో పాటు ఒక యాపిల్‌ను నిల్వ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. కేవలం వంట కోసం మొలకలను తొలగించడం సరిపోదు. సోలానిన్ విషం బంగాళాదుంప మొత్తంలో వ్యాపిస్తుంది కాబట్టి, మొలకెత్తిన లేదా ఆకుపచ్చగా మారిన బంగాళాదుంపలను పూర్తిగా పారవేయడమే సురక్షితమైన మార్గం. లేకపోతే అది ప్రాణాంతకం కావచ్చు.

## మీకు తలనొప్పి వస్తుందా

# జాగ్రత్త..

## ఆ వ్యాధికి వార్నింగ్ సిగ్నల్ కావొచ్చు..

తలనొప్పి అనేది ఒక సాధారణ విషయం. కానీ ఈ నొప్పి పదే పదే..నిర్దిష్ట సమయాల్లో వస్తే దానిని లైట్ తీసుకోవద్దు. ప్రతీసారి ఇది సాధారణ తలనొప్పి కాకపోవచ్చు.ఇది తలలోని ఒక సైడ్‌లో విపరీత నొప్పితో పాటు కొన్నిసార్లు వికారం, వాంతులు, సౌండ్‌తో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటే మైగ్రేషన్ కావచ్చు. ఇది ఏ వయసులోనైనా రావచ్చు. స్త్రీలు..పురుషుల కంటే ఎక్కువగా దీని బారిన పడతారు. మైగ్రేన్ లక్షణాలు సాధారణ తలనొప్పికి భిన్నంగా ఉంటాయి. ఇది తరచుగా తల ఒక వైపున తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది. ఇది కొన్ని గంటల నుండి చాలా రోజుల వరకు ఉంటుంది. కొంతమందికిమైగ్రేన్ ప్రారంభమయ్యే ముందు వార్నింగ్ సిగ్నల్స్ వస్తాయి. మరికొందరికి అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి వస్తుంది.



**మైగ్రేన్ యొక్క సాధారణ లక్షణాలు..**

తల ఒక వైపు తీవ్రమైన నొప్పి
కాంతి, భారీ శబ్దం లేదా వాసన వల్ల చికాకు
వికారం లేదా వాంతులు
అలసట లేదా తలతిరగడం
మెడలో భారంగా ఉండటం
మాట్లాడటం లేదా ఆలోచించడంలో ఇబ్బంది
మైగ్రేన్ నొప్పి ఎందుకు వస్తుంది

మైగ్రేషన్‌కు అనేక కారణాలు ఉండవచ్చు. నిద్ర లేకపోవడం, అధిక ఒత్తిడి, అసమతుల్య దినచర్య, ఖాళీ కడుపుతో ఉండటం, హార్మోన్ల మార్పులు, చాక్లెట్, చీజ్ లేదా ప్రాసెస్ చేసిన ఆహారాలు వంటి కొన్ని ఆహారాలు, వాతావరణంలో మార్పులు, అధిక కెఫిన్ లేదా స్క్రీన్ సమయం వంటివి మైగ్రేన్‌ను ప్రేరేపిస్తాయి.


**మైగ్రేన్ నివారించడానికి చిట్కాలు..**

క్రమం తప్పకుండా పూర్తి నిద్ర
ఆకలితో ఉండకూడదు. సమయానికి సమతుల్య భోజనం తినండి
స్క్రీన్ సమయాన్ని తగ్గించాలి. ముఖ్యంగా అర్ధరాత్రి సమయంలో..
హెవీ లైట్లు లేదా బలమైన వాసనలు ఉన్న వాతావరణాలను నివారించండి
యోగా, ప్రాణాయామం, ధ్యానంతో ఒత్తిడిని తగ్గించండి
నొప్పి ప్రారంభమైన వెంటనే నిశ్శబ్ద చీకటి గదిలో విశ్రాంతి తీసుకోండి
కొంతమంది తలపై కోల్డ్ కంప్రెస్ లేదా ఐస్ ప్యాక్ ఉంచడం ద్వారా ఉపశమనం పొందుతారు
చాక్లెట్, చీజ్, ప్రాసెస్ చేసిన మాంసం, కెఫిన్ వంటి మైగ్రేన్‌ను ప్రేరేపించే ఆహారాలకు దూరంగా ఉండండి.
ఎప్పుడు చెక్ చేసుకోవాలి..

మైగ్రేన్ పదే పదే వస్తుంటే, ఇంటి నివారణలు ఉపశమనం కలిగించకపోతే లేదా దృష్టి లోపం, మాట్లాడటంలో ఇబ్బంది, తిమ్మిరి లేదా మూర్ఛ వంటి తీవ్రమైన లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. మైగ్రేన్‌ను పూర్తిగా నయం చేయడం సాధ్యం కాదు. కానీ సరైన సమయంలో దానిని గుర్తించి నిరోధించడం ద్వారా దాని ప్రభావాన్ని చాలా వరకు తగ్గించవచ్చు.

# అమ్మాయిలు థ్రెడింగ్‌తో జాగ్రత్త..

## అందం వెనుక దాగున్న ఆరోగ్య ముప్పు



ఇటీవలి కాలంలో బ్యూటీ పార్లర్‌కి వెళ్లి ఐబ్రోస్ షేప్ చేయించుకోవడం చాలా మంది మహిళల దైనందిన జీవితంలో ఒక భాగమైపోయింది. ముఖానికి ఆకర్షణను పెంచే ఈ థ్రెడింగ్ ప్రక్రియ తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పూర్తవుతుంది.

కానీ అందంపై దృష్టి పెట్టే క్రమంలో, పార్లర్‌లలో పరిశుభ్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారనే విషయాన్ని చాలామంది విస్మరిస్తున్నారు. ఇటీవల ఒక మహిళ ఐబ్రోస్ షేప్ చేయించుకున్న తర్వాత ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవడం ఈ విషయాన్ని మరోసారి చర్చకు తెచ్చింది. ఆమెకు హెపటైటిస్ బి అనే వైరల్ ఇన్ఫెక్షన్ సోకినట్లు వైద్యులు గుర్తించారు. థ్రెడింగ్ కోసం వాడిన దారం పరిశుభ్రంగా లేకపోవడమే ఈ ఇన్ఫెక్షన్‌కు కారణమని తేలింది. కొన్ని పార్లర్‌లలో ఒకే దారాన్ని అనేక మందికి వాడటం వల్ల ఇలాంటి వైరస్‌లు ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అవకాశం ఉంది. హెపటైటిస్ బి, సి వంటి ఇన్ఫెక్షన్లతో పాటు, కొన్ని సందర్భాల్లో HIV వంటి తీవ్రమైన వ్యాధులు కూడా ఇలాంటి అపరిశుభ్రమైన పద్ధతుల ద్వారా వ్యాపించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఈ విషయంపై ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. పరిశుభ్రత పాటిం చకుండా చేసే థ్రెడింగ్, టాటూలు, రేజర్‌లను షేర్ చేసుకోవడం వల్ల ఇలాంటి ఇన్ఫెక్షన్లు ఎక్కువవుతున్నా యని తెలిపింది. ఈ వైరస్‌లు వాడిన పరికరాలపై కొన్ని రోజుల వరకు జీవించి ఉండగలవని వెల్లడించింది.

**వాటిని పరిశీలించడం తప్పనిసరి..**

ఆరోగ్యంగా ఉన్న శరీరంలో ఈ వైరస్‌లను ఎదుర్కొనే శక్తి ఉన్నప్పటికీ, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నప్పుడు అవి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. తీవ్రమైన హెపటైటిస్ బి అయితే ఆరు నెలల వరకు ఉంటుంది, ఈ సమయంలో వైరస్ శరీరమంతా వ్యాపిస్తుంది. నార్మల్ హెపటైటిస్ సోకినప్పుడు చికిత్సతో త్వరగా కోలుకోవచ్చు. కాబట్టి, థ్రెడింగ్ చేయించుకునే ముందు పార్లర్‌లో పరిశుభ్రత ఎలా ఉందో, వాడే సాధనాలు సురక్షితమైనవేనా అని తప్పకుండా పరిశీలించాలి. ఒక చిన్న నిర్లక్ష్యం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని గుర్తుంచుకోవాలి.

## భౌతిక శాస్త్రంలో డాక్టర్ పీ.ఉషకు పీహెచ్‌డీ



**జిన్నారం ఆగస్టు 1 (నినాదం) :** హైదరా బాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని పి.ఉష డాక్టరేట్ కు అర్హత సాధించారు. మెరుగైన గ్యాస్ సెన్సింగ్ అప్లికేషన్ల కోసం డోప్డ్ టిన్ ఆక్సైడ్ SnO3 మెటీరియల్స్ అభివృద్ధి, లక్షణం అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధ నకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రమేష్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.అమ్మోనియా గుర్తింపుపై ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ డోప్డ్ టిన్ ఆక్సైడ్ (SnO3) సన్నని ఫిల్మ్ ల సంశ్లేషణ, క్యారెక్టరైజేషన్, గ్యాస్-సెన్సింగ్ పనితీరుపై డాక్టర్ ఉష దృష్టి సారించినట్టు తెలియజేశారు. కాడ్మియం (Cd), మాంగనీస్ (Mn), జింక్ (n) వంటి మూలకాలతో డోపింగ్ చేయడం వల్ల టిన్ ఆక్సైడ్ సన్నని ఫిల్మ్ ల గ్యాస్-సెన్సింగ్ సామర్థ్యం గణనీయంగా పెరిగిందని, వాటిని వాస్తవ -ప్రపంచ సెన్సింగ్ అప్లికేషన్లకు ఆశాజ నక వనరులుగా ఈ అధ్యయనం వెల్లడించిం దన్నారు. సెన్సార్ టెక్నాలజీలను అభివృద్ధి చేయడం, గీతం పరిశోధనా నైపుణ్యాన్ని బలో పేతం చేయడాన్ని గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం, పలు విభా గాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### అన్నపూర్ణేశ్వరి దేవీ ఆలయంలో
## కార్పొరేటర్ ప్రత్యేక పూజలు

**అనంతరం అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం) :** గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ సరిహద్దులో వెలసిన మాత యోగా అన్నపూర్ణ దేవి ఆలయం లో యోగా చార్య దేవాలయ వ్యవస్థాపకులు జగన్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలో బిజెపి నేత డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సామూహిక అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ జూనియర్ కాలేజ్ ఫిషర్స్ డే





**అల్వాల్, ఆగస్టు 1( నినాదం న్యూస్):** అల్వాల్ లోని నారాయణ జూనియర్ కాలేజీ లో ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్. ఫ్రెషర్స్ డే వి పి ఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఫిషర్స్ డే సెలబ్రేషన్. అనేది కొత్తగా కాలేజీలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలికే కార్యక్రమం. కాలేజీ జీవితాన్ని ప్రారంభించే విద్యార్థులకు, సీనియర్ విద్యార్థులతో కలిసిపోయి ఒకరికి ఒకరు పరిచయం ఏర్పడడానికి ఇది ఒక మంచి అవకాశం అని ,అందుకే ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్ ఉంటుందని అల్వాల్ నారాయణ విద్యా సంస్థ ప్రిన్సిపల్ రాధాకృష్ణ గౌడ్ తెలిపారు. విద్యార్థిని ఆటపాటలతో నృత్యా లతో కేరింతల నడుమ ఆహ్లాదకరమైన వాతా వరణంలో నిర్వహించుకున్నారు. విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ఏటీఎం ఉదయ్ కుమార్, డీన్ అమరేశ్వర్ మరియు కాలేజీ లెక్చరర్లు. విద్యార్థి విద్యార్థి సిబ్బంది పాల్గొన్నారు.

## గజిట్ నెం19 ప్రకారం బాధితులందరికీ న్యాయం

**గ్రామసభలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**



**కొడంగల్, ఆగష్టు 01 (నినాదం) :** కొడంగల్ పట్టణంలోని శ్రీమహాలక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధి లో భాగంగా ఇండ్లు కోల్పోతున్న బాధితులందరికీ గతనెల 14 వ తేదీన విడుదల చేసిన గజిట్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లస్థలాలు కేటాయించి, ఇంటినిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. ఇండ్లు కోల్పోతున్న వ్యక్తులతో గ్రామసభ నిర్వహించి ఆయన మాట్లాడారు. ఎవరూ అధైర్యపడవద్దనీ, ఇండ్లు కోల్పోతున్న ప్రతి వ్యక్తి కి న్యాయం జరుగుతుందని, పొరపాటున ఎవరికైనా లబ్ధి అందకపోతే తహసీల్దార్ కార్యాలయంలో గాని, మున్సిపల్ కార్యాలయం లోగాని, రెవెన్యూ కార్యాలయంలో గాని దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.బాధితులకు కేటాయించిన ఇండ్ల స్థలాలకు సంబంధించి త్వరలో సర్వే చేయించి అందరికీ సమన్యాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ బి.విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఎస్సై జివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ కలెక్టరేట్‌లో వైభవంగా బోనాలు

**అమ్మ వారిని దర్శించుకున్న కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్లు, అధికారులు**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఆగస్టు1(నినాదం):** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు. శ్రీమాతా భువనేశ్వరి అమ్మవారికి శుక్రవారం బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా అధికారులు, ఉద్యోగులు వేడుకల్లో పాల్గొన్నారు. కలెక్టర్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. , జిల్లా అధికారులు, తొటి ఉద్యోగులు పోతురాజుల విన్యాసాలతో ఉరేగింపుగా సాగి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారి బోనాల ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా ఆలయ మర్యాదలతో నిర్వహించారు. ఎస్సీ వెల్ఫేర్ అధికారి జి. వినోద్ కుమార్ జిల్లా టిజిఓ అధ్యక్షులు జి. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఏర్పాటు చేపట్టారు. రాష్ట్ర ఆద్యక్షులు ఏలూరి శ్రీనివాస్‌రావు, కార్యదర్శి ఎ. కురుమూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ ఆర్ఎస్. చంద్రవతి, డిఆర్‌డిఏ సాంబశివరావు, జెడ్పీ సిఇఓ కాంతమ్మ, కలెక్టరేట్ పరిపాలన రామోహన్, జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీ లక్ష్మి, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయ్, వివిధ శాఖల జిల్లా అధికారలు, ఉద్యోగులు తదితరలు పాల్గొన్నారు.

### ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం
## ఏర్పరుచుకున్న కూన వెంకటేష్ గౌడ్

**దివంగత కూన వెంకటేష్ గౌడ్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే కేపీ.వివేకానందు**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ బాలాజీ లేఔట్ లో కె.వి.ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన "కూన వెంకటేష్ గౌడ్ విగ్రహావిష్కరణ" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై కూన వెంకటేష్ విగ్రహానికి పూలమాలవేసి వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరాడం బరుడు, పేదల పాలిటి పెన్నిధి ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న నేత కూన వెంకటేష్ గౌడ్ అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలతో పేదల అభ్యున్నతికై కృషిచేసిన జననాయకుడు కూన వెంకటేష్ గౌడ్ ప్రజల గుండెల్లో కలకాలం ఉంటారన్నారు.ఈ కార్యక్ర మంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, హమీద్, శివా నాయక్, జునైద్, ప్రసాద్, వాహీద్, గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### దివంగత కూన వెంకటేష్ గౌడ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ గాజులరామారం డివిజన్ బాలాజీ లేఔట్ లోని కె వి ఎస్ ఫంక్షన్ హాల్ ఆవరణలో దివంగిత కూన వెంకటేష్ గౌడ్ విగ్రహాన్ని వెంకటేష్ గౌడ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. కూన వెంకటేష్ గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, మురళీకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, ఆగస్టు 1 (నినాదం) :** వసతి గృహాల్లో, ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న మరమత్తు పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాల, బీ.సీ.వసతి గృహం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బీ.సీ. వసతి గృహం పనులను పూర్తి చేసి ఆగస్టు 15 లోపు అన్ని వసతులతో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడంతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందించాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ పాఠశాలలోని తరగతి గదిని సందర్శించారు. ఆయన విద్యార్థినిలతో మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఇంగ్లీషులోనే మాట్లాడుకోవాలని, అప్పుడే ఇంగ్లీషును అనర్గళంగా మాట్లాడే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కావాసల్సిన సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థినీలకు నోటు పుస్తకాలను అందజేశారు. మండలంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్మాణాలు చేపట్టుకుంటున్న లబ్ధిదారులకు చెల్లింపుల్లో ఏదైనా సాంకేతిక లోపం ఉంటే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టుకుంటున్న తీరును పరిశీలించి లబ్ధిదారుతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బుచ్చయ్య, ఎంపీడీవో అనురాధ, ప్రిన్సిపాల్ లు, వైద్యాధికారి కృష్ణకుమార్, శ్రీలత, పంచాయతీ కార్యదర్శి నవనీత తదితరులు పాల్గొన్నారు.

### మాదాపూర్ దుర్గం చెరువులో
## వ్యక్తి మృతదేహం లభ్యం



**అల్వాల్, ఆగస్టు1 నినాదం న్యూస్) :** మాదాపూర్ దుర్గం చెరువులో వ్యక్తి మృతి దేహం లభ్యం మృతుడు సికింద్రాబాద్ తిరుమలగిరి కి చెందిన వ్యాపారవేత్త చంద్రేష్ జైన (34) గా గుర్తింపు గురువారం అల్వాల్ పోలీస్ స్టేషన్లో చంద్రేష్ జైన్ పై మిస్సింగ్ కేసు నమోదు పోలీసులు.తండ్రి చనిపోవడంతో పాటు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డ చంద్రేష్ జైన్మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలింపుకేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న మాదాపూర్ పోలీసులు...

## స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు కొడంగల్ ఎంజెపి విద్యార్థులు ఎంపిక

**అభినందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు**



**కొడంగల్, ఆగష్టు,01 (నినాదం) :** స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ కు కొడంగల్ ఎంజెపి పాఠశాల నుండి 9మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె.నగేష్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంజెపి పాఠశాల లలో ప్రవేశ పరీక్ష నిర్వహించగా గత నాలుగు రోజుల క్రితం వెల్లడించిన ఫలితాలలో తమ విద్యార్థులు ఎంపికవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మొత్తం 40 మంది విద్యార్థులు ఎంపికవ్వగా అందులో కొడంగల్ ఎంజెపి నుండి 9 మంది విద్యార్థులు ఎంపికవ్వడం గొప్పవిషయమన్నారు. ఎంపికైన విద్యార్థులను ఈనెల 4వ తేదీన భువనగిరి లోని ఎస్ ఓఈ పాఠశాల కు పంపించనున్నట్లు తెలిపారు. ఎస్ ఓ ఈ కో ఎంపికైన విద్యార్థుల కు 8వ తరగతి నుంచే నీట్, ఎంసెట్ తరహాలో ప్రత్యేక శ్రద్ధతో తరగతులు బోధిస్తారనీ,ప్రతిభ కలిగిన మధ్యతరగతి విద్యార్థుల కు ఇదొక మంచి అవకాశం గా ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా ఎస్ ఓఈ కి విద్యార్థులు ఎంపికవ్వడం పట్ల విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఎస్ ఓఈ కి వెళ్ళిన విద్యార్థులు మరింత శ్రద్ధతో చదవాలని, లక్ష్యం చేరుకునే వరకు పట్టువదలరాదనీ విద్యార్థులకు సూచించారు.

## పేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

**బొంతు శ్రీదేవి యాదవ్**



**నాచారం, ఆగస్టు 1 ( నినాదం న్యూస్ ) :** పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లిలో ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజన పథకం కేంద్రంను సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ముఖ్యంగా పేదలకు మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన ఆహారము అందించేందుకు కృషి చేయడంతో పాటు ఉదయం అల్పాహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం హర్షనీయమన్నారు. పెద్ద చర్లపల్లి బస్ స్టాప్ లో త్వరలో అల్పాహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ సిబ్బంది , ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి బొడిగె ప్రభు గౌడ్, నాయకులు బత్తుల శ్రీకాంత్ యాదవ్, సానేం రాజు గౌడ్, భాను చందర్, భరత్ రాజ్, సదానందం, మాదిలేటి తదితరులు పాల్గొన్నారు.

### ఫలహారం బండి ఊరేగింపులో
## పాల్గొన్న కార్పొరేటర్



**నాచారం, ఆగస్టు 1 ( నినాదం న్యూస్ ) :** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ రజిత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమం లో పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు తీసు కున్న జిహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.

## కాలనీలోని ప్రధాన సమస్యలు పరిష్కరించాలి

**దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత**





**కీసర, ఆగస్టు1, (నినాదం) :** కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ స్థానిక మాజీ 5వ వార్డ్ కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మునిసిపల్ కమిషనర్ అయిన టువంటి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారిని కలిసి కాలనీలోని ప్రధాన సమస్యలు మంచి నీరు, కాలనీ శుభ్రత గురించి వివరించడం జరిగింది. తాము వివరించిన సమస్యలను విని కమీషనర్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని తెలపడం జరిగింది. కాలనీ వాసుల తరుపున కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. మాజీ వార్డ్ సభ్యులు కొత్త భాస్కర్ గౌడ్, కాలనీ మాజీ అధ్యక్షులు ఎం కె పెంటాజీ, కాలనీ వాసులు వరగంటి గణేష్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆరోగ్య
## విద్యా సంస్థలు అద్దె భవనాలు


**శాశ్వత భవనాల కోసం ప్రణాళిక**
**జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో**
**ఆదేశాలు చేసిన కలెక్టర్ మను చౌదరి**



**మేడ్చల్ మల్కాజ్‌గిరి ప్రతినిధి, ఆగస్టు1(నినాదం):** వర్షకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రజలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ రెవెన్యూ, వైద్య, విద్య శాఖ, ఇతర జిల్లా అధికారులతో ప్రభుత్వ భూములు పరిరక్షణ, వర్షాకాలం వల్ల సంబించే వ్యాధుల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తల అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి ఆయన సమీక్షించారు. కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో అద్దె భవనాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రాలు, విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు, తమ పరిధిలో ఖాళీగా వున్న ప్రభుత్వ భూములను గుర్తించి నివేధిక లను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. 15వ ఆర్థిక కమీషన్ ద్వారా కేటాయింబడిన నిధులను వినియోగించుకొని జిల్లాలో ఆరోగ్య కేంద్రా లను నిర్మాణాలు చేపట్టాలన్నారు. జిల్లా లో నూతనంగా నడుపబడుతున్న పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపా యాలు సత్వరమే కల్పించేదుకు చర్యలు తీసుకోవాలిని మున్సిపల్ అధికారులకు సూచించారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ పథకం కింద అర్హులై ఉండి , 60 సంవత్సరాల లోపు మృతి చెందిన ప్రతి ఒక్కరికి రూ. 20 వేల ఆర్థిక సహాయం అందిం చాలని ఆదేశించారు. స్లమ్స్ ఏరియాలను గుర్తించి అక్కడ చిన్న చిన్న ఇళ్లలో ఉండే వారికి ప్రభుత్వప జి ప్లస్ 3,4 అంతస్తులలో పక్కా ఇళ్లు నిర్మించేందుకు నివేదికలను సమర్పించాలని సంబం ధిత అదికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ హరిప్రియ, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యామ్‌ప్రకాష్, తహాశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ డిప్యూటీ మేయర్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు**
**పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం**



**జవహర్ నగర్ ఆగస్టు 1(నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడు, రెడ్డి శెట్టి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, తదితరులు మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాసులుకు కేక్ కట్ చేసి పూలమాలలు వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో పార్టీ శ్రేణులు, అభిమానులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి ముఖ్య అతిథిగా జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేశ్ గౌడ్ హాజరయ్యారు. అనంతరం ఆయనకు శాంతి కోటేశ్ గౌడ్ పూలమాల వేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాంతి కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ, "రెడ్డి శెట్టి శ్రీనివాస్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు ఆయన ప్రజా సేవ తోబాటు అంకితభావంతో పనిచేస్తున్నారు ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు, అభిమానులు తమ ప్రియతమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలు, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపాయి. ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్షను ఈ వేడుకలు మరింత పెంచాయని పలువురు కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళా కార్యకర్తలు, యువత, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అందరి సమక్షంలో శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు . ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులోనూ ప్రజలకు మరింత సేవ చేస్తానని, అందరి సహకారంతో ముందుకు సాగుతానని ఆయన తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుక పార్టీ శ్రేణులకు ఒక ఉత్సాహపూరితమైన వేదికగా నిలిచింది.

# రిషిక ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

### 12 ఏళ్ల బాలుడికి శాస్త్ర చికిత్స

### సంతోషంలో కుటుంబ సభ్యులు





**జమ్మికుంట, ఆగస్టు 1 (నినాదం) :** అక్యూట్ అపెండిసైటిస్ అనారోగ్యంతో బాధపడుతున్న ఓ బాలుడికి జమ్మికుంట పట్టణంలోని రిషిక తల్లి పిల్లల ఆసుపత్రిలో అరుదైన చికిత్స చేసి ఆ కుటుంబంలో వెలుగులు నింపారు వైద్యులు బి రమేష్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి. వీణవంక మండల కేంద్రానికి చెందిన వీరస్వామి కుమారుడు కోజుల అభిరామ్ గత నాలుగు రోజులుగా తీవ్ర మైన జ్వరంతోపాటు వాంతు లు కడుపు నొప్పితో బాధప డుతూ జమ్మికుంట పట్టణం లోని రిషిక మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ పీడియాట్రిక్ కన్స ల్టెంట్ డాక్టర్ రమేష్ వద్దకు వచ్చారు. చిన్నారికి పరీక్షలు నిర్వహించిన అనంతరం అనారోగ్యంతో బాధపడటమే కాకుండా మెక్ బర్నీ టెండర్నెస్ ఉన్నట్లుగా వైద్యులు గుర్తించారు. రిషిక ఆసుపత్రిలో జనరల్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ రమేష్ లు ఆల్ట్రా సౌండ్ సహాయంతో అ క్యూట్ అపెండిసైటిస్ శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. చిన్నారికి వచ్చిన రోగాన్ని సకాలంలో గుర్తించి సరియైన సమయంలో ఆపరేషన్ నిర్వహించి బాలుడి ప్రాణాలను కాపాడిన వైద్యులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ కరీంనగర్ లాంటి పట్టణాలలో ఉండే సౌకర్యాలతో జమ్మికుంట రిషిక తల్లి పిల్లల ఆస్పత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు ఉండడం శుభ పరిణామం అని ఇలాంటి ఆసుపత్రి ఇక్కడ ఏర్పాటుచేసిన డాక్టర్ రమేష్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# గుమ్మడి మల్లేశం సేవలు అభినందనీయం

### కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు




**జమ్మికుంట, ఆగస్టు 1(నినాదం) :** కరీంనగర్ జిల్లా కేడిసిసి బ్యాంక్ గొల్లపల్లి శాఖ మేనేజర్ గా విధులు నిర్వహించిన గుమ్మడి మల్లేశం సేవలు అభినందనీయమని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్రావు అన్నారు. శుక్రవారం కరీంనగర్ కేడీసీసీ కార్యాలయంలో జరిగిన పదవీ విరమణలో ముఖ్య అతిథిగా టెస్కాబ్ , చైర్మన్ కొండూరి రవీందర్, వైస్ చైర్మన్ పింగిలి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మడి మల్లేశం ఉద్యోగ విరమణ తర్వాత తాను మంచి శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలన్నారు. మల్లేశం అటెం డర్ స్థాయి మేనేజర్ ఎదగడం చాలా గొప్పదన్నారు. గౌరవం ఇవ్వడంలో నాంది మల్లేశం .చదువు తో పనీ లేకుండా ట్యాలెంట్ తో పైకొచ్చిన వ్యక్తి. అయన వినయ విధేయతతో పనిచేసి ఉద్యోగ ధర్మం పాటించిన వ్యక్తి మల్లేశం అన్నారు. వారు బ్యాంక్ యొక్క విధివిధానాలు పాటిస్తు సేవలం దించారు. సంస్థ ఉన్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు. 30 సంవత్సరాలు బ్యాంకు సేవలు అందించి రిటైర్మెంట్ కూడా సంతోషం అన్నారు .ఏ పని చెప్పిన అంకితభవంతో పనిచేశారన్నారు.

# పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

### సీఎం ఫోటోతో డ్యూటీ అటెండెన్స్




**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు1 (నినాదం) :** ప్రభుత్వ ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరయ్యేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ఫెషియల్ రికగ్ నైజేషన్ యాప్ ను తెచ్చింది. ఈ యాప్ ను ఆశామాశిగా భావించిన జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందయ్య పల్లె గ్రామ కార్యదర్శి రాజన్న ఏకంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫోటో నే వాడుతూ విధులకు హాజరైనట్లు అటెండెన్స్ వేసేసు కొంటున్నాడు. వాస్తవానికి పంచాయతీ ఆఫీస్ నుంచి ఫెషియల్ రికగ్ నైజేషన్ యాప్ ను ఓపెన్ చేసి సెల్ఫీ ఫోటోతో అటెండెన్స్ నమోదు చేసుకునేలా ప్రభుత్వం ఈ యాప్ ను రూపొందించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాప్ పనితీరును పరిశీలించిన రాష్ట్ర స్థాయి అధికారులకు కొన్ని చోట్ల ఇతర ప్రాంతాల్లో వుంటూ అటెండన్స్ వేసుకొంటున్నట్లు అధికారులు గుర్తించారు. ఇదే క్రమములో బుగ్గారం మండలం చందయ్య పల్లె పంచాయతీ కార్యదర్శి రాజన్న ఏకంగా ముఖ్య మంత్రి ఫోటోనే అప్ లోడ్ చేసి అటెండెన్స్ వేసుకొంటున్నట్లు గుర్తించారు. ఇదే తరహా లో రంగా రెడ్డి జిల్లా లోను మరో ఇద్దరు కార్యదర్శులు ముఖ్య మంత్రి ఫోటోను వాడినట్లు గుర్తించారు. మంత్రి సీతక్క ఆదేశాల తో వీరి సస్పెన్షన్ కు ఆదేశాలు జారీ చేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఉప్పల్ మహంకాళి అమ్మ బోనాల జాతర

### కనుల విందుగా పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఆగస్టు1, (నినాదం):** మహంకాళి బోనాలను పురస్కరించుకొని గురువారం ఉప్పల్ లో మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజయవాడ నుండి వచ్చిన కళాకారులు పలు దేవతా మూర్తుల వేషాధారణతో చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదే కాకుండా కాశీ నుండి వచ్చిన అఘోరాలతో ప్రత్యేక సందడి నెలకొంది. ఫలహారం బండి ఊరేగింపు, దేవతామూర్తుల వేషాధారణతో కళాకారుల ప్రదర్శనలతో ఉప్పల్ లోని వీధులు, ప్రధాన రహదారులపై సందడి వాతావరణం ఏర్పడింది. ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఎంపిఆర్ అంగరంగ వైభవంగా ఫలహారపు బండి ఊరేగింపు ప్రతి యాడాది ఘనంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఫలహారపు బండ్ల ఊరేగింపునకు ఉప్పల్ ప్రత్యేకమన్నారు. ప్రజాధరణ కలిగిన పరమేశ్వర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అమ్మవారిని ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్పూర్ణ యాదవ్ , కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బసూరి నాగశేషు, మాజీ ఏ ఎం సి మాజీ డైరెక్టర్ కొబ్బసూరి నాగరాజు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు జి సత్యనారాయణ, టి శ్రీహరి, శ్రీధర్ రెడ్డి, జి బాల్ రాజ్, ప్రదీప్, కృష్ణ, హరి,గౌతమ్, శ్రీకాంత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సమస్య రాకుండా చూడాలి

### చిన్నకల్వల ప్యాక్స్ లోని ఎరువుల గోదాంను అకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**సుల్తానాబాద్, ఆగస్టు 1 (నినాదం):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో యూరియా కొరత రాకుండా కట్టుదిట్టమైన చర్య లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశిం చారు.సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రా మంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘంలోని ఎరువుల గోదాంను శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, అధికారులకు తగు సూ చనలు,సలహాలు చేశారు. యూరియాకి సంబం ధించిన మార్క్ఫెడ్ వారికి ఎప్పటిదప్పుడు డ్యూ స్ లేకుండా చూసుకొని సంబంధిత వ్యవసాయ అధికారు లకు సూచించాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు సంఘం లో 5500 బస్తాలు అమ్మ కం జరగగా, ఆగస్టు నెలలో 4500 బస్తాలు అవస రమని ప్యాక్స్ సీఈవో రమేష్ , ఏవో నాగార్జున కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం గోదాము లలో ఎరువుల స్టాక్ ను పరిశీలించిన కలెక్టర్ రై తులకు సకాలంలో ఎరువులను అందించాలని తెలిపారు. రైతులు ఎవరైనా పట్టదార్ పాస్ బుక్ లేకుండా వస్తే, వారిని తిరిగి పంపవద్దని, భూమి ఎక్కడ సాగు చేస్తున్నారో వివరాలు తెలుసుకొని ఎరువులు అందించాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంపీఓ, మండల వ్యవసాయ అధికారి, సింగిల్ విండో సీఈవో రమేష్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# కార్యశీలురు దొంతరవేన రమేశ యాదవ్



### బిజెపి అధిష్టానం
### చాన్స్ ఇస్తే జెడ్పీటీసీ బరిలో..
### బీసీ నాయకుడిగా ప్రజల్లో పలుకుబడి

**జమ్మికుంట, ఆగస్టు 1(నినాదం) :** జమ్మికుంట మం డలం మాచనపల్లి గ్రామానికి చెందిన దొంతర వేన రమేశ్ యాదవ్ క్రమశిక్షణ గల కార్యకర్తని చెప్పొచ్చు. ప్రజా సంక్షేమం కోసం పరితపించే ఆయన.. నిత్యం జనంతో మమేకమవుతూ ముందుకు సాగుతారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా జెడ్పీటీసీ సభ్యుడిగా బరిలో నిలిచేందుకు ఆయన సం'సిద్ధంగా' ఉన్నారు.

2006 నుంచి 2018 వరకు మాచనపల్లి ఉపసర్పంచ్గా పనిచేశారు. 2019లో మాచనపల్లి ఎంపీటీసీగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారు. ఇక హొరాహొరీగా 2021లో జరిగిన హుజ రాబాద్ ఉప ఎన్నికల్లో ఈటల రాజేందర్తో పాటు బీజేపీలో చేరి చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ వస్తు న్నారు. ప్రస్తుతం ఓబీసీ మోర్చా జమ్మికుంట మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. రిజర్వేషన్ కలిసి వచ్చి అధిష్టానం ఆదేశిస్తే ఒక బీసీ బిడ్డగా జమ్మికుంట జెడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచి, గెలుస్తానని రమేశ్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజా సంక్షేమం కోసం పార్టీ ఆదేశాలను పాటిస్తూ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తానని, ప్రజలు ఆశీర్వదించి ఒక అవకాశం ఇస్తే జడ్పీటిసిగా మండల ప్రజలకు సేవలు అందిస్తానని వెల్లడించారు. స్థానిక బిజెపి కార్యకర్తలను నాయ కులను కలుపుకొని బరిలో ఉంటానని వారందరి సహకారంతో గెలుస్తానని ఆయన తెలిపారు.

**ప్రజలతో మమేకమై ముందుకు సాగుతా..**

బీజేపీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేస్తున్నానని, అధిష్టానం తనకు అవకాశం ఇస్తే తప్పకుండా గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు బీసీల నుంచి సంపూర్ణ మద్దతు ఉందని, అన్ని వర్గాలను కలుపుకొని పోయి వారి సమస్యలను పరిష్కరించడంలో ముందు వరుసలో ఉంటానని, పార్టీ ఆశీస్సులతోపాటు ప్రజల దీవెనలు ఉండాలని ఆయన కోరుతున్నారు.

# శాంతినగర్లో తల్లిపాల వారోత్సవాలు





**కరీంనగర్ బ్యూరో (నినాదం) :** మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ మండల్ కొత్తపల్లి సెక్టార్ శాంతినగర్ అంగన్వాడీ కేంద్రం లో శుక్ర వా రం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీఓ సబిత హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగష్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాలు అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. పుట్టిన గంట లోపు ముర్రు పాలు పట్టడం వలన కలిగే లాభాల, నార్మల్ డెలివరీ యొక్క ఇంపార్టెన్స్ గురుంచి తెలిపారు.మహిళల తమ సమస్యలు ఏవైనా శుక్రవారం సభలో విన్నవించుకోవచ్చని. ప్రతి మహిళా గర్భిణీ బాలింత శుక్రవారం సభకు తప్పక హాజరు కావాలని సూచించారు సభలో పలు విషయాలు చర్చించుకోవడం ద్వారా మహిళల్లో మానసిక ఉత్తేజం కలుగుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పిల్లలు సృజనాత్మకతను పెంపొందించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమంలో జిల్లాలో మహిళలందరికీ సుమారు 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్ష అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన సీడీపీఓ సబిత, సఖీ లక్ష్మి, చైల్డ్లైన్ సంపత్, మహేష్, సూపర్వైజర్ స్వప్న , సతీష్, గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు అంగన్వాడి టీచర్, ఆశా పాల్గొన్నారు

# నూతన ఎంపీడీవో కృపాకర్ బాధ్యతల స్వీకరణ



**వెల్గటూర్, ఆగస్ట్1 (నినాదం):** వెల్గటూర్ మండల నూతన ఎంపీడీవో గాడి కృపాకర్ జూలై 31 వ తేదీన బాధ్యతలు చేప ట్టారు. గతంలో ఇక్కడ ఎంపీడ వో గా పని చేసి,జూలై 30 వ తేదీన పదవీ విరమణ చేసిన జక్కుల శ్రీనివాస్ స్థానంలో నూతన ఎంపీడీవో గా కృపాకర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్ర మాలు సత్వరమే ప్రజలకు అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

### మహాదేవునికి కదంబ పుష్పాభిషేకం



**జమ్మికుంట, ఆగస్టు 1(నినాదం) :** హర హర శంకర మహా దేవ.. శంభో శంకర అంటూ వందలాది మంది మహిళలు జమ్మికుంట పట్టణంలోని అతి పురాతనమైన విశ్వేశ్వర స్వామి దేవాలయంలో రెండవ శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. పరమశి వునికి కదంబ పుష్పాలతో అభిషేకం చేశారు. అనంతరం అన్నపూర్ణాదేవికి కుంకుమార్చనను నిర్వహించి ఓడి బియ్యాన్ని సమర్పించారు. శివాలయంలో సాయంత్రం మహిళలు లలితా సహస్ర పారాయణం చేసి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

# లెక్కల మాస్టారైన జిల్లా కలెక్టర్

### కస్తూరిబా విద్యార్థులకు బోధన



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 1(నినాదం) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ లెక్కల మాస్టారుగా మారారు. సారంగాపూర్ మండలం లోని కస్తూరి భా గాంధీ విద్యాలయంలో తనిఖీ కై వెళ్లిన కలెక్టర్ ఎనిమిదవ తరగతిలోకి వెళ్లి మాథ్స్ పుస్తకాన్ని విద్యార్థుల నుంచి తీసుకొన్న కలెక్టర్ లీనియర్ ఈక్వెషన్ అనే పాఠాన్ని ఎంచుకొని విద్యార్థుల సామర్థ్యాన్ని ప్రశ్నించారు. సింపుల్ ఆల్ జీబ్రిక్ ఎక్స్ స్పెషన్స్ అనే లీనరి ఈక్వేషన్స్ ను బోర్డుపై వ్రాసిన కలెక్టర్ విద్యార్థుల నుంచి జవాబులను రాబట్టారు. సంతోషం వ్యక్తం చేసిన కలెక్టర్ సత్య ప్రసాద్ ఆ పాఠశాల పరిస రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు కళ్ళకు గంతలు కట్టుకొని అపరిచితులు వేసుకొన్న దుస్తుల రంగులను గుర్తించి చెప్పడంతో కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ అక్కడి సిబ్బంది కీ పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్. డి. వో మధుసూదన్, జిల్లా విద్యాధికారి రాము, తహసీల్దార్, ఎంపిడివో తోపాటు సంబంధిత అధికారులు ఉన్నారు.

# అభిమానం చాటుకున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు



**కరీంనగర్ బ్యూరో (నినాదం):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వం పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికీ చెందిన నాయిని నరహరి- లావణ్య దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా ఇల్లు లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో తమకు ఇల్లు మంజూరి అయ్యిందని, చాలా సంవత్సరాల ఎదురు చూపుల తర్వాత స్వంత ఇంటి కల నెరవేరడం పట్ల సంతొషం వ్యక్తం చేశారు..

ఇల్లు నిర్మాణ దశలో ఉండి ప్రస్తుతం కడప పెట్టుకుంటున్నా సందర్భంగా పూజా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటంతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.ప్రజా ప్రభుత్వంలో తమకు అన్ని రకాల పథకాలు అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.

# రోడ్డుపై స్తంభం.. రాకపోకలకు గండం

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 1 (నినాదం):** నస్పూర్ పట్ట ణంలో నస్పూర్ గేటు వద్ద రోడ్డుపైన స్తంభం ప్రమాదకరంగా ఉంది. ఇటీవల అధికారులు రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. కానీ విద్యుత్ స్తంభం అలాగే ఉంచారు. ఈ మార్గంలో నిత్యం రద్దీ ఎక్కువగా ఉంటుంది. రాత్రివేళల్లో అప్రమత్తంగా లేకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు అధికారులు స్పందించి స్తంభాన్ని పక్కకు ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# మహాగర్జన జయప్రదం చేయండి

### ఎమార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు



**కొడంగల్ ఆగష్టు,01 (నినాదం) :** నేడు కొడంగల్ పట్టణంలోని కెఎస్ వి ఫంక్షన్ హాలులో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు చే నిర్వ హించే మహాగర్జన ను జయప్రదం చేయాలని ఎంఆర్పిఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.ఈనెల 13న హైదరాబాద్ లో నిర్వహించే మహాగర్జనకు సిద్ధం కావాలని, పింఛన్ల పెంపు పై రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి ని ఎండగట్టేందుకు ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రసంగించ నున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో విహెచ్ పిఎస్ జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, రాంబాబు, ఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షుడు డా"మున్నంగి నాగరాజు మాదిగ, జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివమాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు సొట్ట నరేంద్ర మాదిగ, జిల్లా అధ్యక్షుడు పిల్లికండ్ల ఆనంద్ మాదిగ, అంబేద్కర్ ప్రజాసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు, అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చెవిటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బాక్స్ డ్రైన్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలు తొలగింపు



**నాచారం, ఆగస్టు 1 ( నినాదం న్యూస్ ) :** మల్లాపూర్ డివిజన్ భవాని నగర్ కాలనీలో కొద్దిరోజుల ముందు గ్రేటర్ హైదరాబా ద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా వెలువడిన సమస్యలో ప్రధాన సమస్యగా కాలనీ కమాన్ వద్దా రెండేళ్ల ముందు శంకుస్థాపన చేసిన బాక్స్ డ్రైన్ పనులు మొదలుకాక పోవడంతో కాలనీ ప్రజలు ఇబ్బంది పడ్తున్న విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కార్యనిర్వాహక ఇంజనీర్ నాగేందర్ ని జులై 16న నెమలి అనిల్ కుమార్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అధికారులు బాక్స్ డ్రైన్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలను తొలగించే పనులను ప్రారం భించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఎలక్ట్రికల్ ఏఈ నాగరాజ్, భవాని నగర్ కాలనీ సలహాదారు శ్రీమన్నా రాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, నాయకులు నెమలి సురేష్, సురేష్ గౌడ్, పైళ్ల శ్రీనివాస్, సురేష్, పవన్, రంజిత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్

### 45 వాహనాలు స్వాధీనం

### స్థానికులకు పలు అంశాలపై అవగాహన





**కరీంనగర్ బ్యూరో (నినాదం):** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్లో పలు అంశాలపై తనిఖీలు నిర్వహించారు. పాత నేరస్థుల గురించి ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 45 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 43 బైకులు, 2 ఆటోలు ఉన్నాయి. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

**సైబర్ నేరాలపై అవగాహన:** సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, నేరానికి గురైతే వెంటనే గంట లో పు 1930 కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును తిరిగి పొందవచ్చని తెలిపారు.

**మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై హెచ్చరిక:** మాదక ద్రవ్యాలను అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని స్పష్టం చేశారు. వాటి వలన కలిగే దుష్పరి ణామాలపై అవగాహన కల్పించారు.

**షీ టీం అవగాహన :** షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీలత మాట్లాడుతూ, సామాజిక మీడియా వేదికగా జరుగుతున్న మోసాల గురించి విద్యార్థినులకు వివరించారు. ఆకతాయిల వేధింపులకు గురైతే షీ టీమ్కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆమె హామీ ఇచ్చారు.

**ట్రాఫిక్ నియమాలు,రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన:** ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల పై అవగాహనా కల్పించారు. ప్రమాదాలు రోడ్డు నియమాలను పాటించకపోవడం వలన జరుగుతున్నాయని తెలిపారు. భాద్యతగా ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని కొరారు.

**అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు:** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్ప వని కమీషనర్ హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామని పోలీస్ కమీషనర్ తో పాటు స్థాని కులు, విద్యార్థులు, అధికారులంతా ప్రతిజ్ఞ చేసారు. కార్యక్ర మం లో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు నిరంజన్ రెడ్డి, శ్రీలత, పుల్లయ్య, ప్రదీప్ కుమార్ లతో పాటు దాదాపు150 పోలీసు అధికారులు, సిబ్బంది, 500 మంది స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'ఇందిరమ్మ' నిర్మాణాలు తొందరగా పూర్తిచేయాలి

## కలెక్టర్ రాహుల్ శర్మ
### అధికారులతో కలిసి ఘనపురం మండలంలో పర్యటన

**భూపాలపల్లి, ఆగస్టు 1 (నినాదం):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం గణపురం మండలంలో ఎస్సి కాలనీ, బుర్రకాయలగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ప్రాథమిక సహకార సంఘం ఎరువుల దుకాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల ఆరోగ్య కేంద్రాలను, తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు, స్టోర్ రూము తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులతో ముకాముఖీ మాట్లాడారు. నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా నాణ్యత పాటిస్తూ వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారులకు నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించి, అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చే దిశగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు.
ప్రతి ఇంటి నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులు వీలైనంత తొందరగా గృహ ప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ సత్వరం పనులు పూర్తి అయ్యేలా పని చేస్తేనే లక్ష్యాన్ని సాధించగలమన్నారు. గణపురం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని గృహ నిర్మాణ శాఖ పిడిని అడిగి తెలుసుకున్నారు. ఇసుక ఎక్కడి నుండి తెస్తున్నారని అడిగి తెలుసుకుని ఇసుక ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**పశు వైద్యశాల తనిఖీ..**
అనంతరం ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. పశువుల





చికిత్స కు వచ్చిన రైతులతో వైద్యసేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందులు స్టాకు ఉంచాలని, పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయాలని సూచించారు. పశు సంపదను కాపాడుకోవాలని తెలిపారు. అవసరమైన మందుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలని పశు సంవర్ధక శాఖ డిడిని సూచించారు.

**ప్రాథమిక సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రం తనిఖీ..**
అనంతరం ఘనపురం మండలంలోని పిఎసిఎస్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతులు అవసరం మేర తీసుకోవాలని సూచించారు. ధరల పట్టిక, స్టాకు రిజిస్టర్ పరిశీలించారు. ఈ రోజు ఇప్పటి వరకు ఎంత మంది రైతులు యూరియా తీసుకున్నారని వివరాలు అడుగగా 13 మంది రైతులకు 30 బస్తాలు యూరియా ఇచ్చామని తెలిపారు. ఎరువులు, విత్తన దుకాణాలను నిత్యం పర్యవేక్షణ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

**తహసీల్ కార్యాలయం తనిఖీ..**
తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు, స్టోర్ రూములను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు భూ భారతి దరఖాస్తులు. పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. నోటీసు లు జారీ, విచారణ ప్రక్రియ, దరఖాస్తులు తిరస్కరణ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తిరస్కరించిన దరఖాస్తు దారులకు కారణాలు తెలియచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలి..**
జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ పరికరం ఏర్పాటుకు చేపట్టిన పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సమయానుకూలంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిటీ స్కాన్ పరికరం ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు పనుల్లో ఆలస్యం లేకుండా, సంబంధిత ఇంజినీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటుతో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా
# చర్యలు తీసుకోవాలి



**కమలాపూర్ ఆగస్టు 1 (నినాదం):** వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎస్ లక్ష్మణ్ ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ను తనిఖీ చేశారు. వంటకు ఉపయోగించే వంట సరుకులను పరిశీలించి,విద్యార్థిను లకు నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు. అనంతరము ఉప్పల్ గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను, ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించారు. గ్రామంలో కలియ తిరుగుతూ పలు గృహాలలో పరిసరాలను పరిశీలించి డ్రై డే తప్పకుండా పాటించాలన్నారు. అదేవిధంగా గృహాల పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రజలకు తెలిపారు. వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి మంగళవారం,శుక్రవారం తప్పనిసరిగా గృహాలలో డ్రై డే నిర్వహించాలని కోరారు.వర్షాకాలంలో దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో పరిశుభ్రతను పాటించాలని, దానివల్ల వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన జెండా పండుగలు నిర్వహించాలి
### టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్



**మహాముత్తారం, ఆగస్టు 01, (నినాదం):** గ్రామ గ్రామాన జెండా పండుగలు నిర్వహించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ ఆదివాసి ప్రజానీకానికి పిలుపునిచ్చారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పోలంపల్లిలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జెండా పండుగలు గ్రామ గ్రామాన నిర్వహిస్తూ ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు కలలు పరిరక్షించుకునే విధంగా ప్రతి గ్రామంలోని గ్రామ పెద్దలు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువతీ, యువకులు, కళాకారులు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదివాసి వ్యతిరేక విధానాలను ప్రతి ఆదివాసి ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వ సెలవు దినంగ ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు, ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు దినం ప్రకటించినప్పుడే ఆదివాసి సమాజంలో ఉన్న మేధావులుగా ప్రజలందరినీ చైతన్యం చేసి వారు స్వేచ్ఛగా పాల్గొనడానికి అవకాశం ఉంటుందని అలాంటి చర్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించాలని లేనిపక్షంలో ఆదివాసి వ్యతిరేక ప్రభుత్వాలుగా మిగులుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల రాజు కాపుల విజయ్, తెలంగాణ ఆదివాసి విద్యార్థి సంఘం నాయకులు మడకం నిర్మ ,గుంటి అంజలి ,తోట చందన ,గుండపూ తేజ అశ్విని గుండం రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అండగా ఉంటుంది



**నర్సంపేట, ఆగష్టు 1(నినాదం):** ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. పట్టణంలో ప్రపంచ ఆటో దినోత్సవం సందర్భంగా భారీ ఆటోర్యాలీని శుక్రవారం నిర్వహించడం జరిగింది. వరంగల్ క్రాస్ రోడ్డు జంక్షన్ లో ఏర్పాటు చేసి కేక్ ను రామానంద్ కట్ చేసి ఆటో డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామానంద్ మాట్లాడుతూ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి నాయకత్వంలో ఆటో డ్రైవర్లను అందరినికంటికి రెప్పలా కాపాడుకుంటూ, ప్రభుత్వ పరంగా వారికి అందె ప్రతి పథకాన్ని అంద చేస్తుందన్నారు.డ్రైవర్ల బాగోగులు చూడటమే కాకుండా అన్ని విధాలుగా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రామానంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి,ఆకుతోట ఇంద్ర సేనా రెడ్డి, ఇస్తం కుమార్, కొమ్ము వినయ్,ఉపెందర్ మద్దెల. రాంబాబు,పస్తం ఎలాస్వామి, ఎం డి జావీద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ యెలకంటి విజయ్ గారు,మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, ప్రధానకార్యదర్శి బైరి మురళి, కార్యదర్శులు మోటం రవి,గిరగాని రమేష్,నాంపెల్లి వెంకటేశ్వర్లు , కార్యవర్గ సభ్యులు బూస నర్సింహ రాములు, ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్,20వ వార్డు డివిజన్ అధ్యక్షుడు రామగోని శ్రీనివాస్ గౌడ్, గండు గిరి గౌడ్,రామగోని సుధాకర్ గౌడ్,నియోజక వర్గ ప్రచార కార్యదర్శి మైధం రాకేష్,నర్సంపేట సోషల్ మీడియా ఇంచార్జి వరంగంటి విక్రమ్ సాయి పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సీజనల్ డిసీసేస్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్. వెంకటేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం , ఫీవర్ వార్డులోచికిత్స పొందుతున్న జ్వర బాధితుల ఆరోగ్య పరిస్థితులను, వారి కేస్ షీట్ పరిశీలించి, రోగులకు గల ప్లైట్లెట్స్ సంఖ్యను అడిగి తెలుసుకుని వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు. అనంతరం కేంద్రంలోని ఐ సి టి సి సెంటర్ ను సందర్శించి, హెచ్ఐవి టెస్టుల వివరాలను అడిగి తెలుసుకుని హెచ్ఐవి బాధితులకు మందులను పంపిణీ చేసి వారికి హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగించాలని సిబ్బందికి వివరించారు. తర్వాత రక్త నిధి సెంటర్ ను ప్రసూతి వార్డును సందర్శించి, తల్లులను వారి పిల్లల ఆరోగ్యాన్ని వారికి అందుతున్న వైద్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలకు వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధులపట్ల అవగాహనను పెంపొందించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఈ రాబోయే రెండు మాసాల వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య



ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, డిసిహెచ్ ములుగు డాక్టర్ జగదీష్ , సూపరింటెంట్ డాక్టర్ సురేష్, వివిధ విభాగాల అధికారులు డాక్టర్స్,ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు ఉపాధిహామీ ఉద్యోగులు బదిలీ

**కోదాడ,ఆగస్టు1(నినాదం):** ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వర్తిస్తున్న అనంతగిరి మండలానికి చెందిన ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం డిఆర్డిఏ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుతం మండలంలో విధులు నిర్వర్తిస్తున్న సుజాత చిలుకూరుకు బదిలీ కాగా, అంజిరెడ్డి నడిగూడెంకు, శ్రీలక్ష్మి మేళ్లచెరువుకు బదిలీ అయ్యారు. వారి స్థానంలో చిలుకూరు మండలం నుండి స్రవంతి, నడిగూడెం మండలం నుండి సురేష్, మేళ్లచెరువు మండలం నుండి అశ్విని బాధ్యతలు చేపట్టనున్నారు.

# న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

## ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ

**వెంకటాపురం(నూగూరు), ఆగష్టు 01,(నినాదం):** భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.శుక్రవారం నాడు కొమరం భీం విగ్రహ ఆవరణలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో, గోండ్వానా సంక్షేమ పరిషత్ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సొంది వీరయ్య మాట్లాడుతూ. తెలంగాణ విభజన వల్ల పార్లమెంట్ నియోజకవర్గం మహబూబాబాద్ వెళ్లిపోవడం వల్ల, మహబూబాబాద్‌లో బంజారా సామాజిక వర్గానికి చెందిన వారే ఎంపీలు అవుతున్నారని అన్నారు. భవిష్యత్తులో ఎప్పుడు కూడా ఆదివాసి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల పోటీ చేసే అవకాశం కనుచూపు మేరలో కనబడడం లేదని ఆయన అన్నారు.గత ప్రభుత్వం బంజారా సామాజిక వర్గాన్ని ఆకట్టుకునేందుకు కొత్తగూడెం కేంద్రంగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారని,ఈ దేశంలో అన్ని వర్గాల కంటే ఆదిమ జాతులే వెనకబడిపోయారని ఐక్యరాజ్య సమితి సైతం స్పష్టం చేసిందని తెలిపారు. ఆదిమ జాతులని విద్యారంగంలో ముందుకు రాణించేందుకు భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల మంజూరు చేస్తే,భవిష్యత్ తరాలు పోలవరం లాంటి పెను విపత్తుల నుండి తమను తాము కాపాడుకునేందుకు న్యాయ



కళాశాల ఎంతో కొంత మెట్టుగా నిలబడుతుందని సొంది వీరయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయకపోతే, భవిష్యత్తు లో సంఘాల ఐక్యతతో ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోండ్వన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్,ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు ఉయిక శంకర్,ఆదివాసి నవనిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు,కుంజ మహేష్,ఆదివాసి లాయర్ చింత సమ్మయ్య,మహిళా నాయకురాలు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

## అదనపు కలెక్టర్ రాంబాబు

**కోదాడ,ఆగస్టు 1(నినాదం):** నీట్ పీజీ ప్రవేశ పరీక్షకి ఏర్పాట్లు పూర్తి అయినట్లు సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు. శుక్రవారం కోదాడ లోని సన ఇంజినీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన నీట్ పీజీ పరీక్ష ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 3వ తేదీ ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్ష నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఉదయం 7:00 గంటల నుండే పరీక్ష హాల్ లోకి అనుమతిస్తారని వెల్లడించారు. సన ఇంజినీరింగ్ కళాశాల నందు 50 మంది, సూర్యాపేట ఎస్ వి ఇంజినీరింగ్ కళాశాల నందు 180 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, తాసీల్దార్ వాజీద్ అలీ, కాలేజీ ప్రిన్సిపాల్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పదేళ్ల తర్వాత తెలంగాణలో పండుగ

## పలు గ్రామాల్లో నూతన రేషన్‌కార్డులు పంపిణీ
### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌లకు ధన్యవాదాలు తెలిపిన ప్రజలు

**హుజూర్‌నగర్, ఆగస్టు 01 (నినాదం):** సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్, బొత్తలపాలెం, అలింగాపురం, రాఘవాపురం గుండ్లపాడు గ్రామాలలో శుక్రవారం నూతనంగా రేషన్ కార్డులు వచ్చిన లబ్ధిదారులకు తహసిల్దార్ కమలాకర్, మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, మార్కెట్ డైరెక్టర్ అందే రామకృష్ణ ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించారు, ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని, రేషన్ కార్డు ఆరోగ్య శ్రీ కార్డ్ గా అనేక



ప్రభుత్వ పథకాలకు ఉపయోగ పడుతుందని చెప్పారు లబ్ధిదారులు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని హర్షం వ్యక్తం చేశారు, జాన్ పహాడ్ లో జరిగిన ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు కూరపాటి శ్రీనివాసరావు, జ్యోతి,ఉమా పాల్గొన్నారు. మరియు ఆయా గ్రామాల ప్రజలు మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ అంశాలు గొత్తి కోయగూడలకు చేరాలి

## కలెక్టర్ దివాకర టీఎస్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** నీతి ఆయోగ్ సూచించిన ఆరు అంశాలలను చివర ఉన్న గుత్తి కోయగూడాలకు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు జిల్లా కన్నాయిగూడెం ఆకాంక్షా బ్లాక్, సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన దేశంలోని 500 ఆకాంక్షా బ్లాకులలో కన్నాయిగూడెం బ్లాక్ ఒకటి అని అన్నారు. సమిష్టి కృషి ఫలితంగా, అభివృద్ధి సూచికలలో గణనీయమైన ప్రగతిని సాధించామని తెలిపారు. సంపూర్ణత అభియాన్" అంటే కేవలం లక్ష్యాలను చేరుకోవడం కాదు, ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో సంపూర్ణ అభివృద్ధిని సాధించడమని, ప్రభుత్వ అధికారులు, ఫ్రంట్‌లైన్ వర్కర్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరి సహకారంతోనే సాధ్యమైతదని అన్నారు. కేవలం మీ విధులను నిర్వర్తించడమే కాకుండా, కన్నాయిగూడెం ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ప్రణాళికలు సమర్థవంతమైన అమలు వల్లే ఈ బ్లాక్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరువ చేయడంలో, వారికి అవగాహన కల్పించడంలో, మరియు క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఆర్థిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి కీలక రంగాలలో విశేష కృషి చేసిన జిల్లా, బ్లాక్ స్థాయి అధికారులను, వారి నిబద్ధతకు, అంకితభావానికి సత్కరించడం జరుగుతుందని అన్నారు. ఫ్రంట్‌లైన్ వర్కర్లకు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వి ఏ ఓ లు ఇతర ఫ్రంట్‌లైన్ వర్కర్లు – మీరుచేసిన కృషివల్లే ఈ కార్యక్రమంలో విజయం సాధించడం జరిగిందని ఆయన అన్నారు.



**ఆకాంక్షా హాట్ ప్రారంభం..**
స్వయం సహాయక బృందాలు తయారు చేసిన స్థానిక ఉత్పత్తులు, చేతివృత్తుల వస్తువులకు ఒక వేదిక కల్పించడమే ఆకాంక్షా హాట్ లక్ష్యం మని, మహిళా సాధికారతకు ఒక గొప్ప నిదర్శనమని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. ఆకాంక్షా హాట్ ద్వారా మహిళలు తయారు చేసిన వస్తువులకు మంచి మార్కెటింగ్ లభిస్తుందనీ, వారి కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కుతుందని అన్నారు. వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతుందనీ, తద్వారా కుటుంబాలకు, సమాజానికి మేలు జరుగుతుందని తెలిపారు. మీరందరూ ఈ ఆకాంక్షా హాట్‌ను సందర్శించి, మన స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేసి, మన మహిళా స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించాలని హితవు పలికారు. కన్నాయిగూడెం ఆకాంక్షా బ్లాక్ అభివృద్ధి కేవలం ఒక ప్రారంభం మాత్రమే, భవిష్యత్తులో ఇంకా అనేక లక్ష్యాలను సాధించాల్సి ఉందనీ, జిల్లా మరియు బ్లాక్ అధికారులు, ఫ్రంట్‌లైన్ వర్కర్లు, ప్రజలందరూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ, ఎం పి డి ఓ అనిత, ఎంపీఓ సాజిద, నీతి అయోగ్ కో ఆర్డినేటర్ రవీష్ , ఎం ఈ ఓ, ఎం ఏ ఓ, మండల అధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ


**మహాదేవపూర్ ఆగస్టు 1,( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలో సిబ్బంది హాజరు పట్టిక, రోగుల వివరాలు రిజిస్టర్లను తనిఖీ చేశారు . ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలపై కావలసిన మందులు సరిపడా ఉన్నాయని వైద్యురాలు కళ్యాణిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని స్టోర్ రూమ్ ను పరిశీలించి,విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో



పలిమెల తహసిల్దార్ అనిల్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ కలెక్టర్ కార్యాలయ పనులు పూర్తి చేయాలి

**నర్సంపేట, జులై 31(నినాదం):** వరంగల్ జిల్లా ప్రజల సౌకర్యార్థం సాగుతున్న జిల్లా కలెక్టరేట్ సముదాయపనులను వేగవంతం చేసి త్వరితగతిన ప్రారంభించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంసీపీఐయు వరంగల్ జిల్లా ప్రతినిధి బృందం అజాంజాహి మిల్ గ్రౌండ్లో నిర్మిస్తున్న వరంగల్ జిల్లా కేంద్ర కార్యాలయ నిర్మాణ పనులను సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జిల్లాల విభజన జరిగి అనేక సంవత్సరాలు గడుస్తున్న వరంగల్ జిల్లా ప్రజలకు జిల్లా కార్యాలయాలు సొంత జిల్లాలో లేకపోవడం ఎంతో అసౌకర్యాన్ని గురి చేస్తున్నదన్నారు. పరిపాలన సౌకర్యార్థం అధికార యంత్రాంగాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు జిల్లాలు ఏర్పాటు చేసినట్లు ప్రకటించిన వరంగల్ జిల్లా ప్రజలకు మాత్రం ఒరిగింది శూన్యమన్నారు. పైగా పక్క జిల్లా అయినా హన్మకొండ జిల్లాలోనే కలెక్టర్ కార్యాలయం, ఇతర ఆఫీసులు ఉండడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం గానీ చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులను ప్రారంభించి మూడు సంవత్సరాలు కావస్తున్న పనులు నత్తనడకన నడుస్తున్నాయన్నారు. పనుల్లో నాణ్యత లోపం కనబడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రయోజనాలను అవసరాలను గుర్తించకుండా స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం వరంగల్ జిల్లా ప్రజలను బలి పశువులను చేస్తున్నారన్నారు. అభివృద్ధిలో వెనుకబడి పోయిందన్నారు.



రాష్ట్రానికి వరంగల్ నగరాన్ని రెండో రాజధానిగా చేస్తామని చెప్పిన పాలకులు అది విస్మరించి కనీసం జిల్లా కలెక్టర్ కార్యాలయం సైతం సకాలంలో పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యేలు తక్షణమే పట్టించుకొని జిల్లా కేంద్ర కార్యాలయాలను త్వరితగతిన పూర్తి అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎంతో చారిత్రాత్మకమైన వరంగల్ జిల్లా నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేయాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, నగర కార్యదర్శి మాలోత్ సాగర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్,ముక్కెర రామస్వామి, జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్, మల్లికార్జున్,ఐతమ్ నాగేష్, గణిపాక ఓదేలు, తాటికాయల రత్నం,నగర నాయకులు మహమ్మద్ మెహబూబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో మత్స్యకారుడు మృతి



**మంథని, ఆగస్టు 01 (నినాదం):** మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట గ్రామానికి చెందిన మత్స్యకారుడు తాళ్లపల్లి శేఖర్(45) మంథని రావులచెరువు వెంపటి మత్తటి వద్దకు చేపలకు వేటకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు పాము కాటు వేయగా దాన్ని గమనించక శేఖర్ ఇంటికి వెళ్లాడు. అకస్మారకస్థితిలోకి వెళ్లగా ఇంట్లో వాళ్ళు గమనించి హాస్పటల్ కు తరలించేందుకు సిద్ధం అవ్వగా అప్పటికే చనిపోయాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మత్స్యకారుడు తాళ్లపల్లి శేఖర్ మృతి పట్ల సంతాపం ప్రకటించి ముదిరాజ్ సంగం ఆధ్వర్యంలో చనిపోయిన కుటుంబానికి సంఘ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం శేఖర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని అభ్యర్థించారు.

## పాముకాటుకు ఒకరు మృతి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 01(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని మొగడ్ ధగడ్ గ్రామానికి చెందిన ఉర్వత్ నాందేవ్ (55) శుక్రవారం పాముకాటుతో మృతి చెందినట్లు కౌటాల ఎస్సై గుంపుల విజయ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం మధ్యాహ్నం మృతుడు నాందేవ్ తన భార్య నిర్మల తో కలిసి గ్రామ సమీపంలోని పొలానికి వెళ్ళాడు. పొలంలో పనిచేస్తుండగా నాందేవ్ ను పాము కాటు వేసింది. కుటుంబీకులు అప్రమత్తమై వెంటనే సిర్పూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు. మృతుని కుమారుడు కార్తీక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### ఆర్బీవీఆర్ఆర్ డైరెక్టర్ అభిలాష్ బిస్తు



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 1 (నినాదం న్యూస్):** పోలీసులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని ఆర్ బి వి ఆర్ ఆర్ డైరెక్టర్ అభిలాష్ బిస్తు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ని సందర్శించి రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించి బాధితులు వచ్చినప్పుడు ఎలా రిసీవ్ చేసుకుంటు న్నారు అని సిబ్బందిని వివరాలు అడిగి తెలుసు కున్నారు. పోలీస్ స్టేషన్లోని రూమ్స్, లాకప్, మెన్, ఉమెన్ బారక్ పరిసరాలు, వాష్ రూమ్ పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ వెళ్తే న్యాయం జరుగుతుం దన్న నమ్మకాన్ని సామాన్యుల్లో కలిగించేలా పనిచేయాలని పేర్కొన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సూచించారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్ర త్తలపై అవగాహన కల్పించాలని పేర్కొ న్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటును వేగ వంతం చేయాలని తద్వారా నేరాలు అదు పులో చేయవచ్చన్నారు. కేసుల దర్యాప్తులో జాప్యం చేయరాదని, త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. నేరస్తులను పట్టుకోవడంతోపాటు సరైన సాక్ష్యధా రాలతో వారికి శిక్ష పడేలా చేయాల న్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడాలని సూచిం చారు. పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. చోరీలకు పాల్పడిన నేరస్తులను గుర్తించడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో సమయ స్ఫూర్తిగా వ్యవ హరిస్తూ దర్యాప్తు కొనసాగించాలని పేర్కొ న్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు సంబంధిత అధికారులతో కలిసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో అవాంఛనీయ చోటు చేసుకోకుండా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాల శుభ్రత, వాతావరణం, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన వసతుల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్, ఆర్ ఐ సంపత్ శ్రీరాంపూర్ ఎస్సై లు సంతోష్, లక్ష్మి ప్రసన్న, ఉన్నారు.

# మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించండి



**మంథని, ఆగస్టు 01( నినాదం ):** మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను పెద్దపెల్లి జిల్లా మత్స్య పరిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఫిషరీస్ కార్యాలయంలో రాష్ట్ర మత్స్య పరిశ్రామిక సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్ ను మత్స్య పరిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు ముకుమ్మడిగా కలిసి పలు సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ గత ఏడాది నాసిరకం ఉండడంతో చేప పిల్లలను చాలా ఆలస్యంగా ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా వాపస్ పంపించడం జరిగిందన్నారు. ఈ యేడాది అయిన నాణ్యమైన పెద్ద చేప పిల్లలను సరైన సమయంలో అందించాలని అన్నారు. అలాగే మత్స్యకారులకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో పలు నూతన పథకాలను ప్రవేశ పెట్టి మత్స్యకారులకు తోడుగా ఉండాలని రాష్ట్ర చైర్మన్ ను కోరమన్నారు. మా సమస్యలను విన్న రాష్ట్ర ఛైర్మన్ సానుకూలంగా స్పందించారన్నారు. గత యేడాది లాగ జరిగిన తప్పులు ఈసారి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. మత్స్య కార్మికులకు కొత్త పథకాలు పెట్టి ప్రోత్స హిస్తామని హామీ ఇవ్వడం శుభ పరిమాణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డైరెక్టర్లు పోతరవేని క్రాంతి కుమార్, అయిలావేని వీరాస్వామి, పెద్దపల్లి సుజాత పోచయ్య, చిట్ల శ్రీనివాస్, తాళ్ళ తిరుపతి, రేళ్ళ కోటయ్య, బోయిరి శ్రీకాంత్, పొలవేని మొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవి కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన





**పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల ప్రతిపాదనలు తయారు చేయాలి**

**ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు అవసరమైతే లక్షరూపాయల రుణాలు అందించాలి**

**రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి**

సుల్తానాబాద్, ఆగస్టు 01(నినాదం): శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. శుక్ర వారం మండలం లోని చిన్న కల్వల,నారాయణ పూర్ గ్రామాలలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప నులు,ఎంపియూపిఎస్, ప్యాక్స్ ఎరువుల గోడౌన్, ఎంపిపిఎస్, జిల్లా ప్రజా పరిషత్ ఉన్న త పాఠశాల, అంగన్ వాడి కేంద్రం,సుల్తానాబాద్ పట్టణంలోని క మ్యూనిటీ హెల్త్ సెంటర్,తహసిల్దార్ కార్యాలయా లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థి కి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీ సుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని అన్నారు. నారాయణ పూర్ లోపాఠశాలల వద్ద శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగించాలని, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను పరి శీలించి రాబోయే ఐదేళ్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రతిపాదనలుసమర్పిం చా లని అన్నారు. మండలంలో 526 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని,94 ఇండ్లు బేస్మెం ట్ వరకు పూర్తయ్యాయని అన్నారు. చిన్నకల్వల గ్రామం లో మంజూరైన 15 ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణ పనులను వెంటనే ప్రారంభించాలని, లబ్ధిదారు లకు ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు అవసర మైతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. నిబం ధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు గజాల నుంచి 600 చదరపు గజాల స్థలంలోకి ని ర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణలో ఉండేలా చూడాలని అన్నా రు. ఎరువుల గోడౌన్ లో స్టాక్ పరిశీలించిన కలెక్టర్ రైతులకు సకాలంలో ఎరువులు అందిం చాలని, ఎవరైనా రైతులు పాస్బుక్ తీసుకురాకుండా వస్తే వారిని తిరిగి పంపవద్దని వారు ఎక్కడ సాగు చే స్తున్నారు తెలుసుకొని కావాల్సిన ఎరువులు సర ఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ ఆసుపత్రిలో ఫార్మసీ, ఔట్ పేషెంట్ వా ర్డు, జనరల్ వార్డు, పిల్లల వార్డు, గర్భిణీ మహిళల కు వార్డును పరిశీలించారు. ఆసుపత్రిలో నెలకు 29 ప్రసవాలు జరుగుతున్నా యని తెలుసుకున్న కలెక్టర్ అవసరమైన అదనపు సిబ్బంది,స్కాన్ మి షన్ మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభార తి లో వచ్చిన ఆన్లైన్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీ డీవో దివ్యదర్శన్రావు, తహసిల్దార్ బషీరుద్దిన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మండల పం చాయతీ అధికారి సమీర్ రెడ్డి,ఆసుపత్రి సూపరిం టెం డెంట్ డాక్టర్ రమాదేవి, పంచాయతీరాజ్ ఏఈ సచిన్, మండల విద్యాశాఖ అధికారి రాజయ్య , మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సంబం ధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**మంథని, ఆగస్టు 01 (నినాదం ):** పెద్దపల్లి జిల్లా మంథని మండలం కూచిరాజ్ పల్లి గ్రామానికి చెందిన నక్క వివేక్ నక్క శేఖర్ ప్రజాసంఘాల నాయకులతో కలిసి అదనపు కలెక్టర్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. మంథని మండలం బట్టుపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 53/అ1/1/1 లో విస్తీర్ణం ఒక ఎకరం భూమి పట్టాదారు మా నాన్న అయినా నక్క పోచం తండ్రి ఆశాలు పేరిట తెలంగాణ ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకం భూమి యజమాని హక్కు పత్రం పొంది ఉన్నప్పటికీని గత మూడు సంవత్సరాల నుండి బట్టుపల్లి గ్రామానికి చెందిన యాదవ కులానికి సంబంధించిన కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా మా భూమిని కబ్జా చేసి మాకు అడ్డుపడుతున్నారని మా భూమిని దున్నుకోవడానికి వెళితే మీకు భూమి ఎక్కడిది ఇష్టమైన రీతిలో దళితులమని తిడుతున్నారని మాపైన దాడులకు కూడా తిరగబడుతున్నారని అదనపు కలెక్టర్ కు వినతి పత్రంలో తెలిపారు. మా తాత తండ్రుల నుండి వచ్చిన ఎకరం భూమిని అన్ని అర్హతలు కలిగి ఉన్న మాకు ఇవ్వాలని రెవెన్యూ అధికారుల చుట్టూ గత మూడు సంవత్సరాల నుండి తిరుగుతున్నామని అధికారులు సానుకూలంగా స్పందించిన కూడా భూమి కబ్జా చేసిన వ్యక్తులు దౌర్జన్యంగా దున్నుకుంటున్నారని తిరిగి మా భూమిని మాకు కబ్జాదారుల నుండి ఇప్పించగలరని దళిత కుటుంబం జిల్లా ఆదన కలెక్టర్ కు దళిత ప్రజా సంఘాల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.

# మహిళలకు ఆర్థిక అండ..

**తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జూలై మాసంలో రూ.6.50 కోట్ల రుణాలు**




**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 1 (నినాదం):** స్వయం సహాయక సంఘాల మహిళలకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆర్థికంగా అండగా నిలుస్తుందని మంచిర్యాల రీజినల్ మేనేజర్ ప్రభుదాస్ పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సీతారాంపల్లి శాఖ వద్ద మెప్మా ల సంయుక్త ఆధ్వర్యంలో 36 మహిళా సంఘాలకు జూలై నెలలో విడుదల చేసిన రూ.6 50 కోట్ల రుణాల చెక్కులను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ రాజ మనోహర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాంపల్లి శాఖ పరిధిలో మహిళా సంఘాలు బాగా పనిచేస్తున్నాయని తెలిపారు. సీతారాం పల్లి శాఖ పరిధిలో ఇప్పటివరకు 632 మహిళా సంఘాలకు రూ.50 కోట్ల రుణాలు మంజూరు జేయడం జరిగిందని తెలిపారు. గత జూలై నెలలో 36 సంఘాలకు రూ.6 50 కోట్ల రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు మహిళా ముద్ర యోజన పథకం కింద 30 మంది మహిళలకు రూ.15 లక్షల రుణాలను మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. అలాగే మహిళా సంఘాలు వారి వారి సంఘాల పుస్తకాల నిర్వహణ, అంతర్గత రుణ చెల్లింపుల పనితీరు, బ్యాంకు రుణాల సక్రమ చెల్లింపుల ఆధారంగా ఆయా గ్రూపులకు మరిన్ని సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. మహిళ సంఘాలకు అర్హతను బట్టి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా రూ. 20 లక్షల రూపాయల వరకు రుణం మంజూరు చేయడం జరుగుతుందని, అదేవిధంగా సక్రమంగా చెల్లించే గ్రూపులలోని సభ్యులు ఇతర వృత్తులు చేసుకునేందుకు గాను మహిళా ముద్ర యోజన కింద రూ. 50 వేల రూపాయల వరకు అదనపు రుణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలు తమ తమ నెలవారి మీటింగులను సక్రమంగా నిర్వహించుకోవాలని అంతర్గత పొదుపులను, రుణకిస్తులను ప్రతినెలా సమయానుసారం సక్రమంగా చెల్లించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్, మంచిర్యాల రీజన్ రుణాల ప్రధాన అధికారి శ్రీ రవి కిషోర్ రెడ్డి గారు, సీతారాంపల్లి శాఖ మేనేజర్ నరసింహస్వామి, ఫీల్డ్ ఆఫీసర్ రవి, ఇతర బ్యాంకు సిబ్బంది, మెప్మా యొక్క టీఎంసీ నాగరాజు, ఆర్పీలు, రుణాలు పొందిన మహిళా సభ్యులు, ఇతర బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు స్టీల్ ప్లేట్లు



**సుల్తానాబాద్, ఆగస్టు 1 (నినాదం):** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థు లకు మధ్యాహ్న భోజనానికి స్టీలు ప్లేట్ల ను అందించారు. శుక్రవారం లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు దీకొండ భూమేష్ కుమార్ కుమారుడు డాక్టర్ అఖిల్ కుమార్ జన్మ దినం పురస్కరించు కొని 60 మంది స్కూల్ పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు పుట్టినరోజు, పెళ్లిరోజు సందర్భంగా వృధా ఖర్చు చేయకుండా ప్రభుత్వ పాఠ శాల పిల్లల వద్ద జరుపు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానా బాద్ క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జి ల్లా కో ఆర్డినేటర్ వలస నీలయ్య, క్లబ్ ప్రతినిధులు పిట్టల వెంకటేశం, ఆడెపు పాండురంగ,కన్న రమే ష్,మాజీ సర్పంచ్ గుజ్జేటి దేవేంద్ర వెంకన్న,దాసరి రమణారెడ్డి,దాసరి సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలపై దృష్టి సారించాలి



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 01(నినాదం)** ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాల అందించడం పై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లాలో మెరుగైన విద్య అమలు పై రామగుండం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ఉపాధ్యాయుల నుంచి సలహాలు సూచనలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలలో ప్రతి రోజు పిల్లల కు ఏఐ ల్యాబ్ లో కనీసం 20 నిమిషాలు హాజరయ్యే విధంగా షెడ్యూల్ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థి ప్రమాణాలు పెంచేందుకు ఏఐ టూల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు రాబోయే 5 సంవత్సరాల పాటు ఎటువంటి మార్పులు చేయాల్సిన అవసరం లేకుండా అవసరమైన మౌలిక వసతుల కల్పన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో 30 శాతం విద్యార్థులు చురుగ్గా ఉంటారని, కొంచెం ఉపాధ్యాయులు శ్రద్ధ పెడితే మరో 40 శాతం విద్యార్థులు సైతం బాగా చదువుతారని, మిగిలిన 30 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడం చాలెంజ్ గా తీసుకుని ఉపాధ్యాయులు పని చేయాలని, చివరి విద్యార్థి వరకు మనం చెప్పే పాఠాలు అర్థాలు కావాలని అన్నారు. తరగతి గదిలో బోధన లో పిల్లలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి అన్ అకాడమీ పనులు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు 3 నెలలో పూర్తి చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్ ఉపాధ్యాయులు,విద్యార్థులకు తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం వల్ల ఉపాధ్యాయుల చాలా వరకు పని భారం తగ్గుతుందని అన్నారు .పాఠశాల సంబంధించి సంపూర్ణ వివరాలు యూ.ఐ.డి.సి పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. విద్యార్థులు వర్క్ బుక్ ఉపయోగించేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు కంప్రెహెన్షన్ స్కిల్ వస్తే గణితం సైన్స్ సోషల్ బాగా అర్థం చేసుకుంటారని, బేసిక్ విద్యా ప్రమాణాల పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఉపాధ్యాయు లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన సంఘం స్థలం కోసం కలెక్టర్‌కు వినతి



**నినాదం కాగజ్ నగర్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానెపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన 18 మంది యువకులు 2012వ సంవత్సరంలో శ్రీ శివరామ సాయి యూత్ వెల్ఫేర్ సొసైటీను స్థాపించారు గత 13 సంవత్సరాలుగా సిర్పూర్ నియోజకవర్గంలో బెజ్జూర్, కౌటాల, చింతలమానెపల్లి తదితర మండలాలలో శ్రీ శివరామ సాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంలో చింతలమానెపల్లి మండలంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కు శ్రీ శివరామ సాయి యూత్ వెల్ఫేర్ సొసైటీకి భవనంతో పాటు భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ప్రభుత్వం తరపున సహాయం అందించాలని సొసైటీ సభ్యులు యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్, జాయింట్ కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా మరియు నాయకులు ఉమా మహేష్, యూత్ సభ్యులు డోంగ్రి సంతోష్, రాజేష్ తదితరులు ఉన్నారు

# దేశంకోసం ధర్మంకోసం బిజేపిలోకి



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు01(నినాదం):** పెద్దపల్లి జిల్లా ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్న, ఆయన చేరిక ఖరారైంది,మొదట జూలై 31 వ తేదీన ముహూర్తం ఫిక్స్ కాగా. అనివార్య కారణాలవల్ల చేరిక వాయిదా పడింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ కు ముఖ్య అనుచరుడు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, నల్ల మనోహర్ రెడ్డి ఈ నెల 5 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరగనున్న బిజెపి జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు హాజరుకానున్నారు. అదే సమావేశంలో పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు సమక్షంలో నల్ల మనోహర్ రెడ్డి నియోజక వర్గం లోని తన అనుచరగనంతో బిజెపి కండువా కప్పుకోనున్నారు. జూలపల్లి మండలానికి చెందిన నల్ల మనోహర్ రెడ్డి ఎన్ఆర్ఐగా ఈ ప్రాంత ప్రజలకు సుపరి చితులు,ఎంతో మందికి ఆయన సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నియోజక వర్గంలో ఎవరికి ఆపద వచ్చినా ముందుండే మనస్వత్వం కలిగిన నేతగా గుర్తింపు పొందారు. మొదట తెలుగుదేశం పార్టీలో ఉండి ఆ పార్టీలో ఎమ్మెల్యే టికెట్ ఆశించారు, అనంతరం మారిన పరిణామాలతో టిఆర్ఎస్ పార్టీలో చేరి రాష్ట్ర స్థాయిలో కీలక వ్యక్తిగా,కేటీఆర్ కు ముఖ్య అనుచరునిగా ఉంటూ ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. 2023 లో జరిగిన ఎన్నికలలో టికెట్ ఆశించి బంగపడ్డా రు. టిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వచ్చినట్లయితే ఎమ్మెల్సీ గా చేస్తా నని కేటీఆర్ మాట ఇవ్వడంతో ఇప్పటి వరకు బిఆర్ఎస్ లో కొనసాగుతున్నారు. గత 20 ఏళ్లుగా రాజకీయాల్లోనే ఉంటూ.. పెద్దపల్లి నియోజక వర్గ వ్యాప్తంగా నల్ల ఫౌండేషన్ ద్వారా పెద్ద ఎత్తున పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. గ్రామాల్లో, యువకుల్లో, ప్రజల్లో మంచి ఆదరణ ఉండడంతో బిజెపి లోని ఒక ముఖ్య నాయకుడి ప్రోత్సలంతో పార్టీలో చేరు తున్నా రనేది చర్చ. తన చేరికతో పెద్దపల్లి నియోజక వర్గంలో బిజెపికి మంచి ఊపు వచ్చే అవకాశాలు ఉన్నాయని బిజెపి కార్యకర్త ల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. నల్ల చేరికతో బిజెపికి నూతన ఉత్తేజంతోపాటు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపికి మరింత బలం చేకూరుతుం దని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ తరలింపు పై ప్రభుత్వానికి నివేదిస్తాం


**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**



**ఆసిఫాబాద్, ఆగస్టు 1 (నినాదం న్యూస్):** హైదరాబాద్ హయత్ నగర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీను హైదరాబాద్ నుండి నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేటకు తరలించడంపై ప్రభుత్వానికి ప్రజల విన్నపాన్ని నివేదిస్తామని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శుక్రవారం ఆదిమ గిరిజన కొలాం సేవ సంఘం ప్రతినిధులు కొలాం, మన్నే, చెంచులు లలో ఇంటర్ చదువుతున్నవారు దాదాపుగా 200 మంది హైదరాబాద్ హయత్ నగర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీలో హాలో చదువుతూ అనేక రంగాలలో విజయం సాధించారని, ఐ. ఐ. టి., ఎన్. ఐ. టి. సీట్లు సాధించి 5 సంవత్సరాలనుండి పి.వి.టి.జి. విద్యార్థులు కైవసం చేసుకుంటున్నారని, ఈ కళాశాలను అకస్మాత్తుగా హైదరాబాద్ నుండి నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేటకు తరలించినట్లయితే ఆదివాసి విద్యార్థులకు మరో 150 కిలోమీటర్ల దూరం భారం పెరుగుతుందని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కష్టంగా ఉంటుందని తెలుపుతూ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం ప్రతినిధులు అందించిన వెనక పత్రంపై గిరిజన సంక్షేమ కమిషనర్ తో మాట్లాడి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కొడప సోనేరావు, మాడవి గోవిందరావు, టేకం లక్ష్మణ్, సిడాం అన్నిగా, మడవి నాగరావు, మడవి కిషన్, టేకం భీమ్ రావు పాల్గొన్నారు.

# చారిత్రక ద్రోహానికి పాల్పడుతున్న కాంగ్రెస్





## బనకచర్లను అడ్డుకొని తీరుతాం

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 1 (నినాదం):** గోదావరి బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకొని తీరుతామని ఇరిగేషన్ నిపుణులు ప్రకాష్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం నస్పూర్ లోని జిల్లా బారాస కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ను రద్దు చేయాలని తెలంగాణ హక్కులు కాపాడాలనీ ప్రభుత్వం పైన ఒత్తిడి చేయాలని బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో మంచిర్యాల ఆసిఫాబాద్ జిల్లాల తెలంగాణ విద్యార్థి సదస్సు లో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ నీళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులుగా మనపై ఉందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు ఉన్నప్పుడు ఆంధ్ర నాయకులు తెలంగాణ వైపు చూడాలంటే భయపడేవారని పేర్కొన్నారు. కానీ ఈ రోజు ప్రభుత్వం మారి చంద్రబాబు కన్ను గోదావరి నది మీద పడిందని బనకచర్ల లింకు ప్రాజెక్టు ద్వారా మన నీళ్లను ఎత్తుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాడని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు ప్రతిపక్ష పార్టీగా బిఆర్ఎస్ కొట్లాడుతుంటే, బిజెపి కాంగ్రెస్ వాళ్లు ఎవరు నోరు మెదపడం లేదన్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబు శిష్యుడు, కేంద్రంలో బిజెపి తన అధికారం కాపాడుకోవడానికి చంద్రబాబు ఏది చెప్తే మోడీ అది చేస్తున్నాడు దీనివల్ల తెలంగాణ ప్రాంత ప్రజలు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో 8 కాంగ్రెస్ ఎంపీలు, 8 బిజెపి ఎంపీలను గెలిపిస్తే ఈ ప్రాజెక్టుపై ఏ ఒక్క ఎంపీ కూడా మాట్లాడడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తా అని చెప్పి అధికారంలోకి వచ్చి 20 నెలలైనా కనీసం పదివేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదన్నారు. కేసీఆర్ గారు ఇచ్చిన ఉద్యోగాలను రేవంత్ రెడ్డి పత్రాలు ఇచ్చుకుంటూ సిగ్గు లేకుండా నేను ఇచ్చిన అని చెప్పుకుంటున్నారు ..గత వారం రోజులుగా బనకచర్ల ప్రాజెక్టుపై బిఆర్ఎస్వి నాయకులు ప్రతి కాలేజి లోకి వెళ్లి కరపత్రాల ద్వారా విద్యార్థుల్లో అవగాహన కల్పించారనీ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో బిఆర్ఎస్వి ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన ఇదేవిధంగా కొనసాగించాలని కోరుకుంటున్నామని తెలిపారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిఆర్ఎస్వీ తరపున మా పోరాటం ఆగదన్నారు. లిఏడాది తర్వాత మళ్లీ కేసీఆర్ రావాలంటారు. బాల్క సుమన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారాస జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ పేర్కొన్నారు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని మరో ఏడాది తర్వాత మళ్లీ రాష్ట్రంలో కెసిఆర్ రావాలంటూ ప్రజలు కోరుతారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ప్రతిపక్షంగా పోరాడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, రాష్ట్ర నాయకుడు విజిత్ రావు మరియు బిఆర్ఎస్వీ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తాం

### -ఎమ్మెల్సీ దండే విఠల్



**నినాదం కాగజ్ నగర్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో చింతలమానేపల్లి మండలంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే జెయింట్ కలెక్టర్ డేవిడ్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల తో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పంపిణీ చేశారు ఈ సందర్భంగాఎమ్మెల్సీ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాటు అధికారంలో ఉండి పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. ప్రజ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు అందించి పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం పాటు పడుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు





# ఇందిరమ్మ ఇండ్లలో అధికార పార్టీ నాయకుల "చేతి" వాటం

**ముగ్గులు పోసి నెల గడుస్తున్నా ఇంకా ప్రారంభం కాని పనులు**

**ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఇబ్బందులు**

**ఇండ్లను గుత్తకుపడుతున్న కాంగ్రెస్ నాయకులు**

**దిక్కు తోచని స్థితిలో లబ్ధిదారులు**

**ఇందిరమ్మ గృహాలపై "నినాదం" ప్రత్యేక కథనం**



**గుండాల, ఆగస్టు 01(నినాదం):** మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. మంజూరైన ఇండ్లకు ముగ్గులు పోసి నెల గడుస్తున్నా ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించలేక, ఉన్న నీడను కాస్తా తొలగించి, తాత్కాలిక నివాసం ఏర్పరచుకున్నారు. దీనికి తోడు మండలంలో ఇసుక కొరత ఏర్పడడంతో పుండు మీద కారం చల్లిన మాదిరిగా తయారైంది లబ్ధిదారుల పరిస్థితి. మండలంలోని అధికార పార్టీ నాయకులు మీకు మంజూరైన ఇంటిని మేమే నిర్మిస్తామని, మా ద్వారానే నిర్మాణం చేపట్టాలని ఒత్తిడి చేస్తున్నట్లు వినికిడి. వారి మాట వినకపోతే బిల్లులు ఎక్కడ రావేమోనని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు ఇసుక కొరత, మరోవైపు వీరి ఒత్తిడితో లబ్ధిదారులు ఏమి చేయాలో తెలియక, ఇంటి నిర్మాణం ఎలా పూర్తవుతుందోనని ఆలోచనలో పడ్డారు. మండల కేంద్రంలోని పలువురు వ్యక్తులు ఇంటి నిర్మాణం మేమే చేస్తామని, బిల్లులు వచ్చాకనే మాకు చెల్లించండని, ప్రభుత్వం ఇచ్చే బిల్లులపై అదనంగా మరో రెండు లక్షలు అవుతుందని బేరసారాలు చేస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు వినవస్తున్నాయి. దీంతో చాలా మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కోసం పోసిన ముగ్గుతోనే పనులను ఆపి ఏమి చేయాలోనని నిరీక్షిస్తున్నారు. మండలంలోని పలు పార్టీల నాయకులు పునాది లెవల్ కంటే ముందే లక్ష రూపాయలు, దర్వాజా లెవెల్ కి ముందే రెండు లక్షలు, స్లాబ్ వేసే ముందు మరో రెండు లక్షలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అప్పు చేసి నిర్మాణం మొదలుపెట్టినా బిల్లులు వస్తాయో లేదోనని, చేసిన అప్పు పెరుగుతుందేమోనని లబ్ధిదారులు భయాందోళనలను వ్యక్తపరుస్తున్నారు.

### ప్రభుత్వ లోపం.. లబ్ధిదారులకు శాపం

ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుడు తన ఇంటిని తనకు నచ్చినట్టుగా నిర్మించుకునే స్వేచ్ఛను కల్పించాలని, మధ్యవర్తుల ఒత్తిడి లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ఇల్లు మంజూరు అయిందనే సంతోషం ఒకవైపు, మరోవైపు ఇలా నాయకుల ఒత్తిడి ఉందని, ఇసుక ఇబ్బందులపై కూడా ప్రభుత్వం, సంబం ధిత అధికారులు దృష్టి సారించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



### మండలంలో కాంగ్రెసులో రెండు వర్గాలు.. వారితో మాకు సంబంధం లేదు

**మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసం పాపారావు**



ఈ విషయంపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసం పాపారావు స్పందిస్తూ.. ఇందిరమ్మ ఇండ్లలో జరుగుతున్న అవినీతిపై త్వరలోనే కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని, ఇంకో వర్గంతో మాకు సంబంధం లేదని వారు స్పష్టం చేశారు.

# అంగన్‌వాడీ సేవలు వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో (నినాదం):** గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ సేవలను వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలో పోషణ ఆరోగ్య దినం సందర్భంగా మూడు సంవత్సరాల లోపు పిల్లలకు బాలా మృతం, గ్రుడ్లు పంపిణీ చేశారు. ప్రీ స్కూల్ పిల్లలతో మమేకమై వారితో ముచ్చటించారు. అంగన్వాడీ కేంద్రానికి హాజరైన బాలింతలు, గర్భి ణీలతో మాట్లాడుతూ అంగన్వాడి సేవలను విని యోగించు కోవాలని సూచించారు. ఇక్కడ ఇస్తున్న పోషకాహారాన్ని స్వీకరించాలని, పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. అంగన్వాడీ కేంద్ర పరిధిలో నిర్వహిస్తున్న శుక్రవా రం సభకు హాజరై మహిళలకు అందజేస్తున్న సేవలను గురించి తెలుసుకోవాలని తెలిపారు. పిల్లల పోషణ, ఆరోగ్యం పై అంగన్వాడీలో ప్రత్యేక శ్రద్ధ ఉంటుందని తెలిపారు. సిలబస్ ప్రకారం ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. ప్రాథమికో న్నత పాఠశాల సందర్శన అనంతరం నుస్తులా పూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ పమేలా సందర్శించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులను నేలపై కూర్చోబెట్టడం పట్ల ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను బెంచీలపై లేదా మ్యాట్లపై కూర్చోబెట్టాలని సూచించారు. సిలబస్ ప్రకారం విద్యను బోధించాలని, తల్లి దండ్రుల సమావేశంలో విద్యార్థుల ప్రగతి నివేదికను తెలియజేయాలని అన్నారు. బుధవారం బోధనను విధిగా అమలు చేయాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సిడిపిఓ శ్రీమతి, ఎంఈఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాలు, వేడుకలు, బోనాల ఉత్సవాలలో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# క్రీడలతోనే చెడు వ్యసనాలకు దూరం

**ప్రతి క్రీడాకారుడు యాంటీ డ్రగ్స్ వారియర్‌గా మారాలి**

**యువతకై మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించిన జిల్లా పోలీసులు**

**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 1 (నినాదం) :** మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పై యువతకు అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో మెగా వాలీబాల్ టోర్నమెంట్ చేపట్టామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎస్పీ ఆఫీస్ ఎదుట యువత కై మెగా వాలిబాల్ టోర్నీ ని జ్యోతి ప్రజ్వలన చేసి, టోర్నమెంట్ సూచికగా బెలూన్ల ను గాల్లోకి వదిలి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా పోలీసులకు, యువత మధ్యలో సత్సంబంధాలు మెరుగుపరచాలని జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. గడిచిన కొన్ని రోజులుగా పోలీస్ స్టేషన్, సర్కిల్ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి గెలుపొందిన వారిని ఈరోజు జిల్లా స్థాయిలో నిర్వహించడం జరిగిందని అన్నారు. యువత తమ ఆలోచనలు సరైన దిశలో వినియోగించుకోవాలని, సామాజిక బాధ్యతతో ముందడుగు వేయాలని సూచించారు. టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారుడు యాంటీ డ్రగ్స్ వారియర్ గా పనిచేసి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంలో కృషి చేయాలని కోరారు. యువకులు చెడు అలవాట్లకు, ఇతర చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఉద్యోగాలు సాధించి, తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఎస్పీ కోరారు. అనంతరం యువత చే మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉంటామని అదేవిధంగా తమ చుట్టుపక్కల ఉండే వారికీ మాధకద్రవ్యాల వినియోగం వాళ్ళ కలిగే అనర్థాల గురించి వివరిస్తామని, జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి తన వంతు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం లో ఎస్పి డిఎస్పీ వెంకటరమణ, సైబర్ క్రైమ్ డిఎస్పీ వెంకటరమణ, జగిత్యాల, మెట్పల్లి డిఎస్పీ లు రఘు చందర్, రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, డీసీఆర్బీ, ఎస్. బి,సీసీఎస్, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీఖాన్, శ్రీనివాస్, సి.ఐ లు, అనిల్ కుమార్ సుధాకర్, కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి, సురేష్, ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# కింగ్డమ్ పార్ట్ -2 పై అప్పుడే ప్రకటన




విజయ్ దేవరకొండ అభిమానులు కోరుకున్నట్టుగానే 'కింగ్డమ్' పార్ట్ 2 ఉంటుందని తేలిపోయింది. నాగవంశీయే ఈ విషయం చెప్పారు. కింగ్డమ్‌తో తో ఆయన విజయాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ అన్నారు. విజయ్ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు పూర్తవ్వగానే 'కింగ్డమ్ 2' మొదలవుతుందని, అందులో మరో అగ్ర హీరో కూడా ఉంటారని చెప్పారు. ఆయన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థతో కలిసి సితార ఎంటర్–టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మించిన చిత్రమే 'కింగ్డమ్'. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. చిత్రానికి లభిస్తున్న స్పందనపై ఆనందం వ్యక్తం చేసారు. మేం ఊహించినట్టుగానే సినిమాకి మంచి స్పందన లభిస్తోంది. సాంకేతికంగా గొప్పగా ఉందనే ప్రశంసలు లభిస్తున్నాయి. ఒక తెలుగు సినిమాని హాలీవుడ్ స్థాయి సాంకేతికతతో తీశాం. థియేటర్‌కి వచ్చిన ప్రేక్షకులంతా తప్పకుండా సినిమాని ఆస్వాదిస్తారు. త్వరలోనే ఆంధ్రలో విజయోత్సవాన్ని నిర్వహిస్తాం' అన్నారు. 'కింగ్డమ్ 2'లో హీరోయిన్ పాత్రకి ప్రాధాన్యం ఉంటుందని, ఈ సినిమాలో పాట పెట్టేందుకు అవకాశం లభించలేదని ఆయన చెప్పారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన నటుడు సత్యదేవ్ మాట్లాడుతూ విజయ్ గెలిస్తే నేను గెలిచినట్టే. ఏదైనా సాధించాలనే తపనతో సొంతంగా వచ్చే ఎంతోమందికి విజయ్ స్ఫూర్తి. ఇందులోని అన్నదమ్ముల బంధం గురించి, నటుల అభినయం గురించి అంతా మాట్లాడుతున్నారు. ఈ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో మరిన్ని మంచి సినిమాల్ని అందించడానికి ప్రయత్నిస్తాం అన్నారు.

## రామాయణ మ్యూజిక్‌లో కొత్త ఒరవడి

**రుద్రవీణను ఉపయోగిస్తున్న ఎఆర్ రహమాన్**



బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టలలో 'రామాయణ' దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటు–డు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటు–డు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, –కై–కేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు ఆస్కార్ దిగ్గజాలు, ప్రముఖ సంగీత దర్శకులు ఆ.. రెహమాన్, హన్స్ జిమ్మర్ కలిసి సంగీతం అందిస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.రామాయణం సినిమాలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కోసం భారతీయ వాయిద్యాలలో పురాతనమైన రుద్ర వీణను రెహమాన్ ఉపయోగించబోతున్నట్లు– సమాచారం. దీనికి సంబంధించి ఇప్పటికే మ్యూజిక్ పనులు కూడా మొదలు పెట్టినట్లు– తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన వెలుబడలేదు.




## చకచకా పెద్ది మూవీ షూటింగ్



కీలకమైన సన్నివేశాల చిత్రీకరణతో 'పెద్ది' సినిమా చకచకా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. అందులో భాగంగా రామ్‌చరణ్‌తోపాటు–, ఇతర తారాగణంపై ఓ వేడుక నేపథ్యంలో సాగే సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా సెట్‌ని తీర్చిదిద్దారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే పీరియాడిక్ చిత్రమిది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. రామ్‌చరణ్ సరసన జాన్వీకపూర్ నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఈ చిత్రం కోసం శారీరకంగా ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు రామ్‌చరణ్. వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంలో కన్నడ నటు–డు శివరాజ్ కుమార్‌తోపాటు–, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్నారు.


## అజయ్‌గా యోగి ఆదిత్యనాథ్ బయోపిక్

**చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ నిరాకరణ**



ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'అజయ్' అనే సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ చిత్రానికి సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా ఓ సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'అజయ్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఎ యోగి' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాకు రవీంద్ర గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. యోగి పాత్రలో బాలీవుడ్ నటు–డు అనంత్ జోషి యోగి కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో పరేష్ రావాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రముఖ రచయిత శాంతను గుప్తా రాసిన 'ది మాంక్ హూ బికేమ్ చీఫ్ మినిస్టర్' అనే పుస్తకం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. ఈ సినిమాకి సెన్సార్ ఇవ్వడం కుదరదని వెల్లడించింది. దీంతో ఈ చిత్ర దర్శక, నిర్మాతలు ముంబై హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం దీనిపై విచారణ జరుగబోతుంది. అయితే ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ.. సెన్సార్ బోర్డును కొన్ని ప్రశ్నలు అడిగింది. ఈ సినిమాకు ప్రేరణనిచ్చిన నవల ఎనిమిదేళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడు ఎటు–వంటి అభ్యంతరాలు రాలేదు.

# ట్రెడిషనల్ వేర్‌లో అనసూయ



జబర్దస్త్ షోకి యాంకరింగ్ చేసి నేడు సినిమాల్లో కీ రోల్ ప్లే చేసే స్థాయికి ఎదిగిన యాంకర్ అనసూయ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన యాంకరింగ్‌తో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న ఈ బ్యూటీకి సుకుమార్ డైరెక్షన్‌లో రామ్ చరణ్ హీరోగా నటించిన 'రంగస్థలం' సినిమాలో రంగమ్మత్తగా నటించే చాన్స్ లభించింది. ఆ మూవీతో ఈ అమ్మడు గ్రాఫ్ ఒక్కసారిగా చేంజ్ అయింది. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా కొన్ని చిత్రాల్లో మెయిన్ లీడ్ కూడా పోషించింది. అలాగే మరోసారి సుకుమార్ దర్శకత్వంలో బన్నీ హీరోగా వచ్చిన 'పుష్ప' మూవీలో సునీల్ భార్య దాక్షాయణిగా నటించి మెప్పించింది. తన నటనతో అందరికీ షాక్‌కు గురిచేసింది. ఇక రీసెంట్‌గా ఈ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'పుష్ప–2'లో కూడా నటించి అలరించింది. అలా ఓ పక్కా సినిమాలతో బిజీ ఉన్నప్పటికీ నిత్యం సోషల్ మీడియా లోనూ యాక్టీవ్‌గా ఉంటూ తన హాట్ హాట్ ఫొజులతో కుర్రకారుకు హీట్ పుట్టిస్తోంది. అయితే కొన్ని కొన్ని సార్లు తన డ్రెస్సింగ్ సెన్స్ వల్ల ట్రోలింగ్‌కి కూడా గురైయింది. అయినప్పటికీ వారికి గట్టి కౌంటర్ ఇస్తూ నెట్టింట వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా అనసూయ తన ఇన్‌స్టాలో కొన్ని ట్రెడిషనల్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో గ్రీన్ కలర్ బ్లౌజ్ ఎల్లో కలర్ శారీ కట్టుకుంది. చేతినిండా గాజులు మొహానికి బొట్టు, నగలు, పూలతో అచ్చతెలుగు ఆడపిల్లలా సింగారించుకుంది. ఇక వీటికి.. 'మంచి పాత పచ్చ గాజులు/ హరి హరి చుడియాన్‌కు మించినది ఏదీ లేదు' అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారగా.. దీన్ని చూసిన నెటిజన్లు ఇలా పద్ధతిగా ఉంటే ట్రోల్స్, బ్యాడ్ కామెంట్స్ ఎందుకు వస్తాయంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## ఏంటి ఈషా ఇంత హాటా..

**అందాలన్నీ ఇలా నెట్టింట పెట్టేస్తే ఎలా..**



తెలుగు హీరోయిన్ ఈషా రెబ్బా గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' మూవీతో ప్రేక్షకులకు పరిచయం అయింది. ఆ తర్వాత 'అంతకు ముందు.. ఆ తర్వాత', 'బందిపోటు', 'అరవింద సమేత', 'సవ్యసాచి', 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', '3 రోజెస్' వంటి సినిమాలతో మంచి విజయం సాధించింది. అయితే ప్రజెంట్ అనుకున్నంతగా అవకాశాలు రావడం లేదు. దీంతో సోషల్ మీడియాలో ఈ చిన్నది హాట్ హాట్ ఫొటో షూట్స్‌తో పిచ్చెక్కిస్తున్నది. ఆఫర్ల కోసం అందాలను ఆరబోస్తూ క్లీన్ బోల్డ్ షో చేస్తుంది. ఈ క్రమంలో ఈ చిన్నదాని పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా ఈషా రెబ్బా తన ఇన్‌స్టాలో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఆఫీస్ వేర్‌లో దర్శనమిచ్చింది. అయితే లోపల ఉన్న స్లీవ్ లెస్ కనిపించేలా పైన ఉన్న కోట్ బటన్స్ విప్పి మరి హాట్ షో చేసింది. దీంతో ఈ పోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. ఇక దీన్ని చూసిన నెటిజన్లు ఇలా నీ అందాలను నెట్టింట పెట్టేస్తే ఎలా అమ్మడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741